సేవా భావం.. కావాలి సంకల్పం

నేడు 'రెడ్‌క్రాస్' ఎన్నికలు ★ ఐఆర్‌సీఎస్ చరిత్రలో తొలిసారి ★ పోటాపోటీగా అభ్యర్థుల ప్రచారం

ఏసీసీ(మంచిర్యాల), న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ సొసైటీ నూతన కమిటీ సభ్యులకు గట్టి పోటీ నెలకొంది. ఐఆర్‌సీఎస్ చరిత్రలో తొలిసారి ప్రత్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. బుధవారం ఉదయం స్థానిక ఎవ్‌సీప ఫంక్షన్ హాల్‌లో ఉదయం 7 నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగనుంది. ఎన్నికల పరిశీలకులుగా డీసీఓ సంజీవరెడ్డి వ్యవహరించనున్నారు. గత శుక్రవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామపత్రాలు స్వీకరించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆవిర్భవించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికలు ఏకగ్రీవంగా సాగడంతో గతంలో ఎన్నికలు జరిపే అవకాశం రాలేదు.. పోటీ అధికం కావడంతో బరిలో ఉన్న అభ్యర్థులకు ఇప్పటికే గుర్తులు కేటాయించారు. దీంతో పోటీలో ఉన్న వ్యక్తులు తమ ప్రచారాన్ని విస్తృతం చేశారు. ఇప్పటి వరకు ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులు ఈ ఏడాది ఆ దిశగా నియామకం అయ్యే పరిస్థితి కనిపించకపోవడంతో ఎవరికి వారు తమ మెజారిటీని పెంచుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

తొలిసారి ప్రత్యక్ష ఎన్నికలు

సంస్థ నియమ నిబంధనలు (బై లాస్) ప్రకారం చేతులు ఎత్తి సొసైటీకి పది మంది నిర్వాహక కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటారు. ఈ ఏడాది నిర్వాహక కమిటీకి మొత్తం 26 మంది సభ్యులు నామపత్రాలు దాఖలు చేశారు. అందులో నాలుగు తిరస్కరణకు గురి కాగా ఒకరు తన నామపత్రాన్ని ఉపసంహరించుకున్నారు. దీంతో తుది జాబితా ప్రకారం 21 మంది బరిలో నిలిచారు. 21 మందిలో కూడా ఏకాభ్రియం కుదిర్చేందుకు గత నెల 29 నుంచే మంతనాలు ప్రారంభించారు. పాత, కొత్త కలయికతో నూతన కమిటీ ఏర్పాటు అవుతుందని అందరు భావించారు. ఏ ఒక్కరూ నామపత్రాలు ఉపసంహరణకు సమ్మతించకపోవడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి.



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం

సేవ కోసం పెరిగిన పోటీ..

సాధారణంగా సేవా సంస్థలకు పెద్దగా పోటీ ఉండదు. సేవా దృక్పథం ఉన్నవారు మాత్రమే ఆయా సంస్థల పదవులను పొందడానికి ఆసక్తి చూపుతారు. దీనికి భిన్నంగా ఇందులో పదవిని దక్కించుకోవడాన్ని సభ్యులు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుండటంతో ప్రజల్లో రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికలపై ఆసక్తి పెరిగింది. ఏటా నాలుగు గోడల మధ్య జరిగే ఈ తతంగం ప్రస్తుతం బహిర్గతం కావడంతో ప్రజలు ఈ కేంద్రం వైపు చూడటం మొదలుపెట్టారు. లక్షల రూపాయలతో కూడుకున్న వ్యవహారం కావడం ఒక కారణమైతే ప్రస్తుత మున్న సభ్యుల మధ్య సమన్వయలోపం, గతంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఒకరి వ్యవహారశైలి ప్రత్యక్ష ఎన్నికలకు కారణమైందని పలువురు గుసగుసలాడుతున్నారు. సింగరేణి ప్రాంతానికి చెందిన ఓ సభ్యుడు సేవ ముసుగులో అక్రమాలు చేస్తున్నారని కొందరు బహిరంగానే ఆరోపణలు చేస్తున్నారు. మరికొంతమంది పదవుల కోసం పోటీపడితే.. దీన్ని అడ్డుపెట్టుకుని సంపాదించుకునేందుకు ఇంకొంత మంది ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది వరకు కేంద్రంలో పనిచేసే వారు నిర్వాహకుల మధ్య పొరపొచ్చాలు రావడం, సేవ సంస్థలో అక్రమాలు చేయడం నచ్చక బయటకు వెళ్లారని తెలిసింది. ఇటీవలే జిల్లా కేంద్రంలో మరో రక్తనిధి కేంద్రం ఏర్పాటుకు కారణమైందని సమాచారం.

స్థానిక సేవా సంస్థల సభ్యుల నుంచి వ్యతిరేకత..

కేంద్రం ప్రారంభంలో జిల్లాలోని పలు సేవా సంస్థలు పోటీపడి మరీ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశాయి. రక్తనిధి కేంద్రం, రక్తదానంపై విస్తృత ప్రచారం చేశారు. అభివృద్ధికి తోడ్పాటు అందించారు. గత రెండు మూడు ఏళ్లుగా ఆయా సంస్థల సభ్యులు కేంద్రంపై తీవ్ర వ్యతిరేకత ప్రకటిస్తున్నారు. నిర్వాహకులపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఆపదలో రక్తం అవసరమై వచ్చిన నిరుపేదల నుంచి కూడా డబ్బులు డిమాండ్ చేయడం, అధిక ధరలను తీసుకుంటుండంతో ఈ కేంద్రంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

సామాజిక మాధ్యమాల్లో ప్రచారం

రెడ్‌క్రాస్ ఎన్నికలు స్థానిక ఎన్నికలను తలపిస్తున్నాయి. పోటీలో ఉన్న అభ్యర్థులు చెమటోడ్చుతున్నారు. సంస్థలోని దాదాపు 3500 మంది సభ్యులను ప్రసన్నం చేసుకోవాడానికి పావులు కదుపుతున్నారు. ప్రచారపత్రాలు, ఫ్లెక్సీలతో సభ్యులను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. వాట్సాప్, ఫేస్‌బుక్‌లను ఉపయోగించుకుంటున్నారు.

సభ్యులు ఆలోచించాలి..

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తనిధి కేంద్రంతో పాటు అనాథ పిల్లలు, వృద్ధుల ఆశ్రమం కొనసాగుతోంది. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ సొసైటీని నడిపించే కమిటీ సభ్యులను ఆచితూచి ఎంపిక చేసుకోవాలి. వ్యక్తి ప్రయోజనం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన దృక్పథం ఉన్న వ్యక్తులు, సొసైటీని అన్ని విధాలుగా ముందుకు నడిపిస్తూ నిరుపేదల శ్రేయస్సు కోసం ఆరాటపడే వారిని ఎంపిక చేసుకోలని ప్రజలు కోరుతున్నారు.

భర్త మద్యం తాగాడని వివాహిత ఆత్మహత్య

లక్సెట్టిపేట, న్యూస్‌టుడే: మండలంలోని అంకత్‌పల్లి గ్రామానికి చెందిన ఎంబడి రమాదేవి(28) ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై బి. సమ్మయ్య తెలిపిన వివరాల మేరకు... గంపలపల్లి గ్రామానికి చెందిన రమాదేవికి అంకత్‌పల్లి గ్రామానికి చెందిన ఎంబడి అంజయ్యతో 12 ఏళ్ల కిందట వివాహం జరిగింది. కొంత కాలంగా అంజయ్య మద్యానికి బానిసగా మారాడు. ఈ నెల 1న రాత్రి అంజయ్య మద్యం తాగి ఇంటికి వచ్చారు. దీంతో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. మనస్తాపం చెందిన రమాదేవి రాత్రి పది గంటల ప్రాంతంలో పురుగుల మందు తాగింది. ఆమెను వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు జామున మృతి చెందింది. రమాదేవి తండ్రి సత్తయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రమాదేవి మృతదేహం

వ్యక్తి ఆత్మహత్య

భీంపూర్: మండలంలోని బెల్సరీ రాంపూర్‌కి చెందిన మేస్రం నాగ్‌నాథ్(40) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. సోమవారం రాత్రి పంటచేలకు వెళ్తానని ఇంటి నుంచి బయలుదేరిన ఆయన మంగళవారం గ్రామశివారులో పడి ఉన్న ఆయన్ను గమనించిన గ్రామస్థులు కుటుంబసభ్యులకు, ఆ తర్వాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలంలో పురుగుల మందు డబ్బాను స్వాధీనం చేసుకుని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మద్యం మత్తులో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. అతడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు.

రెండిళ్లలో చోరీ

☛ 18 తులాల బంగారం, రూ.90 వేలు అపహరణ
☛ మరో రెండిళ్లలో విఫలయత్నం

మంచిర్యాలనేరవిభాగం, న్యూస్‌టుడే: తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా పెట్టుకున్న దొంగ పట్టణంలోని కాలేజ్‌రోడ్డులో చోరీకి పాల్పడ్డారు. సోమవారం అర్ధరాత్రి నాలుగు ఇళ్లలో చొరబడిన దొంగ రెండిళ్లలో దాచిన బంగారంతో పాటు నగదును ఎత్తుకెళ్లాడు. బాధితులు, పట్టణ సీఐ వేణుచందర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాలేజ్‌రోడ్డులో నివాసం ఉంటున్న ప్రైవేటు గుమాస్తా కాశిపాక అంజయ్య, మంచిర్యాల గ్రంథాలయాధికారి విశ్వనాథ్, ప్రభుత్వ ఉద్యోగి బండ శంకరయ్యలు పలు పనుల నిమిత్తం సోమవారం తమ కుటుంబ సభ్యులతో వేరే ఊళ్లకు వెళ్లారు. ఒకే వీధిలో ఉన్న వీరి ఇళ్లలో ఏక కాలంలో చోరీకి పాల్పడిన దొంగ అంజయ్య నివాసంలో దాచిన రూ. 90 వేల నగదుతో పాటు సుమారు పది తులాల బంగారు నగలు ఎత్తుకెళ్లాడు. విశ్వనాథ్, శంకరయ్యల ఇళ్ల తలుపులను పగుల గొట్టిన దొంగ స్థానికులు చేసిన అలికిడి వల్ల అక్కడ నుంచి పారిపోయినట్లు తెలుస్తోంది. కొద్దిదూరంలో ఉన్న గీతా ధ్యానమందిరం పక్కన గల గడ్డం పార్వతి ఇంటి తలుపులు పగులగొట్టి ఇంట్లో దాచిన ఎనిమిది తులాల బంగారు నగలు అపహరించుకుపోయాడు. ఈ చోరీలన్నీ ఒకరే చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. దొంగతనం జరిగిన తీరు, క్లూస్ టీంల ఆధారాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాలను ఏసీపీ గౌస్ బాబా పర్యవేక్షించారు. దొంగతనం జరిగిన ఇళ్ల వద్ద నుంచి డాగ్ స్క్వాడ్‌లు గీతా ధ్యానమందిరం సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లోకి వెళ్లడంతో స్థానికుడే చోరీలకు పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ వేణుచందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



అంజయ్య ఇంట్లో వస్తువులు చిందరవందరగా పడేసిన దృశ్యం

ఉద్యమకారిణికి పదవి..

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలిగా నీలాబాయి

ఆదిలాబాద్ పట్టణం, సిరికొండ, న్యూస్‌టుడే: తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడుతున్న సిరికొండ మండలం రాయిగూడకు చెందిన కుస్రం నీలాబాయికి ఎట్టకేలకు పదవి వరించింది. ఆమెను రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలిగా నియమిస్తు ఉత్తర్వులు జారి అయ్యాయి. నీలాబాయి పుట్టిన స్వస్థలం గుడిహత్నూర్ మండలం. 1995లో తెలుగుదేశం తరఫున ఆమె గుడిహత్నూర్ జడ్పీటీసీ సభ్యురాలిగా గెలుపొందారు. ప్రస్తుతం ఆమె అత్తగారిల్లైన సిరికొండలోని రాయిగూడలోని నివాసం ఉంటున్నారు. తెరాస పార్టీ ఆవిర్భవించాక 2001 నుంచి అందులో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. మలివిడత ఉద్యమంలోనూ కీలకంగా వ్యవహరించారు. ఆదివాసీల్లో గోండు తెగకు చెందిన ఆమె తెరాస మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. మంత్రులు జోగు రామన్న, ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీ గోడం నగేష్, డైరీ అధ్యక్షుడు లోక భూమారెడ్డి, ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావు సంయుక్తంగా జిల్లా నుంచి ఆమె ఒక్క పేరునే ప్రతిపాదించడంతో కమిషన్ సభ్యురాలిగా నియమితులయ్యారు.

బస్సుపాస్‌లను పునరుద్ధరించుకోవాలి

శాంతినగర్: అర్హులైన పాత్రికేయులు బస్సుపాస్‌లను పునరుద్ధరించుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యుజే) జిల్లా అధ్యక్షుడు బేత రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 2017 సంవత్సరానికి సంబంధించిన బస్‌పాస్‌ల కాలపరిమితి గత సంవత్సరం డిసెంబర్ 31తో ముగియడంతో వాటి కాలపరిమితిని మరో మూడునెలల పాటు అనగా మార్చి 31 వరకు ప్రభుత్వం పొడిగించిందన్నారు. ఏప్రిల్ నెల నుంచి ఆన్‌లైన్‌లో బస్సుపాస్‌లను పొందాల్సి ఉంటుందని ఆర్టీసీ అధికారులు సూచించినట్లు తెలిపారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ఎం కార్యాలయంలో సంప్రదించి బస్‌పాస్‌లను పునరుద్ధరించుకోవాలని సూచించారు.

వాహన సౌకర్యం కోసం రూ.10 వేల సాయానికి హామీ

ఎదులాపురం, న్యూస్‌టుడే: జిల్లాలోని ఏఎన్ఎంలు మెరుగైన వైద్య సేవలు అందించటానికి వారికి ద్విచక్రవాహన సౌకర్యం కల్పించటానికి రూ. 10 వేల ఆర్థిక సాయం అందించటానికి జిల్లా పాలనాధికారిణి దివ్య హామీ ఇచ్చినట్లు తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి కృష్ణ తెలిపారు. జిల్లా పాలనాధికారిణిని ఆమె కార్యాలయంలో నాయకులు మంగళవారం కలుసుకొని ఆమెకు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ఏఎన్ఎంలకు ద్విచక్రవాహన సౌకర్యం కల్పించటానికి ఎన్‌హెచ్ఎం నిధుల నుంచి ప్రభుత్వం రూ. 10 వేలు అందిస్తోంది. అయితే ఈ వాహనాల కొనుగోలు భారం కానుందని రూ. 15వేలు అదనపు సాయం అందించాలని సంఘం నాయకులు కోరగా ఆమె రూ. 10వేలు అందించడానికి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జిల్లా పాలనాధికారిణిని కలిసిన వారిలో సంఘం నాయకులు కే. అనిల్, రమణాచారి, శ్రీనివాస్, ప్రమోద్, అర్షద్‌హుస్సేన్, మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సంపత్‌కుమారి, సి.పుష్పలత, రెండవ ఏఎన్ఎంల అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, వెంకటమ్మ, సుజాత తదితరులున్నారు.



జిల్లా పాలనాధికారిణి దివ్య కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం నాయకులు

ఖజానా చెల్లింపుల్లో అంతరాయం

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: ఖజానాశాఖలో ఉద్యోగ జీత,భత్యాల చెల్లింపుల్లో మంగళవారం స్వల్ప అంతరాయం ఏర్పడింది. మధ్యాహ్నం వరకు సాంకేతిక సమస్యతో బిల్లుల చెల్లింపులు నిలిచిపోయాయి. గత నెల మాదిరిగానే ఈసారి జీతాలు పొందడంలో ఉద్యోగులకు ఇబ్బందులు తప్పవన్న వాదన వినిపించింది. ఈక్రమంలో జిల్లా ఉపసంచాలకులు నాగరాజు రాష్ట్ర సంచాలక కార్యాలయం వారితో మాట్లాడి సాంకేతిక సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపారు. దీంతో మధ్యాహ్నం నుంచి ఆన్‌లైన్ చెల్లింపుల ప్రక్రియ ప్రారంభమైంది. ఒకటో తేదీన సెలవు కావడం.. అంతకుముందు ఆదివారం సెలవు కావడంతో ఈసారి వేతనాలు ఒకటో తేదీన జిల్లా ఉద్యోగులు అందుకోలేక పోయారు.

నేడు పార్డి'బి'లో జగదాంబ దేవి జాతర

బోథ్, న్యూస్‌టుడే: బోథ్ మండల పరిధిలోని పార్డి'బి' దేవుల్‌నాయక్‌తాండ గ్రామంలో బుధవారం జగదాంబ దేవి జాతరను నిర్వహించనున్నట్లు గ్రామస్థులు మంగళవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు స్థానిక జగదాంబా దేవీ ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయన్నారు. రాథోడ్ ప్రేమ్‌సింగ్ మహారాజ్ పుణ్యతిథి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

కేఆర్‌కే కాలనీలో పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న మావల పోలీసులు

ఆదిలాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: శాతి భద్రతల పరిరక్షణలో భాగంగా గ్రామీణ ఎస్సై తోట తిరుపతి ఆద్వర్యంలో మంగళవారం మావల పోలీస్ స్టేషన్ నుంచి కస్తాల రాంకిష్టు కాలనీలోని పలు వీధుల గుండా పోలీసులు కవాతు(ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. కవాతులో మావల, ఇతర జిల్లాల పోలీసు సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ అందరి భాధ్యతని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మావల హెడ్‌కానిస్టేబులు కైసర్, ఉల్లాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వేతనాలు అందక వెతలు

2 నెలలుగా 460 మంది సీఆర్టీల ఎదురుచూపులు



బేల ఆశ్రమోన్నత పాఠశాలలో బోధన చేస్తున్న సీఆర్టీ శ్యాంసుందర్

బేల, న్యూస్‌టుడే:

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్స్ టీచర్(సీఆర్‌టీ)లకు సకాలంలో వేతనాలు అందడం లేదు. రెండు నెలలుగా వేతనాలు అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. పాఠశాల విద్యాశాఖ నిర్ణయించిన వేతన స్కేళ్ల ఆధారంగా వారికి ప్రస్తుతం అందుతున్న వేతనానికి 10వ పీఆర్‌సీ ప్రకారం 50శాతం పెంచింది. రెండు నెలల క్రితం ఉత్తర్వులు జారీ చేసిన పెరిగిన వేతనాలు విడుదల చేయడం లేదు. కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న జిల్లాలోని 460 మంది సీఆర్టీలు వేతనాల కోసం ఎదురు చూస్తున్నారు. అరకొర వేతనాల వేతనాలతో కాలం వెల్లదీస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఆర్టీల ఇబ్బందులపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

జిల్లాలోని గిరిజన సంక్షేమ విద్యాశాఖలో గత పదిహేనేళ్ల క్రితం సీఆర్‌టీల వ్యవస్థ ప్రారంభమైంది. ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలున్న చోట వీరిని నియమించారు. ప్రతి ఏటా ప్రతిభ ఆధారంగా నియమించే వారు. గతేడాది నుంచి వీరి సేవలను విద్యాసంవత్సరం ప్రారంభం నుంచి పునరుద్ధరిస్తున్నారు. మొదట్లో నెలకు స్కూల్ అసిస్టెంట్‌లకు రూ.6 వేల, ఎస్జీటీలకు రూ.5 వేలు వేతనం ఇచ్చేవారు. తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2015-16 సంవత్సరం నుంచి స్కూల్ అసిస్టెంట్‌కు రూ.14.860, ఎస్జీటీలకు రూ.10,900లకు పెంచారు. రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగానే ఏడాదికి పురుషులకు 22, మహిళా ఉపాధ్యాయులకు 27 సెలవులను వినియోగించేలా అవకాశం కల్పించారు. 2015 పీఆర్‌సీకు అనుగుణంగా ప్రస్తుతం తీసుకుంటున్న వేతనాలకు 50 శాతం పెంచింది. జిల్లా పరిధిలో గల బాలుర, బాలికల ఆశ్రమాల్లో ఎస్జీటీలుగా 231 మంది, స్కూల్ అసిస్టెంట్‌లుగా 219 మంది ఇలా మొత్తం 460 మంది పనిచేస్తున్నారు. ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం ఎస్జీటీలకు రూ.16,350లు, స్కూల్ అసిస్టెంట్‌లకు రూ.22,290 వేతనాలు ఇవ్వాల్సి ఉంది. ఉత్తర్వులు జారీ చేసినప్పటి నుంచి కొత్త వేతనం అమలు కావడం లేదు. రెండు నెలలు అసలు వేతనాలు అందక ఆందోళన చెందుతున్నారు. వేతనాలు ఎప్పుడు విడుదల చేస్తారని ఎదురుచూస్తున్నారు.

జిల్లాలోని ఆశ్రమాల్లో పనిచేస్తున్న సీఆర్టీలు

క్యాటగిరీ	సీఆర్టీల సంఖ్య
ఎస్జీటీ	231
స్కూల్‌అసిస్టెంట్	219

ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం

- కుమ్ర విఠల్, సీఆర్టీ, బేల బాలుర ఆశ్రమోన్నత పాఠశాల



చాలీచాలని వేతనాలతో ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సీఆర్టీలకు ఇచ్చే వేతనాలు సైతం సక్రమంగా ఇవ్వడం లేదు. రెండు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారుతోంది. ఐటీడీఏ అధికారులు స్పందించి వేతనాలు విడుదల చేయాలి. పెరిగిన వేతనాలు ఇవ్వాలి.

వేతనాలు వెంటనే విడుదల చేయాలి

- అడ సంతోష్, సీఆర్టీల సంఘం జిల్లా అధ్యక్షుడు



రెండు నెలలుగా ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సీఆర్టీలకు వేతనాలు అందడం లేదు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. ఐటీడీఏలో తగినంత నిధులున్నా అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. 10వ పీఆర్సీ ప్రకారం పెంచిన 50 శాతం వేతనాలు ఇవ్వడం లేదు. వేతనాలు త్వరలో ఇవ్వకపోతే ఆందోళనలు చేపడుతాం.

విద్యుత్తు పొదుపునకు పాటుపడాలి

ప్రత్యామ్నాయంగా సౌర విద్యుత్తు వినియోగిస్తే మేలు ★ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం: ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నదని, అయినా కూడా పర్యావరణ పరిరక్షణకు విద్యుత్తును పొదుపు చేయటంతో పాటు ప్రత్యామ్నాయంగా సౌర విద్యుత్తుని వినియోగించుకోవడానికి ప్రయత్నించాలని మంత్రి జోగు రామన్న సూచించారు. తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ విద్యుత్తు వినియోగదారులకు రాయితీపై అందజేస్తున్న 9 వాట్టుల ఎల్‌ఈడీ బల్బు(దీపా)ల విక్రయ కేంద్రాన్ని మంగళవారం మంత్రి రామన్న స్థానిక రైతు బజార్‌లో ప్రారంభించారు. ఆదిత్య సోలార్ సిస్టం వారి ద్వారా ఏర్పాటు చేసిన ఈ విక్రయ కేంద్రంలో వినియోగదారులకు ఆయన బల్బులను విక్రయించారు. కనీస ధర రూ.180 ఉన్న ఈ బల్బులకు ప్రభుత్వం రాయితీ భరించి కేవలం రూ.65కే అందజేస్తోందన్నారు. సౌర విద్యుత్తు వినియోగించుకోవాలనుకునే వారికి ప్రభుత్వం ఈ యూనిట్లను ఏర్పాటు చేసుకుంటే భారీ రాయితీలు ఇస్తోందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ శ్రీనివాస్, ఆదిత్య సోలార్ సిస్టం నిర్వాహకుడు శ్రీనివాస్, నాయకులు సయ్యద్ సాజిద్‌ఉద్దీన్, శంకర్ పాల్గొన్నారు.



ఎల్‌ఈడీ బల్బును రాయితీపై విక్రయిస్తున్న మంత్రి జోగు రామన్న

అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన చేస్తున్నాం

శాంతినగర్: భారతరత్న అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజాసంక్షేమ పథకాలను అమలుచేస్తూ ప్రజలు హర్షించదగ్గ పాలన చేస్తోందని మంత్రి జోగు రామన్న అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో మాలసంక్షేమ సంఘం నాయకులు మంత్రి చేతులమీదుగా తమ సంఘం కాలసూచీ-2018ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి విచ్చేసిన మాల కులస్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రత్యేక గురుకులాలను ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యను అందిస్తోందన్నారు. పోటీపరీక్షల్లో నెగ్గేలా వారి కోసం ప్రభుత్వం స్టడీసర్కిళ్లను ఏర్పాటుచేసి ఉచితశిక్షణ అందిస్తూ ఉపాధిమార్గాలను చూపుతోందన్నారు. ఎస్సీ, ఎస్టీల్లో ఇంజినీరింగ్ పూర్తిచేసిన విద్యావంతులు ముందుకొస్తే వారు కాంట్రాక్టు పనులు చేసుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎస్సీ కేటగిరీలో మిగిలి ఉన్న బ్యాక్‌పోస్టులను భర్తీ చేసేందుకు కృషిచేస్తామన్నారు. మాల సంఘం భవనం నిర్మాణానికి 37 గుంటల భూమిని అందించామని చెప్పారు. దీని నిర్మాణానికి రూ.40లక్షల వరకు తనవంతు ఆర్థికసాయం అందిస్తానన్నారు. జిల్లాలోని ప్రతి మండల కేంద్రాల్లో అంబేడ్కర్ భవన నిర్మాణానికి రూ.25 లక్షలు అందిస్తున్నామని చెప్పారు. అవసరమైన చోట మరో రూ. 25 లక్షలు అందించేలా ప్రభుత్వానికి విన్నవిస్తానన్నారు. తొలుత మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెట్టు ప్రహ్లాద్, సూరం భగవాండ్లు మాట్లాడుతూ మాల కులస్థులు ఇంకా వెనుకబడి ఉన్నారని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యం కల్పించి ఆర్థికంగా ఎదిగేలా చూడాలని విన్నవించారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ జిల్లా పర్యవేక్షకురాలు కస్తాల ప్రేమల, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రౌత్ మనోహర్, తెరాస నాయకులు అడ్డిభోజారెడ్డి, సాజిదోద్దీన్, అందె శ్రీదేవి, బండారి సతీష్, బాశం నర్సింగ్, మాల సంఘం నాయకులు అల్లూరి భూమన్న, కొప్పుల రమేష్, మొట్టె కిరణ్‌కుమర్, అశోక్, ఊశన్న, బాబన్న తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన జిల్లాలోని వివిధ మండలాల మాల సంఘం నేతలు, కులస్థులు



మాల సంఘం నేతలతో కలిసి కాలసూచీని ఆవిష్కరిస్తున్న మంత్రి జోగురామన్న, చిత్రంలో తెరాస నాయకులు



వేదికను ప్రారంభిస్తున్న డీడీఈఓ శ్యాంరావు, వివిధ సంఘాల నాయకులు

యువత సేవలు అభినందనీయం



మాట్లాడుతున్న డీడీఈఓ శ్యాంరావు

సిరికొండ: సిరికొండ మండల కేంద్రంలోని యువత చేస్తున్న సేవలు అభినందనీయమని డిప్యూటీ డీఈఓ శ్యాంరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో యువత నిర్మించిన వేదిక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. జల్సాలు, సినిమాలు, షికార్లు అనే ఆలోచన ఉన్న వయస్సులో గ్రామాభివృద్ధి కోసం పాటుపడటం ఎంతో సంతోషకరమన్నారు. ఇలాంటి ఆలోచనలు ప్రతి ఒక్కరిలో ఉంటే ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు దాదాపుగా రూ. 1.53 లక్షలతో వేదిక నిర్మించడం గర్వించదగిన విషయమన్నారు. జిల్లా గజిటెడ్ సంఘం అధ్యక్షులు అజ్మీరశ్యాంనాయక్ మాట్లాడుతూ కేవలం గ్రామమైన దేశమైన అభివృద్ధి చెందాలంటే యువత చేతిలోనే ఉందని చెప్పారు. ఉత్తమ ఆలోచనలతో యువత ముందుకు సాగితే మార్పు తప్పక ఉంటుందన్నారు. స్థానిక యువకులు చేస్తున్న సేవలు భావితరాలు సైతం గుర్తుంచుకుంటాయన్నారు. కార్యక్రమంలో సర్పంచి పెంటన్న, ఎంపీటీసీ సభ్యురాలు పూలతాయి ఎంఈఓ ఉదయ్‌రావు, జిల్లా గజిటెడ్ సంఘం ప్రధాన కార్యదర్శి రాజేందర్‌దేశ్‌పాండే, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోజారెడ్డి, పాఠశాలల అధ్యక్షురాలు విజయ, జంగుబాయి, నాయకులు బాలాజీ, బషీర్, రంజాన్ పాల్గొన్నారు.

డే కేర్ సెంటర్‌కు భూమి కేటాయించండి

పాలనాధికారిణికి సీనియర్ సిటిజన్ల విజ్ఞప్తి



పాలనాధికారిణి కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న సీనియర్‌సిటిజన్ నాయకులు

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ పట్టణంలో వృద్ధుల కోసం డే కేర్ సెంటర్ నిర్వహణకు భూమిని కేటాయించాలని సీనియర్‌సిటిజన్లు పాలనాధికారిణి దివ్యకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం సీనియర్ సిటిజన్స్ కాన్ఫిడరేషన్ జిల్లాశాఖ తరుపున ఆమెను కలిసి తొలుత పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయా సమస్యలను ప్రస్తావిస్తూ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్ష,కార్యదర్శులు డా. కె. సుధాకర్, ఆర్. ఎస్. కులకర్ణి, సహఅధ్యక్షులు వామన్‌రావ్, ఉపాధ్యక్షులు జి. రాజన్న, కె. సురేష్, ఎన్. కిషన్, యు. భాస్కర్, హన్మంత్‌రావు, సత్యనారాయణ, నర్సయ్య, నర్సిములు, ఆరె భూమన్న తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని సన్మానించిన ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్


శాంతినగర్: ప్రైవేటు ఎలక్ట్రీషియన్ యూనియన్ నాయకులు మంత్రి జోగు రామన్నను కలిశారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని శాంతినగర్‌లో మంత్రి నివాస గృహానికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆయనను శాలువాతో సన్మానించారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం డివిజన్ పట్టణ అధ్యక్షుడు లింగన్న, ప్రధాన కార్యదర్శి అశోక్, ప్రైవేటు ఎలక్ట్రీషియన్లు ఉన్నారు.

ఆదిలాబాద్

విద్యాప్రమాణాల పెంపునకు కృషి చేయాలి

బేల, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 కాలసూచీని మంగళవారం మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ కోలనర్సిములు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు విద్యాప్రమాణాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టీఎస్. స్వామి, కాంబ్లే సోనేరావు, నాయకులు పాల్గొన్నారు.

సుందర ఆలయాలు.. పట్టించుకునే వారే కరవు



కూలిపోతున్న బైరాందేవ్ ఆలయాన్ని పరిశీలిస్తున్న పాలనాధికారి (పాతచిత్రం)

బేల, న్యూస్‌టుడే:

సంస్కృతి సంప్రదాయం, ఆచార వ్యవహారాలకు ఆదివాసీలు పెద్దపీట వేస్తారు. వారు దైవంగా భావించే వాటిని భక్తీ భావంతో కొలవడమే కాకుండా అత్యంత నియమనిష్ఠలతో పూజలు చేయడం వారి ప్రత్యేకత. అలాంటి ప్రత్యేకత ఉన్న సదల్‌పూర్ ఆలయాల వద్ద ఈ నెల 10 నుంచి జాతర ప్రారంభం కానుంది. మిగిలిన అతి ప్రాచీన ప్రసిద్ధ ఆలయాలివీ. ప్రాశస్త్యం ఉన్నా ప్రచారం లేక, వనరులున్నా సౌకర్యాలు లేక ఆలయ అభివృద్ధి అటకెక్కింది. శాతవాహనుల కాలంలో నిర్మించిన ఈ ఆలయం నిరాదరణకు గురవుతున్నాయి. ఆలయ శిఖరంపై భాగం నుంచి నల్లరాళ్లు ఒక్కొక్కటిగా కూలుతున్నాయి. దశాబ్దాలు గడుస్తున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. శిథిలావస్థకు చేరుకున్న ప్రాచీన ఆలయ అభివృద్ధి ఆవశ్యకత, జాతరలో భక్తులకు కావల్సిన సౌకర్యాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.



శిథిలావస్థలో మహదేవ్ ఆలయం

బేల మండలం సదల్‌పూర్ సమీపంలోని గిరిజనులు ఆరాధ్యదైవంగా కొలిచే మహాదేవ్, బైరాందేవ్ ఆలయాల వద్ద తీర్థ జంగి జాతర ఈనెల 10 నుంచి ప్రారంభం కానుంది. వారం రోజుల పాటు కొనసాగే ఈ జాతరకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. ఆటవీ ప్రాంతంలో ప్రకృతి ఒడిలో ఆహ్లాదకర వాతావరణంలో ఉన్న ఆలయానికి ఎంతో విశిష్టత కలిగిన బైరాందేవ్, మహదేవ్ ఆలయాల్లో ఏటా జనవరి నెలలో జంగి పేరిట జాతర నిర్వహిస్తారు. ఆదిలాబాద్ డివిజన్, నార్నూర్ మండలంతో పాటు మహారాష్ట్ర సరిహద్దులోని గ్రామాల భక్తులు వేల సంఖ్యలో ఇంటిల్లిపాది తరలిరానున్నారు.

శిథిలావస్థలో ఆలయాలు..

శాతావాహనుల కాలంలో నిర్మించిన ఈ ఆలయాల్లో శిల్పాలు ఎంతో అందంగా ఉన్నాయి. మనస్సులో ఏదైనా కోరుకుని బైరందేవ్ ఆలయంలోని లింగాన్ని ఎత్తితే.. నెరవేరదుంటే తేలికగా లేస్తుందని భక్తుల నమ్మకం. ఇంతటి విశిష్టత కలిగిన సుందర ఆలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. బైరాందేవ్ ఆలయ శిఖరం పై భాగం నుంచి నల్లరాళ్లు ఒక్కొక్కటిగా కూలుతున్నాయి. ఎప్పుడే జరుగుతుందోనని భక్తులు ఆందోళనకు గురవుతున్నారు. మహాదేవ్ ఆలయం సైతం శిథిలావస్థకు చేరింది. జాతరకు ఏటా భక్త సంఖ్య పెరుగుతున్నా అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమతున్నాయి. దీంతో భక్తులకు తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోంది.

సౌకర్యాలు లేక ఇక్కట్లు..

ఎంతో ప్రాధాన్యం గల జాతరకు వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న అధికారులు సౌకర్యాలు ఏర్పాటు చేయడం లేదు. జాతర సందర్భంగా తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చేపట్టడం లేదు. ఆలయాల వద్ద నీటి ట్యాంకు ఉన్న నిరుపయోగంగా మారింది. భక్తులకు బావి నీరే దిక్కవతోంది. ఆలయాన్ని సందర్శించే భక్తులకు కనీసం మూత్రశాలలు, మరుగుదొడ్ల సౌకర్యం లేదు. వసతి గదులు లేక భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సదల్‌పూర్ నుంచి ఆలయం వరకు కిలోమీటర్ దూరంలో ఉన్న రహదారి గుంతలమయంగా మారింది. వంతెన పై గుంతలు ఏర్పడి ఉండడంతో ప్రమాదం పొంచి ఉన్న పట్టించుకోవడం లేదు. విద్యుత్తు సరఫరా సక్రమంగా లేదు.

- **శిథిలావస్థలో ప్రాచీన ఆలయాల గోడలు, కట్టడాలు**
- **సౌకర్యాలు లేక భక్తుల తప్పని అవస్థలు**
- **10 నుంచి సదల్‌పూర్ జాతర ప్రారంభం**

పాలనాధికారి బదిలీ.. నిరాశలో గిరిజనులు

దశాబ్దలు గడుస్తున్నప్పటికి ఇన్నాళ్లు ఏ పాలనాధికారి సందర్శించలేదు. అయితే ఈనెల 14న పాలనాధికారి బుద్ధ ప్రకాష్ ఎం.జ్యోతి సందర్శించారు. ఆలయా విశిష్టతల గురించి ఆరా తీశారు. శిథిలావస్థకు చేరుకున్న బైరాందేవ్ ఆలయాన్ని బయట నుంచి కాలినడకన తిరుగుతూ పరిశీలించారు. సమీపంలోని మంచినీటి బావి, కొనేరును పరిశీలించారు. గిరిజనులతో సమావేశమై ఆలయాభివృద్ధికి కావాల్సిన సౌకర్యాలు, భక్తులకు ఏలాంటి సౌకర్యాల కల్పించాలో అడిగి తెలుసుకున్నారు. గిరిజనులు చెప్పిన సమస్యలను ఒపిగ్గా విన్న పాలనాధికారి వాటిన తన డైరీలో రాసుకున్నారు. సీఎం ప్రత్యేక నిధి నుంచి ఆలయంలో సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని వారి హామీ ఇచ్చారు. వారం రోజుల్లో ప్రణాళిక రూపొందించి కమిటీ సభ్యులు, నాయకులను పిలించిన అనంతరం నిధుల మంజూరుకు ఆమోదముద్ర వేస్తామన్నారు. జాతరలోగా సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాగా పాలనాధికారి నాలుగు రోజుల తర్వాత బదిలీ అయ్యారు. పాలనాధికారి రాకతో ఆలయాలకు మహర్దశ పడుతుందని ఎంతో ఆశతో ఎదురు చూసిన గిరిజనులకు చివరకు నిరాశే మిగిలింది.



కూలిపోతున్న బైరాందేవ్ ఆలయం

పాలనాధికారి ప్రత్యేక దృష్టి సారించాలి



- అడ శంకర్, మాజీ సర్పంచి, సదల్‌పూర్

ప్రాచీన కాలంలో నిర్మించి ఆలయంను పట్టించుకునే వారు కరవయ్యారు. సౌకర్యాలు లేకపోవడంతో భక్తులు రావడానికి ఆసక్తి చూపడం లేదు. గత పాలనాధికారి సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో సంతోషపడ్డాం. కొన్నాళ్లకే ఆయన బదిలీ అయ్యారు. ప్రస్తుత పాలనాధికారి ప్రత్యేక దృష్టి సారించి ఆలయాభివృద్ధికి కృషి చేయాలి. జాతర సందర్భంగా భక్తులకు అన్నీ సౌకర్యాలు కల్పించేలా ప్రత్యేక దృష్టి సారించాలి.

దేవాదాయశాఖ ఆధీనంలోకి తీసుకోవాలి



- శ్యాంరావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు

ప్రాచిన కాలంలో నిర్మించిన ఆలయానికి దేవదాయశాఖ ఆధీనంలో తీసుకుని కేస్లాపూర్ జాతర తరహా సౌకర్యాలు కల్పించాలి. నూతన ఆలయాలు నిర్మించేలా మంత్రి జోగు రామన్న చొరవ తీసుకోవాలి. పర్యాటక కేంద్రంగా మార్చేలా కృషి చేయాలి. జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం, ఆలయం వరకు రహదారికి మరమ్మతులు చేపట్టాలి. విద్యుత్తు సరఫరాను మెరుగుపర్చాలి. కోనేరు పూడిక తీసి బాగు చేయాలి.

పాఠశాలలను బలోపేతం చేయాలి

జైనథ్, న్యూస్‌టుడే: పీఆర్టీయూ టీఎస్ నూతనంగా రూపొందించిన కాలసూచీని జైనథ్ మండల విద్యాధికారి రాజశంకర్ ఆవిష్కరించారు. మంగళవారం మధ్యాహ్నం మండల విద్యావనరుల కేంద్రంలో సంఘం నాయకుల సమక్షంలో వీటిని విడుదల చేశారు. ఎంఈఓ రాజశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ అసోసియేట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ, మధు, జిల్లా అధ్యక్షుడు కృష్ణకుమార్, జైనథ్ మండల ప్రధాన కార్యదర్శి సీమర్ల నర్సయ్య, సంఘం నేతలు నరహరి, రవీందర్, రమేష్, నాగరాజు, సుభాష్, మధు, రమేష్, రాములు, ఇస్తారి, కిరణ్‌ప్రసాద్, గౌడ్, భూమన్న, నీల, డి. సంగీత, గాజులపెల్లి సంగీత, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారులు, ఉద్యోగులు

శాంతినగర్, న్యూస్‌టుడే: షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారులు, ఉద్యోగులు మంత్రి జోగురామన్నను కలిసారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని అటవీశాఖ విశ్రాంతి భవనం వద్ద మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు, ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో ఎస్సీ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి కె.కిషన్‌యాదవ్, ఎస్సీ అభివృద్ధి శాఖ ఈడీ శంకర్, కార్యాలయ పర్యవేక్షకుడు మనోహర్, ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.



శుభాకాంక్షలు తెల్పుతున్న ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారులు, ఉద్యోగులు

పాలనాధికారిణిని కలసిన ఎమ్మార్పీఎస్‌నాయకులు



పాలనాధికారిణికి పుష్పగుచ్ఛం అందిస్తున్న టీఎమ్మార్పీఎస్‌నాయకులు

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి నాయకులు మంగళవారం పాలనాధికారిణి దివ్యను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చినట్లు సమితి జిల్లా అధ్యక్షులు ఎం.మనోజ్ మాదిగ పేర్కొన్నారు. పాలనాధికారిణి కలసినవారిలో సమితి అధికారప్రతినిధి ఎన్.రాందాస్, కోశాధికారి ప్రసన్నకుమార్, సుదర్శన్, సంజయ్, సురేష్ తదితరులు ఉన్నారు.

పాలనాధికారిని కలిసిన మానవ హక్కుల సంఘం సభ్యులు

శాంతినగర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో భాగంగా మానవ హక్కుల సంఘం సభ్యులు పాలనాధికారిణి దివ్యను కలిశారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పాలనాధికారి కార్యాలయంలో మానవ హక్కుల సమితి అధ్యక్షుడు సదాశివనాయక్ నేతృత్వంలో సభ్యులంతా ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సమగ్రాభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో తమ వంతు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఆమెను కలిసిన వారిలో నాయకులు నాకోడ్ రాజేశ్వర్‌ఖత్రి, జాదవ్‌కృష్ణ, భస్మేరాజేందర్, జాదవ్ ప్రహ్లాద్, అజయ్‌చౌహాన్, సభ్యులు ఉన్నారు.

కైలాస్‌నగర్‌లో సామాజిక భవనానికి హామీ

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ పట్టణ శివారులోని కైలాస్‌నగర్ కాలనీలో సామాజిక భవనంతో పాటు ఉద్యానవన నిర్మాణానికి తన వంతు కృషిచేస్తానని మంత్రి జోగు రామన్న కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆ కాలనీకి చెందిన విశ్రాంత ఏఎస్ఐ గంట మురళీధర్‌ను మంత్రి పరామర్శించారు. అనంతరం అక్కడే కాలనీవాసులతో మాట్లాడారు. వాడలో నెలకొన్న సమస్యలు స్థానికులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెరాస నాయకులతోపాటు కాలనీ పెద్దలు కోరెడ్డి శివ్వన్న, కె.సత్యనారాయణ, చింతలపెల్లి రాంరెడ్డి, టి.శివరాం, కె.బాబురావు, విజయబాబు, జె.నారాయణ, గోపాల్‌రెడ్డి, ఇష్రత్, మల్లె విజయ్ కుమార్, రాకేష్ తదితరులున్నారు.



ఆదిలాబాద్

నిరంతరంగా పంటలను కొనుగోలు చేయాలి

జైనథ్, న్యూస్‌టుడే: జైనథ్ వ్యవసాయ మార్కెట్ యార్డులో కందులు, సోయాబీన్‌లు, శనగ పంటలను నిరంతరంగా కొనుగోలు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ జైనథ్ మండల అధ్యక్షుడు మేడిపెల్లి హన్మంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మార్కెట్ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షులు చిల్క దయాకర్, సభ్యులు చంద వెంకట్‌రెడ్డి, అడ్వాల అనిల్, పూంద్రు అశోక్‌రెడ్డి ఉన్నారు.



ఆరోగ్యంగా ఉన్న వారంతా రక్తదానం చేయాలి

- ✦ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్ని సంఘాలకు లేఖలు రాస్తా
- ✦ మెగా రక్తదానం శిబిరంలో మంత్రి జోగు రామన్న



అనాథ వృద్ధులతో తెలంగాణ స్టడీసర్కిల్ విద్యార్థులు

సర్కిల్ విద్యార్థులు

అనాథ వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

శాంతినగర్, న్యూస్‌టుడే: తెలంగాణ స్టడీ సర్కిల్‌లో ఉచితశిక్షణ పొందుతున్న విద్యార్థులు అనాథ వృద్ధులను దుప్పట్లను పంపిణీ చేసి ఉదారతను చాటారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంగళవారం కేఆర్కే కాలనీలోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 40 దుప్పట్లను అందించి మిఠాయిలు పంచారు. సంవత్సర చివర తేదీ డిసెంబర్ 31, ఆరంభ తేదీ జనవరి 1న యువత వృథా ఖర్చులు చేయకుండా ఇలాంటి వారికి ఆర్థికసాయం అందించాలని సూచించారు. రూ. 5 వేలతో దుప్పట్లు, పండ్లు, మిఠాయిలను కొనుగోలు చేసి అందించినట్లు తెలంగాణ స్టడీ సర్కిల్ కేంద్రం సంచాలకుడు కె. రమేశ్ తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్‌డీవో కిషన్‌యాదవ్, కోర్సు కోఆర్డినేటర్ జితేందర్‌రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ శైలజ, సిబ్బంది అశోక్, కిరణ్, ముస్సవీర్ నసీర్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD

ARB No. 333 / 2017.

BETWEEN:

M/s. Shriram Chits Pvt, Ltd., Branch: Adilabad, Rep by its: Foreman.

...Disputant.

VERSUS

Gangadhar Goud Malangur & 3 Others ... Opponents.

OP.No.4 Yadamala Rajeshwar Reddy S/o Linga Reddy, aged 54 years, Occ: Business, Ganga Bar & Restaurant, Tamsi Bus Stand, Adilabad, R/o H.No. 9-314/1, Teachers Colony, Adilabad, Dist. Adilabad.

Whereas the Disputant M/s. Shriram chits Pvt Ltd Company, in the above dispute has instituted the above dispute for recovery of money of **Rs. 1,67,243/-** and the same is posted for your appreence in the above said Tribunal on - 09-01-2018 at 10:30 AM. if you failed to attend the said Tribunal on the said date the matter will be heard and decided ex-parte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad//



దుప్పట్లు పంపిణీ చేస్తున్న మంత్రి జోగు రామన్న, సామాజికవేత్త రవికిరణ్ యాదవ్



రక్తదానం శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, న్యూస్‌టుడే: ఆరోగ్యంగా ఉన్న ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని, దానం చేసిన ఒక్క యూనిట్ రక్తం ద్వారా ముగ్గురు బాధితుల జీవితాలను నిలుపొచ్చని మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న వివిధ సంఘాల వారు కూడా రక్తదానం చేయాలని వారికి లేఖలు రాస్తానని, రిమ్స్ రక్తనిధి కేంద్రంలో అన్ని వర్గాల రక్తం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రక్తం అందుబాటులో లేక ఒక ప్రాణం పోయిందంటే అది మనకు సిగ్గుచేటైన విషమన్నారు. బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ వారు స్థానిక మసూద్‌కూడలిలో ఏర్పాటు చేసిన ఆ సంఘం 5వ వార్షికోత్సవంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అంతకు ముందు బీదలకు దుస్తులు, చలి దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకుడు రవికిరణ్‌యాదవ్, రిమ్స్ సంచాలకుడు కె. అశోక్, రక్తనిధి కేంద్రం బాధ్యుడు డాక్టర్ రోహిత్, ఆ సంఘం నాయకులను శాలువాలతో మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రక్తదానం చేయాలనేది తెరాస పార్టీ సమావేశాల్లోనూ ఎజెండాగా పెట్టుకొని ప్రతి కార్యకర్త రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గతంలో తాను కూడా పలు మార్లు రక్తదానం చేశానని పేర్కొన్నారు. వార్షికోత్సవ కార్యక్రమానికి, దుప్పట్లు, దస్తుల కోసం రవికిరణ యాదవ్, జోగు ప్రేమేందర్, అజ్హార్‌ఖురేషి, సతీష్‌సింగ్, బ్రహ్మసతీష్, లోగం శేఖర్, చౌహాన్ శశికళ తదితరులు ఆర్థికసాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఆరె రాజన్న, బాలూరి గోవర్దన్‌రెడ్డి, సయ్యద్ సాజిద్‌ఉద్దీన్, దాకెల్ అన్సార్ సంస్థ అధ్యక్షుడు సయ్యద్ నదీమ్‌ఉద్దీన్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు రౌతు మనోహర్, బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నటరాజ్ డ్యాన్స్ అకాడమీ వారు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

ఆదిలాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: రైతన్నల అభివృద్ధికి తెరాస ప్రభుత్వం వ్యవసాయం కోసం 24 గంటల పాటు నిరంతర విద్యుత్ అందించడం హర్షనీయమని తెరాస ఆదిలాబాద్ గ్రామీణ మండల కార్యదర్శి కె. కిష్టారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పొచ్చర, అంకోలి, తదితర గ్రామాల్లో తెరాస నాయకులు రైతులతో కలిసి కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉప అధ్యక్షుడు అప్కం గంగయ్య, పొచ్చర, అంకోలి తెరాస నాయకులు యం. ఆశన్న, ఎం. సంజీవ్‌రెడ్డి, అడ్డె అశోక్‌రెడ్డి, గంగాధర్, మల్లయ్య, ఎంపీటీసీ కనక రమణ, తదితరులు పాల్గొన్నారు.





జాతర్లలో సంకులస్థాయి క్రీడలు

జాతర్ల, (బజార్‌హత్నూర్), న్యూస్‌టుడే: బజార్‌హత్నూర్ మండలం జాతర్ల గ్రామంలోని నవజ్యోతి యూత్‌క్లబ్ మైదానంలో మంగళవారం శ్రీ సరస్వతీ శిశుమందిర్ బజార్‌హత్నూర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సంకులస్థాయి క్రీడ పోటీలు జరిగాయి. ఈ క్రీడలకు బోథ్, బజార్‌హత్నూర్, ఇచ్చోడ, నేరడిగొండ, గుడిహత్నూర్ మండలాల శిశుమందిర్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులు నేటినుంచి నిర్వహించే జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వోర్సి వెంకటరమణ తెలిపారు. బుధవారం జాతర్ల నవజ్యోతి మైదానంలో నిర్వహించే జిల్లా స్థాయి క్రీడలకు జిల్లాలోని అన్ని శిశుమందిర్ పాఠశాలలో పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచి పెందూర్ బీంబాయి, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చందన్, పాఠశాల కమిటీ అధ్యక్షుడు నాగనాథ్, రాజన్న, లింగన్న, రమణ, శ్రీకాంత్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జాతర్ల నవజ్యోతి యూత్‌క్లబ్ స్టేడియంలో కబడ్డీ ఆడుతున్న బాలికలు

శబరి గిరీశా అయ్యప్పా..

గిర్నూర్‌లో వైభవంగా దివ్యపదునెట్టాబండి పూజ



హేమంత్ కన్నేస్వామి ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహిస్తున్న గురుస్వామి



పదునేట్టాంబడి పూజ నిర్వహిస్తున్న మేఘరాజ్ గురుస్వామి

గిర్నూర్, (బజార్‌హత్నూర్), న్యూస్‌టుడే: అభిషేక ప్రియుడైన అయ్యప్పను అన్నిరకాలైన పువ్వులు, ద్రవ్యాలతో బజార్‌హత్నూర్ మండలం గిర్నూర్ గ్రామంలోని జైహనుమాన్ కంకర యంత్రం వద్ద అయ్యప్ప పదునెట్టాబండి పడిపూజ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప దీక్షా స్వాములు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కౌర ప్రభాకర్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో భజనలు చేస్తూ అయ్యప్ప భక్తిగీతాలను అలపించారు. అయ్యప్ప శరణుఘోషలతో ఆ ప్రాంగణమంతా మార్మోగింది. దీంతో ఆ ప్రాంతామంతా ఆధ్యాత్మిక సందడి నెలకొంది. మేఘరాజ్ గురుస్వామి నేతృత్వంలో పూజా కార్యక్రమాలు సాగాయి. బోజ్జావార్ సంతోష్, వీరనందయ్య ఆధ్వర్యంలో జరిగిన పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో గురుస్వాములు పండరి, లక్ష్మణ్, బజార్‌హత్నూర్ సన్నిధానం స్వాములతో పాటు అడేగామ, ఇచ్చోడ, సోనాల, బోథ్, నేరడిగొండ, గుడిహత్నూర్, బోరిగాం, సిరికొండ మండలాల మాలధారులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే పార్టీ కార్యాలయం ఏర్పాటు

మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకోసమే పార్టీ కార్యాలయాలు ఏర్పాటుచేస్తున్నట్లు మంత్రి జోగురామన్న తెలిపారు. ప్రభుత్వం అమలుచేస్తున్న షాదీముబారక్, కల్యాణ లక్ష్మీ వంటి పథకాలతోపాటు ఇతర పథకాలు ప్రజల దరిచేలా ఈ కార్యాలయాలు పనిచేస్తాయని వివరించారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ కాలనిలోని ఏర్పాటుచేసిన తెరాస కార్యాలయాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. పథకాల లబ్ధి పొందేందుకు దరఖాస్తు ఫారాలు నింపడం తెలియని వారికి ఈ కార్యాలయాలు ఉపయోగపడుతాయని వివరించారు. మార్కెట్ యార్డు సమీపంలోనూ ఆ ప్రాంతవాసుకోసం మరో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఆరె రాజన్న, స్త్రీ, శిశుసంక్షేమశాఖ నిర్వాహకురాలు కస్తాల ప్రేమల, పార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ సాజిదొద్దీన్, జహూర్, సిరాజ్‌ఖాద్రీ, జహీర్‌రంజాని, అతర్, బాశంనర్సింగ్, కాలనీ నాయకులు మక్బూల్, జాఫర్, ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

పదో తేదీలోగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

అధికారులకు ఆదేశం

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే: ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా జాతరకు హాజరయ్యే భక్తులకు, గిరిజనులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 10 వ తేదిలోగా ఏర్పాట్లు పూర్తి చేయాలని శిక్షణ పాలనాధికారి డాక్టర్ గోపి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగోబా జాతర ఏర్పాట్లను ఉట్నూరు ఆర్డీఓ జగదీశ్వరరెడ్డితో కలిసి పరిశీలించారు. ఆయాశాఖల అధికారులకు జిల్లా పాలనాధికారి అప్పగించిన పనులను స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ జాతర ఏర్పాట్లలో అవసరమైన పనులను పూర్తి చేయుటకు అవసరమయ్యే నిధుల కోసం ముందస్తు ప్రతిపాదనలు జిల్లా పాలనాధికారికి అందజేయుటకు సిద్ధం చేసి తనకు అప్పగించాలని సూచనలు చేశారు. జాతర సమీక్ష సమావేశంలో ఆయా శాఖలకు అప్పగించిన పనులను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. విద్యుత్తు అలంకరణ కోసం అవసరమైన స్థలాలను గుర్తించి, అవసరమైన నిధుల కోసం ఇంజనీరింగ్ అధికారుల ద్వారా ఎస్టిమెంట్‌లు అందచేయాలన్నారు. ప్రజా దర్బార్ నిర్వహించే స్థలం పక్కన గల గుంతను ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో పనులు ప్రారంభించాలని డిప్యూటీ ఈఈ జాదవ్ తానాజిని ఆదేశించారు. తాగు నీటి సౌకర్యం కల్పించుటకు వెంటనే పనులు ప్రారంభించాలని, మరుగుదొడ్లు, స్నానపుగదుల ఏర్పాట్లను ప్రారంభించాలని ఏఈఈ మౌనికను ఆదేశించారు. ఆయనతో తహసీల్దార్ మామిడి శివరాజ్, ఎంపీడీఓ రమాకాంత్, పీఆర్ డిప్యూటీ ఈఈ రాఠోడ్ శైలేందర్, కుందన్‌కుమార్, సర్పంచి మెస్రం నాగ్‌నాథ్, మెస్రం వంశం పటేల్ వెంకట్‌రావు, ఆలయ కమిటీ ఛైర్మన్ ఆనంద్‌రావు, మాజీ ఛైర్మన్ మెస్రం తుకారాం, ఆయా శాఖల అధికారులు, నాగోబా యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న శిక్షణ ఉపపాలనాధికారి డాక్టర్ గోపి

అందరి అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్

ఉట్నూరు, న్యూస్‌టుడే : ప్రజలందరి అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ అన్నారు. మంగళవారం ఉట్నూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసి సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఆసుపత్రిలో ప్రసవమైన వారికి అమ్మఒడి పథకాన్ని వర్తింపజేస్తున్న తెలంగాణ ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, దివ్యంగులకే కాదు ఒంటరి మహిళలకు సైతం పింఛను మంజూరు చేస్తుందన్నారు. నిరుపేదల కోసం నియోజకవర్గంలో రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. అధికారులు ప్రజలకు అందబాటులో ఉండి అర్హులైన పేదలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆదేశించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేఖానాయక్ తదితరులు

కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణీ

ఉట్నూరు: కల్యాణలక్ష్మి, షాదీముబాకర్ పథకం కింద ఉట్నూరు మండలంలో 66 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే రేఖానాయక్, ఎంపీపీ విమల, జడ్పీటీసీ సభ్యుడు జగ్జీవన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యేతో పాటు తహసీల్దార్ విశ్వనాథ్, ఎంపీడీఓ లక్ష్మణ్, ఆర్ఐ కనక యాదవ్‌రావు, సర్పంచులు ఆశారెడ్డి, హరినాయక్, ఎంపీటీసీలు మనోహర్, రమేష్, అమీనాబీ, శారద, మోహన్‌సింగ్, రైతు సమన్వయ సంఘం అధ్యక్షుడు అజీమొద్దీన్, నాయకులు జవ్వాద్, తబిత, కరీం, సత్తన్న, పంద్రజైవంత్‌రావు, బలవంత్ పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి పథకం చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

కాంగ్రెస్‌నేత కుంతియాను కలసిన సుజాత

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి కుంతియాను పీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత మంగళవారం హైదరాబాద్‌లో కలసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టివిక్రమార్కను కలిసారు. ఆమె వెంట జిల్లా నాయకులు వినోద్, మధకర్, రాకేష్‌రెడ్డి ఉన్నారు.



కుంతియాను కలసి పుష్పగుచ్ఛం అందిస్తున్న సుజాత

కేసీఆర్‌ను కలిసిన డెయిరీ అధ్యక్షుడు భూమారెడ్డి

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన రాష్ట్ర పాడిపరిశ్రమ, సహకార అభివృద్ధి (డెయిరీ) ఛైర్మన్ లోక భూమారెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణలో డెయిరీని అభివృద్ధిని సీఎంకు వివరించారు.



సీఎం కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న భూమారెడ్డి

రూ. కోట్ల సంపద అడవిపాలు..

(మొదటిపేజీ తరువాయి) పర్యవేక్షించడంలేదు. పడిపోయిన చెట్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అలా నమోదైన వాటిని డిపోలకు తప్పకుండా తరలించాలి. అయితే డిపోలకు తరలించడానికి రవాణ ఖర్చులు భారంగా మారాయి. సంబంధిత అటవీశాఖ అధికారులు ముందుగా చేతి నుంచి డబ్బులు ఖర్చుచేయాలి. డిపోలకు కలప తరలించిన తర్వాతనే వాటి రవాణ ఖర్చులు మంజూరు చేస్తున్నారు. ఆ నిధులు విడుదలలో జాప్యం జరుగుతోంది. నిధులు మంజూరు చేసినా.. వాటిలోనూ కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. చేతి నుంచి ముందుగా పెట్టిన రవాణ ఖర్చులు కూడా సక్రమంగా ఇవ్వకపోవడంతో .. రవాణ ఖర్చులకు భయపడిన కొందరు అధికారులు, సిబ్బంది పడిపోయిన చెట్ల వివరాలే నమోదు చేయడంలేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పడిపోయిన చెట్ల ఆనవాళ్లు కనిపించకుండా నిప్పుపెట్టి బూడిదపాలు చేస్తున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

అధికారుల నిర్లక్ష్యం.. స్మగ్లర్లకు కలిసొచ్చింది..

ఖానాపూర్ మండలం నుంచి కొత్తగా ఏర్పడ్డ పెంబి, ఇచ్చోడ మండలం నుంచి కొత్తగా ఏర్పడ్డ సిరికొండ మండలాల సరిహద్దులో మందపల్లి, ఇటిక్యాల, పోచంపల్లి, రాయదుర్గం పరిసరాల్లో దట్టమైన అటవీప్రాంతం ఉంది. ఆ అడవుల్లో టేకు, ఏగిస, నల్లమద్ది వంటి డిమాండు కలిగి కిందపడిపోయిన వందల ఏళ్ల నాటి పెద్దపెద్ద వృక్షాలను తరలించడంలో అటవీఅధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇదంతా ఖానాపూర్ పరిధిలో ఉండటం వల్ల అక్కడి కలప డిపోకే తరలించాల్సి ఉన్నా.. దూరమైందని ఖానాపూర్ అటవీ అధికారులు వదిలేస్తున్నారు. ఆ అటవీప్రాంతం ఇచ్చోడ కలప డిపోనకు దగ్గరగా ఉన్నా.. తరలించడానికి అది తమ పరిధి కాదంటూ ఆ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో విలువైన కలప భారీ మొత్తంలో దొంగలకు ఫలహారంగా మారుతుండగా.. మిగిలినదంతా చెదలుపట్టి పాడైపోయి అడవిపాలవుతోంది.

- జన్నారం అటవీడివిజన్ పరిధిలోని తాళ్లపేట, జన్నారం, ఇంధన్‌పల్లి రేంజిలుండగా.. వాటిలో కూడా భారీ వృక్షాలు నేలకొరిగాయి. వాటిని జన్నారంలోని కలప డిపోనకు తరలించాల్సి ఉండగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దండేపల్లి మండలం తాళ్లపేట రేంజిలోని ఊట్ల పరిధిలో విలువైన టేకు చెట్లు పడిపోయాయి. వాటిని అలాగే వదిలేయడంతో కలప చెదలుపట్టి పాడైపోయింది. జన్నారం డిపోనకు కలప రావడం తగ్గిపోయింది.
- బెల్లంపల్లి అటవీ డివిజన్ పరిధిలో తిర్యాణి మండలంలో పడిపోయిన టేకు చెట్లను తరలించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఈ కలపను దొంగలు ద్విచక్ర వాహనాలపై దండేపల్లి మండలం గుండాల మీదుగా అక్రమంగా తరలించేస్తున్నారు.
- బోథ్ మండలం రఘునాథ్‌పూర్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని నిగినీ, వజ్జర్‌లలో దట్టమైన అటవీప్రాంతంలో భారీ వృక్షాలు నేలకొరిగాయి. వాస్తవానికి వాటిని ఇచ్చోడకు తరలించాలి. కానీ.. ఇప్పటి వరకు ఆ ప్రాంతం నుంచి ఇచ్చోడకు తీసుకొచ్చిన పాపానపోలేదు. ఇదే అదునుగా భావించిన స్మగ్లర్లు పడిపోయిన వాటిని మహారష్ట్ర, నిజామాబాద్, నిర్మల్‌లకు అక్రమంగా తరలించి అమ్మేసుకుంటున్నారు. అప్పుడప్పుడు పట్టుబడ్డ కలపను మాత్రమే ఇచ్చోడ కలప డిపోనకు తరలించినట్లు రికార్డులు చెబుతున్నాయి.
- ఉట్నూర్ నుంచి మంచిర్యాల, కడెం నుంచి మంచిర్యాలకు వెళ్లే ప్రధాన రహదారికి సమీపంలో భారీగా టేకు వృక్షాలు పడిపోయాయి. రహదారికి ఆనుకుని పడిఉన్న వాటిని కూడా తరలించడంలేదు. రహదారి సౌకర్యం ఉన్నప్పటికీ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కడెం మండలంలోని ఉడుంపూర్, గండిగోపాల్‌పూర్, జన్నారం మండలంలోని కవ్వాల్, సిర్పూర్-యు మండలంలోని లింగాపూర్ ప్రాంతాల్లోని దట్టమైన అడవుల్లోనూ భారీ టేకు, నల్లమద్ది, ఏగిస వృక్షాలు పడిపోయాయి. వాటిని తరలించడంలో అధికారులు పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారు.
- కాగజ్‌నగర్ అటవీడివిజన్ పరిధిలోని బెజ్జూర్ మండలం కృష్ణపల్లి రేంజిలోని కృష్ణపల్లి, దింజ, గూడెం ప్రాంతాల్లో దట్టమైన అటవీప్రాంతంలో పడిపోయిన పెద్దపెద్ద టేకు వృక్షాల తరలింపులో అటవీ అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు. బెజ్జూర్, కౌటాల, దహెగాం, సిర్పూర్-టి మండలాల్లో పట్టుబడ్డ కలపను మాత్రమే కాగజ్‌నగర్‌లోని కలప డిపోనకు తరలిస్తున్నారు.

అప్రమత్తం చేస్తున్నాం..

ప్రభాకర్, డీఎఫ్‌వో, ఆదిలాబాద్.

అడవుల్లో పడిపోయిన వృక్షాలను డిపోలకు తరలించడానికి అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నాం. ఇటీవల ఉన్నతాధికారుల తనిఖీల్లోనూ ఇదే బయటపడింది. అందుకు తగిన నిధులు మంజూరు చేయడంలో ఎటువంటి ఇబ్బందులు లేవు. టేకుతో పాటు నల్లమద్ది, ఏగిస వృక్షాలు కూడా పడిపోయాయి. వాటిని డిపోలకు తరలించి వేలం నిర్వహిస్తాం.

మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే నేతలు

- పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెల్పిన పాత్రికేయులు

శాంతినగర్, న్యూస్‌టుడే: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) నేతలు మంత్రి జోగురామన్నను కలిసారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని అటవీశాఖ అతిథిగృహంలో మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి విన్నవించారు. జర్నలిస్టుల కుటుంబాలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేకంగా వెల్‌నెస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మంత్రిని కోరగా రిమ్స్ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్యులను ఏర్పాటు చేసి వైద్యసేవలు అందిస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమాన్ని కాంక్షించి చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బేత రమేష్, ఉపాధ్యక్షుడు అన్వర్, నాయకులు రఘునాథ్, శ్రీనివాస్, విఠల్, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి 'గంగ' జాతర

- తరలి రానున్న భక్తులు

జైనథ్, న్యూస్‌టుడే: జైనథ్ మండలంలోని డొల్లార గ్రామ సమీపంలో తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు నడుమగల పెన్‌గంగ నది ఒడ్డున గంగ జాతర బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ప్రతి ఏడాది జనవరి మాసంలో వచ్చే పౌర్ణమి తర్వాత మూడు రోజుల నుంచి వరుసగా ఐదు రోజుల పాటు జాతర జరగనుంది. మహారాష్ట్రలోని యావత్‌మాల్ జిల్లా పాటన్‌బోరిలో ఆధ్యాత్మిక గురువు స్వామి రామానంద మాధవ్‌రావ్ మహారాజ్ సంస్థాన్ ఆధ్వర్యంలో విజయ్ మహారాజ్ నిర్వహించే ఈ గంగ జాతరకు తెలంగాణతో పాటు పక్కనున్న మహారాష్ట్ర నుంచి వేలాది సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. మహిళలు పిండి వంటలు చేసి గంగమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి నదీమ తల్లికి హారతి ఇస్తారు. మొక్కులు తీర్చుకుంటారు. నదీ తీరాన ప్రత్యేకంగా నిర్మించిన ఆలయాల్లో రామానంద్, మాధవ్‌రావ్ మహారాజ్‌ల పాదుకలకు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ చేపడతారు. ఈ జాతరకు పెన్‌గంగ తీరం అశేష జనవాహినితో సంద్రం కానుంది. గణపతి అభిషేకం, నదీమ తల్లికి పూజాది కార్యక్రమాలను సంస్థాన్ నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తారు.



ఆలయంలో మహారాజ్‌ల పాదుకలు

దారి తప్పిన భద్రత

(మొదటిపేజీ తరువాయి) మండలాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇచ్చోడ వైపు వెళ్తున్న బస్సులో వెళ్తే బస్సు డొంగ్రగావ్ ఘాట్ నుంచి ప్రయాణ ప్రాంగణంలోకి వచ్చి గుడిహత్నూర్ జై భీంనగర్ నుంచి తిరిగి జాతీయ రహదారి నుంచి పోవాల్సి ఉండడంతో కొందరూ ఉద్యోగులు, ప్రయాణికులు డొంగ్రగావ్ ఘాట్ మలుపు వద్ద దిగిపోతున్నారు.

బస్సు షెల్టర్ ఏర్పాటు చేసినా తప్పని ప్రమాదాలు

జాతీయ రహదారిపై గుడిహత్నూరు మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం వద్ద గతేడాది జీపు, లారీ ఢీకొనడంతో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. మరో వ్యక్తి మృతి చెందారు. స్థానికులు రాస్తారోకో చేయడంతో హైవే అధికారులు, పోలీసులు ప్రమాదాల నివారణకు చర్యలో భాగంగా గుడిహత్నూర్‌లో మరో బస్‌షెల్టర్‌ను ఏర్పాటు చేసినా ప్రమాదాలు తప్పడం లేదు. తాత్కాలిక ప్రమాద నివారణ కోసం ప్రయాణ ప్రాంగణం ముందున్న రహదారిని మూసి వేయడంతో ఆర్టీసీ బస్సులు డొంగ్రగావ్ ఘాట్ మీదుగా గుడిహత్నూర్‌కు రాకపోకలు సాగిస్తున్నాయి. ఆదిలాబాద్ నుంచి నిర్మల్, నిజామాబాద్, హైదరాబాద్, కరీంనగర్, మంచిర్యాల, కుమురం భీం జిల్లాలకు గుడిహత్నూర్ మీదుగా వెళ్తున్న క్రమంలో ఆర్టీసీ బస్సుల కంటే ఇతర వాహనాల్లో వెళ్లేందుకు ప్రయాణికులు మొగ్గుచూపుతున్నారు. సంబంధిత అధికారులు ప్రయాణిలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

ఉత్సవ విగ్రహంలా నీటి ట్యాంకులు



ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు హైవే అథార్టీ వారు మంచి నీటి ట్యాంకులు నిర్మించారు. కానీ నీటి సౌకర్యం కల్పించడంతో ప్రయాణికులు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జాతీయ రహదారి పార్కింగ్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. హైవేపై తాగేందుకు నీరు లభించకపోవడం ఒక ఎత్తయితే మరుగుదొడ్ల నిర్వహణ కోసం నీరు సమకూర్చుకోవడం మరోఎత్తుగా మారింది. దీంతో 44వ జాతీయ రహదారిపై ఉన్న సౌకర్యాలపై ప్రయాణికులు తరచూ విసుగు చెందుతున్నారు.

మూగబోయిన పబ్లిక్ ఫోన్లు



జాయతీ రహదారిపై అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే సంబంధిత హైవే గస్తీ సిబ్బంది, 108 వాహనాలకు సమాచారం అందించేందుకు రహదారిపై ఏర్పాటు చేసినా ప్రజా ఫోన్లు పనిచేయడం లేదు. దీంతో ప్రమాదం జరిగినప్పుడు సమాచారం అందించడం కోసం ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. సకాలంలో హైవే అంబులెన్సులు కూడా రాకపోవడంతో ప్రజలు మృత్యువాత పడుతున్నారు.

ప్రమాదాలకు కారణాలివీ ..

- జాతీయ రహదారిపైనుంచి బస్సులు మలపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.
- మండల కేంద్రంలో సరిగా సర్వీసు రహదారులు లేకపోవడంతో రహదారి దాటుతుండగా అటునుంచి వస్తున్న వాహనాలు ఢీకొనడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.
- బైపాస్ కూడళ్ల వద్ద జాతీయ రహదారి కన్నా గ్రామంలోకి వచ్చే రహదారి ఎత్తుగా ఉండడంతో వెళ్లే వాహనాలు ఒకసారిగా దూసుకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి.
- గ్రామీణ ప్రాంతంలో కూడళ్ల వద్ద, మలుపుల వద్ద హెచ్చరికల సూచికలు లేకపోవడంతో మితిమీరిన వేగంతో వస్తున్న ద్విచక్రవాహన చోదకులు తరచూ ప్రమాదాల బారినపడుతున్నారు.

ప్రయాణికులకు అన్నీ ఇబ్బందులే

రాజేష్, ప్రయాణికుడు మాన్కాపూర్



గుడిహత్నూర్ మండల కేంద్రం ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం సెంటర్ పాయింట్ ఉండడంతో రోజూ ఇక్కడి నుంచి ఇతర జిల్లాలకు ప్రజలు వెళ్తుంటారు. ప్రయాణికులకు ప్రయాణ ప్రాంగణంలో కనీస సౌకర్యాలు కల్పించక పోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఉట్నూర్ నుంచి ఆదిలాబాద్ వెళ్తున్న బస్సులు కిలోమీటర్ దూరం నుంచి తిప్పి రావడంతో పది నుంచి పదిహేను నిముషాల సమయం వృథా అవుతోంది. ప్రయాణ ప్రాంగణం సమీపంలో పీఓపీ వంతెన నిర్మించాలి.

సౌకర్యాలు అంతంత మాత్రమే

రహదారి నిర్మాణం పూర్తయినా భద్రత విషయంలో నామమాత్రంగానే ఉన్నాయి. జిల్లాలోని జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న డొంగ్రగావ్, గాంధీనగర్, సాత్‌నంబర్‌తోపాటు మరికొన్ని గ్రామాలకు సర్వీసు రోడ్డు లేకపోవడం, గ్రామాలకు బస్సులు వెళ్లేందుకు పీఓపీ పబ్లిక్ అండర్ పాసింగ్ సౌకర్యం లేకపోవడంతో గ్రామీణులు ఇబ్బందులకు గురవుతున్నారు.

ప్రమాదాలు అరికట్టేందుకు చర్యలు

మహమూద్ అలీ, హైవే పీడీ

జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఫ్లైఓవర్ వంతెన నిర్మాణం కోసం ప్రతిపాదనలు తయారు చేయడం జరుగుతోంది. హైవేపై ఉన్న బస్‌షెల్టర్ వద్ద నీటి సౌకర్యం కల్పించడం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో ఉన్న సర్వీసు రహదారులకు త్వరలో మరమ్మతులు చేయిస్తాం.

పొరుగు రాష్ట్రం నుంచి బ్యాలెట్ పెట్టెలు


(మొదటిపేజీ తరువాయి) రెండు పెట్టెలు ఏర్పాటు చేస్తారు. కొత్త పంచాయతీలు ఏర్పడితే మరో వెయ్యివరకు వార్డులు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. ఏ పంచాయతీలోనైనా తక్కువలో తక్కువగా 6 వార్డులుంటాయి. దీంతో కొత్త పంచాయతీలు ఏర్పడితే వార్డుల సంఖ్య దాదాపు 3500వరకు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. దీనికితోడు 4,114 పోలింగ్ కేంద్రాలున్నాయి. పంచాయతీలు పెరిగితే వార్డుల సంఖ్య పెరిగి పోలింగ్ కేంద్రాల సంఖ్య కూడా పెరుగుతుంది. ప్రస్తుతం జిల్లాలో 1172 బ్యాలెట్ బాక్సులు ఉండడంతో అవి ఎటూ సరిపోలేని పరిస్థితి. అందులోనూ మూడు వందల వరకు చెడిపోయి ఉన్నాయి. పాత పంచాయతీల ప్రకారం రెండు, మూడువిడతలుగా ఎన్నికలు నిర్వహించినా ఈ పెట్టెలు సరిపోవట.

మహారాష్ట్రకు వెళ్లిన అధికారులు..

ఎన్నికలకోసం జిల్లాకు అదనంగా మరో 2500ల బ్యాలెట్ బాక్సులు అవసరమని అధికారులు గుర్తించారు. మహారాష్ట్రలోని యవత్‌మాల్ జిల్లాలో బాక్సులు ఉండడంతో ఎన్నికల సంఘం ఆదేశం మేరకు జిల్లా ఇన్‌ఛార్జీ పంచాయతీ అధికారి జితేందరరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ఇటీవలే అక్కడికి వెళ్లి వచ్చారు. 5,365 బాక్సులు ఉన్నట్లు గుర్తించారు. మహారాష్ట్రలో 2004 నుంచి ఈవీఎం ద్వారా ఎన్నికలు నిర్వహిస్తుండడంతో అక్కడ బాక్సులు వృథాగా ఉన్నాయి. దీంతో ఆ బాక్సులన్నీ త్వరలోనే ఆదిలాబాద్‌కు తెప్పించనున్నారు. మహారాష్ట్రలోని వినియోగించకపోవడం ఆ పెట్టెలు జిల్లాలోనే శాశ్వతంగా నిల్వ చేయనున్నారు. గతంలో జడ్పీటీసీ ఎన్నికలకోసం కర్ణాటక నుంచి బ్యాలెట్ పెట్టెలు తేవడంతో ఈసారి ఇవే బాక్సులు ఉపయోగపడనున్నాయి.

‘స్వచ్ఛ సర్వేక్షణ్’.. కావాలి సాకారం

- వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న బల్దియాలు
- రేపటి నుంచి పురపాలికల్లో పర్యటించనున్న కేంద్ర బృందాలు
- 4 వేల మార్కుల ఆధారంగా సర్వే
- పురస్కారం సొంతం కావాలి



మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే


పైలట్ ప్రాజెక్ట్ కింద నిర్మించిన వీబోర్డు మరుగుదొడ్డి

మహిళల ఆత్మగౌరవానికి భంగం కలగకూడదని, బహిరంగ మల, మూత్ర విసర్జనతో వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యానికి గురవుతుండడంతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్‌కు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే మూడేళ్ల కిందట వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రారంభించింది. అన్ని పురపాలికలు, గ్రామాల్లో వందశాతం నిర్మించుకునేలా ప్రజలను చైతన్య పరచడం కోసం స్వచ్ఛంద సంస్థలు, ఐకేపీ సభ్యులు, విద్యార్థులతో అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. దీంతో ప్రజల ఆలోచనల్లోనూ గణనీయమైన మార్పు రావడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని బల్దియాల్లో దాదాపు వందశాతం నిర్మాణాలు పూర్తయ్యాయి. మొదట విడతగా క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందాలు పర్యటించి ప్రశంసాపత్రాలు అందిస్తున్నాయి. రెండో విడత కింద ‘స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారం’ ఎంపిక కోసం కేంద్ర బృందాలు గురువారం నుంచి అన్ని పురపాలికల్లో పర్యటించనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకోవడానికి మన బల్దియాలు సిద్ధం కావాల్సిన అవసరంపై ‘న్యూస్‌టుడే’ ప్రత్యేక కథనం.

పురస్కారానికి ఎంపిక ఇలా

- ఈ సర్వేలో మొత్తం 4 వేల మార్కులు ఉంటాయి
- స్వచ్ఛతపై కిందిస్థాయి అధికారుల పనితీరుకు 1400 మార్కులు
(సకాలంలో చెత్తను సేకరించుట, తరలించుట, తడి, పొడిచెత్తలను ఎరువుగా మార్చే ప్రక్రియ, బహిరంగ మల, మూత్ర విసర్జన తదితర అంశాలు)
- సర్వే బృందం స్వయం పరిశీలన 1200 మార్కులు
(సర్వే బృందం ఎంచుకున్న 12 చోట్ల తనిఖీలు, 12 చోట్ల సామూహిక మరుగుదొడ్లు, 2 చోట్ల మార్కెట్ ప్రాంతాల్లో పరిశీలన)
- స్థానికుల అభిప్రాయాలు 1400 మార్కులు

(స్వచ్ఛత ర్యాంకింగ్ కోసం బల్దియా పోటీలో ఉన్న విషయం, పారిశుద్ధ్య పరిస్థితి మెరుగు, చెత్త సేకరణపై సంతృప్తి, వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవడం వల్ల బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనపై 5 ప్రశ్నలు సంధిస్తారు.. పరిశీలనలో వీటికి సంతృప్తికరమైన సమాధానాలు లభిస్తే స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారానికి ఎంపిక చేశారు.

పురపాలకపేరు	దరఖాస్తులు	అర్హులు	పూర్తి అయినవి	శాతం	మొదటి విడత సర్వే
1) మందమర్రి	2527	1912	1912	వంద	పూర్తి
2) మంచిర్యాల	3666	3352	3352	వంద	పూర్తి
3) బెల్లంపల్లి	2187	1527	1527	వంద	పూర్తి
4) కాగజ్‌నగర్	4045	2660	2660	వంద	లేదు
5) నిర్మల్	3353	1724	1724	వంద	లేదు
6) ఆదిలాబాద్	5011	4211	4211	వంద	పూర్తి
7) భైంసా	3200	2630	2630	వంద	పూర్తి


మందమర్రిలో మరుగుదొడ్డిని పరిశీలిస్తున్న క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధికారులు

మందమర్రి: స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు

మూడో గ్రేడ్ బల్దియా మందమర్రిలో 24 వార్డులు ఉన్నాయి. సింగరేణి పరిధిలో 8, మిగిలిన 16 వార్డులు పురపాలిక పరిధిలో ఉన్నాయి. పట్టణంలో 12,865 ఇళ్లు ఉండగా అందులో 52,381 మంది నివసిస్తున్నారు. గతేడాది ఆగస్టు నాటికి 1912 మంది మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసి లక్ష్యాన్ని చేరుకున్నారు. అంతకు ముందు నిర్మాణాలను చేపట్టలేని 42 మందికి యంగ్ ఎంటర్‌ప్రేన్యూర్ సొసైటీ, జీవనధార స్వచ్ఛంద సంస్థ సహకారంతో సిమెంట్, ఫైబర్‌ల మిశ్రమం రూపొందించిన సామగ్రి, భారరహిత గోడలు (లైట్‌వేయిట్), గమ్ సిమెంట్‌ను ఉపయోగించి పర్యావరణహిత మరుగుదొడ్డిని నిర్మించి ఇచ్చారు. ఇదే సమయంలో పట్టణంలోని ఐదుగురు గుత్తేదారులతో చర్చించి ప్రభుత్వం అందించే రూ. 12 వేలకే మరుగుదొడ్డి పూర్తిగా నిర్మించేలా వారిని ఒప్పించారు. మరుగుదొడ్డి నిర్మించుకోలేని 200 మంది నిరుపేద లబ్ధిదారులను ఎంపిక చేశారు.

బెల్లంపల్లి: ప్రత్యేక బృందాల పర్యవేక్షణ

రెండో గ్రేడ్ పురపాలిక బెల్లంపల్లిలో 34 వార్డుల్లో 14,200 గృహాలు ఉన్నాయి. అధికారులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించడంతో ప్రభుత్వం నిర్దేశించిన నాటికి లక్ష్యాన్ని చేరుకున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వ అధికారులు మొదటి విడత సర్వే నిర్వహించారు.

మంచిర్యాల: ప్రణాళికతో ముందుకు

మొదటిగ్రేడ్ బల్దియా మంచిర్యాలలో 32 వార్డుల్లో 17,500 నివాస గృహాలు ఉన్నాయి. గత డిసెంబర్ నాటికి అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. ప్రతివార్డుకు ఒక పురపాలిక ఉద్యోగిని ఇన్‌ఛార్జిగా నియమించి నిత్యం సమీక్షించారు. రంగంపేట, అండాలమ్మ కాలనీలో మరుగుదొడ్డి నిర్మించుకోలేని 80 మందిని గుర్తించారు. ఐకేపీ ద్వారా నిధులు సమీకరించి గుత్తేదారులతో నిర్మాణాలను పూర్తి చేయించారు.

కాగజ్‌నగర్: అధికారుల తడబాటు

మూడోగ్రేడ్ పురపాలిక కాగజ్‌నగర్‌లో 28 వార్డుల్లో 12,638 కుటుంబాలు ఉన్నాయి. ఇక్కడ వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి కాకుండానే అధికారులు పూర్తయినట్లు ఆగస్టులో ప్రకటించారు. లబ్ధిదారులకు ఇప్పటికీ బిల్లులు మంజూరు కాలేదు. మరికొంత మంది లబ్ధిదారులు మరుగుదొడ్లను నిర్మించుకోలేదు రూ.1.20 కోట్లు నిధులున్నా మంజూరు చేయడంతో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు.


పాలకవర్గం లేని మందమర్రి పురపాలికలో ముందుగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు నత్తనడక సాగాయి. దీంతో అప్పటి పురపాలిక కమిషనర్ గంగాధర్ ప్రత్యేక చొరవ చూపారు. పట్టణంలోని ఐకేపీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, యువకుల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించి లబ్ధిదారుల్లో చైతన్యం తీసుకువచ్చారు. 217 మంది లబ్ధిదారులు మరుగుదొడ్లను నిర్మించుకునేందుకు రూ. 32 లక్షలు రుణం ఇచ్చి ఆదర్శంగా నిలిచారు.


కాగజ్‌నగర్ 24వ వార్డుకు చెందిన సయ్యద్ హర్షద్, వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు రూ. 15 వేలు అప్పు చేశారు. ఇంత వరకు బిల్లు చెల్లించలేదు. దీంతో బిల్లుల కోసం మూడు నెలలుగా చెప్పులు అరిగేలా కార్యాలయం చుట్టు తిరుగుతున్నారు. అయినా అధికారులెవ్వరు పట్టించుకోలేదు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధం అవుతున్నారు.

నిర్మల్: ముందడుగు..

రెండోగ్రేడ్ బల్దియా నిర్మల్ పురపాలికలో 17546 ఇళ్లు ఉన్నాయి. ప్రతి ఇంట్లో మరుగుదొడ్ల నిర్మించుకోవాలంటూ విద్యార్థులు, ఐకేపీ, స్వచ్ఛంద సంస్థల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించడం సత్ఫలితాలు ఇచ్చింది. వందశాతం నిర్మాణాలు పూర్తి అయినట్లు అధికారులు ప్రకటించిన అనంతరం మరో 48 మంది దరఖాస్తు చేసుకున్నారు.

ఆదిలాబాద్: ఐకేపీ తోడ్పాటుతో పూర్తి

మొదటిగ్రేడ్ పురపాలిక ఆదిలాబాద్‌లో 25 వేల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయడంతో సకాలంలో వందశాతం నిర్మాణాలు పూర్తయ్యాయి. మరుగుదొడ్డి నిర్మించుకోలేని కొంత మంది లబ్ధిదారులకు ఐకేపీ నుంచి రూ. 50 లక్షల రుణం ఇప్పించారు. బిల్లులు వచ్చిన అనంతరం లబ్ధిదారులు అప్పుగా తీసుకున్న డబ్బులను తిరిగి చెల్లించారు.

భైంసా: తిరుగులేని ప్రశంస

మూడోగ్రేడ్ పురపాలిక భైంసాలో 9800 నివాసాలు ఉన్నాయి. గతేడాది జనవరి నాటికే వందశాతం నిర్మాణాలను పూర్తి చేయడంతో కేంద్ర ప్రభుత్వ అధికారులు సర్వే నిర్మించి ప్రశంసాపత్రానికి ఎంపిక చేశారు. ఇక్కడ ఇళ్లు చిన్నవిగా ఉండడం, స్థలం లేకపోవడంతో అధికారులు 48 చోట్ల సాముహిక మరుగుదొడ్లను నిర్మించారు. ఆరు చోట్ల సులభ్ కాంప్లెక్స్, రెండు షి మరుగుదొడ్లను నిర్మించారు.


భైంసాలో సామూహిక మరుగుదొడ్లు

చేప చిక్కాలి.. కడుపు నిండాలి



- నీరు కరవు.. బతుకు బరువు
- ఎడారిలా గోదావరి, నెమ్మదించిన ప్రాణహిత
- జీవనపోరాటంలో మత్స్యకారులు

గలగల.. పారే గోదావరి.. నీరు లేక నిర్జీవంగా మారింది. చకచకా.. పరుగులు తీసే ప్రాణహిత ప్రవాహం మందగిస్తోంది. వర్షాభావ పరిస్థితులకు చెరువులు, కుంటల్లో నీరు రోజురోజుకు అడుగంటుతోంది. జల వనరులను ఆధారంగా చేసుకొని చేపలవేటతో జీవనోపాధి సాగించే ఎంతో మంది మత్స్యకారుల కుటుంబాల బతుకు భారంగా మారుతోంది. జిల్లాకు తూర్పున ప్రాణహిత, దక్షిణాన ప్రవహించే గోదావరి నదుల్లో చేపలవేట సాగిస్తూ జీవనం గడిపే మత్స్యకారుల కుటుంబాలు ఎదుర్కొంటున్న దీనస్థితి, వారి జీవన విధానంపై ‘న్యూస్‌టుడే’ పరిశీలన కథనం.

కోటపల్లి, న్యూస్‌టుడే

రెక్కాడితే కాని డొక్కాడని నిరుపేద కుటుంబాలకు చెందినవారు వారంతా. కేవలం కులవృత్తినే జీవనాధారంగా చేసుకొని మరో ఉపాధిలేక కడుదైన్య పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. రాత్రిపూట దీపం వెలుతురులో సాగించే వేటలో నాలుగు చేపలు చిక్కితే అమ్ముకొని కుటుంబాన్ని పోషించుకునే వారి పరిస్థితి రోజురోజుకు అత్యంత దయనీయంగా మారుతోంది.. బతుకు మార్గం చూపిన గోదావరి, ప్రాణహితలు నానాటికి ఎండుముఖం పడుతుండటంతో వీటిపై ఆధారపడ్డ అనేకమంది మత్స్యకారుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

పరివాహకం కన్నీటిసంద్రం

జిల్లాలో గోదావరి పరివాహక ప్రాంతాలైన ఎర్రాయిపేట్ మొదలు బోరంపల్లి, కొల్లూర్, రాంపూర్, దేవులవాడ, లక్ష్మీపూర్, మరో వైపు ప్రాణహిత సరిహద్దు గ్రామాలైన అర్జునగుట్ట, అన్నారం, సిర్సా, జనగామ, వెంచపల్లి, సూపాక గ్రామాలతో పాటు సరిహద్దు వేమనపల్లి మండలంలోని కల్మలపేట్, గ్రామాలకు చెందిన అనేక మంది మత్స్యకారులు చేపలవేటను సాగిస్తూ తమ కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. సుమారు 500కు పైగా కుటుంబాలు రెండు నదుల ద్వారా ఏటా ఆరు నెలల పాటు చేపలవేటను సాగిస్తూ ఉపాధి పొందుతున్నారు.

- ఈసారి గోదావరి చుక్కనీరులేక వెలవెలబోతుండడంతో చేపలవేట పూర్తిగా కనుమరుగైంది.
- కేవలం మత్స్యకారుల కోసమేనన్నట్లు ఎండాకాలంలో సైతం తన ప్రవాహాన్ని కొనసాగిస్తూ మరో మూడు నెలలు పాటు ఉపాధి కల్పించే ప్రాణహిత నదిలో సైతం నీరు మందగిస్తుండటం వారిని కూలీ పనులకు వెళ్లేలా చేసింది.
- చేపలవేట నిలిచి ప్రత్యామ్నాయంగా మరో పనిలేక ఆ కుటుంబాల వారు నదుల ఒడ్డున ఉన్న వ్యవసాయక్షేత్రాల్లో కూలీపనులకు వెళ్తున్నారు.
- డిసెంబరు మొదలు మే నెల చివరి వరకు నదులనే ఆధారంగా జీవించేవారు రెండు నెలలకే తమ ఇళ్లకు తిరుగుముఖం పడుతున్నారు.


చేపలవేటలో తల్లిదండ్రులు..ఆటల సందడిలో పిల్లలు (నదీ తీరంలో చిన్నారుల ఆటలు)


చీర అడ్డం ఉంటేనే అన్నం ఉడికేది (నదీతీరంలో వంట చేస్తున్న మహిళ)


మీకు సైతం ఏర్పాట్లు (నదిలో కోడి పిల్లల కోసం ఏర్పాటుచేసిన గూళ్లు)


ప్రాణహిత నదిలో క్రమేపి తగ్గుతున్న నీటిప్రవాహం


చుక్కనీరులేక బోసిపోయి కనిపిస్తున్న గోదావరి

ఆరు నెలలు ఇంట్లో ఆరు నెలలు నదీతీరంలో


డిసెంబరు ప్రారంభమవుతుందటే చాలు ముల్లెమూటను సర్దుకొని, పిల్లపాపలను చంకనబెట్టుకొని నదుల వైపు పయనిస్తారు. తిరిగి వర్షాలు మొదలయ్యే జూన్ వరకు ఇంటి వైపు చూడరు. పురుగు పుట్ర.. చలి, ఎండకు ప్రకృతితో ఎదురీదుతూ చేపలవేటను కొనసాగిస్తారు. రాత్రి తొమ్మిదైతే చాలు గజగజ వణికే చలిలో నదిలో దిగి నీటినంతా తెలియాడితే నాలుగు చేపలు వలలో చిక్కితేనే తెల్లారి కడుపు నిండేది.

ఒకరికొకరు తోడుగా..


చేపలవేట ఆషామాషి కాదన్నది వారుపడేకష్టాన్ని ప్రత్యక్షంగా చూస్తేనే తెలిసేది. నీటి ప్రవాహం ఎదురీతకు ఒకరు.. పడవను తోలేందుకు మరొకరు. ఇలా పడవలో బయలుదేరి నదీలో వలను విసురుతారు. ఇలా ఓ అరగంటపాటు వేచిచూసి వలనుపైకి ఇగ్గుతారు. ఈ క్రమంలో చేపచిక్కితే చిక్కినట్లు లేకుంటే లేదు. ఇలా పలుమార్లు నదిలో వలలు వేయడం, పైకి ఇగ్గడంతో భుజాలు నొప్పులు పెడుతుండగా ఈ క్రమంలో వలల తీగలు చేతులకు గీరుకుపోయి ఎవరి చేతులను చూసినా గాయాతోనే కనిపిస్తాయి. చేపలవేటలో భార్య..భర్తలు తోడైతేనే ఆ రోజు గట్టేక్కేది. కుటుంబంలో ఒకరికొకరు సహకరించుకుంటూ చేపలవేటతో కుటుంబాన్ని నెట్టుకొస్తారు.

కాయకష్టం దళారులపాలు


ఆకలి, నిద్రకు దూరమై రాత్రంతా నదిలో తిరిగితే నాలుగు చేపలు చిక్కుతాయి. వాటిని అమ్ముకునేందుకు మార్కెట్ సౌకర్యం లేకపోవడం దళారులకు కలిసివస్తోంది. జాలరులకు కిలోకు రూ. 80 దక్కితే దళారులకు రూ. 250 వరకు చేతికి అందుతుంది. స్థానికంగా విక్రయించే వెసులుబాటు లేకపోవడం, రవాణా ఖర్చులకు సాహసించే పరిస్థితులు లేకపోవడంతో చివరికి రోజువారీ కూలీకూడా గిట్టుబాటు కాదని వారు చెప్పేమాటలు వినేవారికి కంటనీరు తెప్పిస్తుంది.

ప్రభుత్వం ఆదుకోవాలి


మంచర్ల పోచం, జాలరి

మా గ్రామంలోని వారంతా చేపలవేటపైనే ఆధారపడి బతుకుతున్నారు. గంటల తరబడి కష్టపడితే నాలుగు చేపలు చిక్కితే అమ్ముకొని కుటుంబాలను పోషించుకునేవాళ్లం. కరవు ఈ విధంగా వస్తుందని ఊహించలేకపోయాం. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మేము జీవించడం కష్టంగా మారింది. ప్రభుత్వం ఆదుకోవాలి.

కూలీ పనులకు వెళ్తున్నాం



బోరే గంగక్క, మత్స్యకారిణి

ప్రాణహితలో నీటి ప్రవాహం తగ్గడంతో చేపలవేట నిలిచిపోయి నాలుగు నెలల పాటు దొరికే ఉపాధి కోల్పోయాం. కేవలం చేపలవేటను సాగించే మాకు మరో పనిలేక పోవడంతో పత్తి తీసేందుకు నది ఒడ్డున ఉన్న పంటచేలలోకి కూలీపనులకు వెళ్తున్నాం. చేపలవేటతో ఇప్పుడు నాలుగు పైసలు సంపాదిస్తేనే వర్షాకాలం గడిచేది. అలాంటిది చేపల వేట నిలిచిపోవడం పస్తులుంచేలా చేస్తోంది.

గుడారాల్లోనే గడపాలి


వెంచపల్లి మొదలు అర్జునగుట్ట వరకు సుమారు 50 కిలోమీటర్ల మేర ప్రాణహిత నది పొడవునా ఆరు నెలల కాలంలో నదిలో ఎక్కడచూసినా జాలరుల గుడారాలే కనిపిస్తాయి. చిన్నపాటి కొయ్యలను ఆధారంగా చేసుకొని గుడిసే మాదిరిగా తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేసుకుంటారు. వంట చేసుకునేందుకు, స్నానాలు చేసేందుకు వేర్వేరుగా వసతులను ఏర్పరచుకొని నదీ ప్రాంతాన్ని తమ ఆవాసాలుగా మలుచుకుంటారు.

ఏటా రూ.20 వేల పెట్టుబడి తప్పదు..


చేపలవేట కుల వృత్తి అన్నమాటేగాని పెట్టుబడి పెడితేనే ఆ గౌరవం దక్కేది అన్నట్లు మారింది మత్స్యకారుల జీవితం. నదిలో నాలుగైదు కిలోమీటర్లు తిరిగేందుకు పడవల అవసరం ఎంతుంటుందో చేపలను పట్టేందుకు వలల పనిసైతం అంతే ఉంటుంది. ఒక్కో పడవకోసం రూ. 25 వేలు ఖర్చవుతుండగా వలల కోసం ఏటా మరో 20 వేల చొప్పున పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. చేపలకోసం నదిలో వలలు వేసే సమయంలో రాయి, రప్పలకు తట్టుకొని చిరగడం, తీగలు సాగడం తదితర ఇబ్బందులు ఉండనే ఉంటాయి. సంవత్సరానికి ఓ సారి వలలు మార్చడం తప్పనిసరి.

సృజనశీల.. నృత్యబాల

- మయూరాలను మరిపించేలా నృత్యం
- గిన్నీస్, తెలుగు, ఇండియన్ టాలెంట్ రికార్డుల్లో పేరు లిఖించుకున్న చిన్నారులు

మంచిర్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే

వారందరూ పది నుంచి పన్నెండేళ్లలోపు చిన్నారులే. వారు నృత్యం చేస్తూంటే కనురెప్ప వాల్చలనిపించదు. ముఖ కవళికలతో కట్టిపడేస్తారు. నాట్యంతో మంత్రముగ్ధుల్ని చేస్తారు. అంతరిస్తున్న శాస్త్రీయ నృత్యాలను వారి ప్రతిభతో వెలుగులోకి తీసుకొస్తూ మైమరపిస్తున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందుతున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థల ఎదుట తమ నృత్యాన్ని ప్రదర్శించి గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డు, తెలంగాణలో తెలుగు, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డుతో పాటు ఇండియన్ టాలెంట్ రికార్డుల్లో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఆయా ప్రతినిధుల ప్రశంసలు అందుకున్నారు. ఇందులో అంధ విద్యార్థులు ఉండటం విశేషం. కూచిపూడి నృత్యాలతో అలరిస్తూ రికార్డుల పరంపర కొసాగిస్తున్న నాట్య మయూరాల గురించి ‘న్యూస్‌టుడే’ ప్రత్యేక కథనం...


సామూహిక నృత్య ప్రదర్శనలో చిన్నారులు

మహాలక్ష్మి మనసంతా నాట్యంపైనే


మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన కల్వకోట భవాని-శ్రీరాం దంపతుల కుమార్తె మహాలక్ష్మి స్థానిక పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. 6వ ఏటా నుంచే తల్లిదండ్రుల కోరిక.. నాట్యంపై తనకున్న మక్కువతో స్థానిక ఓ శిక్షకుడి వద్ద చేరింది. రాష్ట్రస్థాయి క్లాసికల్ నృత్య పోటీల్లో మొదటిస్థానం కైవసం చేసుకుంది. 2016లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు కోసం భాషా సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సిలికానంధ్ర సంయుక్తంగా విజయవాడలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో భాగస్వాములైంది. గత డిసెంబరులో వరంగల్ జిల్లాలో భాష సాంస్కృతికశాఖ సౌజన్యంతో నిర్వహించిన నృత్యాభిషేకంలో తన ప్రదర్శన అలరించింది. తెలుగు, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్సుతో పాటు ఇండియన్ టాలెంట్ రికార్డులో తన పేరును లిఖించుకుంది.

సునాయసంగా సునయన


మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సుగుణ-శ్రీనివాస్ దంపతుల కుమార్తె సునయన నృత్యాలను సునాయసంగా నేర్చేసుకుంటుంది. స్థానిక పాఠశాలలో ఏడో తరగతి చదువుతోంది శాస్త్రీయ నృత్యాలపై మక్కువతో గతేడాది నుంచి శిక్షణ తీసుకోవడం ప్రారంభించింది. కూచిపూడిలోని అన్ని భంగిమలు అవలీలగా వేస్తూ ఆకట్టుకుంటుంది. పలు సంస్థల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన నృత్య పోటీల్లో ప్రశంసలు అందుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి సన్నిధి పుట్టపర్తిలో ఇచ్చిన ప్రదర్శనతో ఆస్వామి ఆశీస్సులు తీసుకుంది. ఇటీవల వరంగల్ జిల్లాలో జరిగిన ఓరుగల్లు నృత్యోత్సవంలో పాల్గొని ఆకట్టుకుంది. రికార్డు కోసం ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన తన పేరును సుస్థిరం చేసుకుంది.

ప్రతిభకు అడ్డురాని అంధత్వం..


చెన్నూర్ మండలం నర్సక్కపేట గ్రామానికి చెందిన అంజలి, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడికి చెందిన దీపకలు పుట్టుకతోనే అంధులు ఇది చూపుకే గానీ ప్రతిభకు అడ్డురాదని నిరూపిస్తున్నారు. స్థానిక సాయి అంధుల పాఠశాలలో తొమ్మిది, ఏడో తరగతి చదువుతున్న వీరు వివిధ రంగాల్లో రాణిస్తూ అబ్బురపరుస్తున్నారు. తమ గురువు సహాయంతో విద్యలో రాణిస్తూనే యోగా, జానపద, శాస్త్రీయ నృత్యాల్లో సత్తాచాటుతున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఈ చిన్నారులు తమ స్వరకంఠంతో గీతాలు ఆలపిస్తూ ఆశ్చర్యపరుస్తున్నారు. అంధురాలైనా ఇటీవల జరిగిన ఓరుగల్లు నృత్యోత్సవంలో పాల్గొని ప్రతిభతో ఆహుతులను అలరించారు. తమ నృత్యంతో ఔరా అనిపించారు. జిల్లాలో వివిధ వేదికలపై ప్రదర్శనలతో ఆకట్టుకున్న అంజలి, దీపికలు తెలుగు, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్సుతో పాటు ఇండియన్ టాలెంట్ రికార్డులో పేరు నమోదు చేసుకుని సత్తాచాటుతున్నారు. కళారంగంలో రాణిస్తూనే ఒకరు ఉపాధ్యాయురాలిగా, మరొకరు ఇంజినీర్‌గా స్థిరపడాలని, ఆదిశగా కృషి చేస్తామని ఆత్మవిశ్వాసంతో చెబుతున్నారు.


మొదటి ప్రయత్నంలోనే చర్విత చరిత్ర


ప్రభుత్వ ఉపాధ్యాయుడు అమరేందర్‌రెడ్డి-రజిత దంపతుల కూతురు చర్విత మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో 5వ తరగతి చదువుతోంది. చిన్ననాటి నుంచే నృత్యాలంటే చాలా ఇష్టపడేది. టీవీలో చూస్తూ నృత్యం నేర్చుకునేది. అలా శిక్షణ పొందుతూ. . పలు వేదికల్లో, పాఠశాలల్లో ప్రదర్శన ఇచ్చేది. తన కూతురు నృత్యంపై చూపిస్తున్న ఆసక్తిని చూసి గత ఏడాది జులైలో స్థానిక శిక్షకుడి వద్ద శిక్షణ ఇప్పించారు. నృత్యంపై ఇష్టంతో ఐదు నెలల్లోనే పట్టు సాధించింది. మొట్టమొదటిసారిగా ఇతర జిల్లాకు వెళ్లి ప్రదర్శన ఇవ్వడంతో పాటు రాష్ట్ర, జాతీయస్థాయి సంస్థలో చోటు సంపాదించుకుంది. చర్విత ప్రతిభ చూసి సంస్థ ప్రతినిధులు అభినందించారు.

అరుణసరయుకు అడ్డేలేదు..


ఓవైపు చదువులో ప్రథమస్థానం సాధిస్తూనే మరో వైపు తనకిష్టమైన నృత్యలో రాణిస్తోంది అరుణసరయు. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన విశాలి-ఏవీ రావు దంపతుల కూతురైన సరయు స్థానిక పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. ఏడాది నుంచి శాస్త్రీయ నృత్యంపై మక్కువతో శిక్షణ తీసుకొంటుంది. పాఠశాలల్లో ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాల్లో తన ప్రదర్శనతో ఆకట్టుకుంటూ అలరిస్తోంది. చందమామ లాంటి ముఖంతో ఆకట్టుకునే విధంగా నాట్యం చేస్తూ అలరిస్తోంది తొలిసారిగా ఇతర జిల్లాలో ప్రదర్శన ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచింది. కోదండరాముడి గీతాలకు నృత్యాభిషేకం చేసి ఆహుతులను, గుర్తింపు పొందిన పలు సంస్థల ప్రతినిధులతో ప్రశంసలు అందుకుంది. అతిథుల చేతులమీదుగా సన్మానంతో పాటు జ్ఞాపికలను అందుకుంది.

విద్యాకోవెలలో.. చదువుల తల్లులు..!





విద్యార్థుల చదువు, వ్యక్తిత్వ వికాసానికి తోడ్పాటు ★ ఆదర్శంగా నిలుస్తున్న మహిళా ఉపాధ్యాయులు ★ నేడు సావిత్రిబాయి పూలే జయంతి

కుంటాల, న్యూస్‌టుడే:

పిల్లలకు చదువు చెప్పడమే కాదు.. చెప్పిన విషయం విద్యార్థులకు ఎంతగా ఉపయోగపడుతుందన్నదే ముఖ్యం. విధి నిర్వహణలో అంకిత భావం.. బోధన పట్ల శ్రద్ధ కనబరుస్తూ విద్యార్థులకు చెప్పిన పాఠం.. భవిష్యత్తులో అది వారికి ఉపయోగపడేటట్లు చేయడం ఉపాధ్యాయుల బాధ్యత. దీన్ని ఆచరణలో పెడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు కొందరు మహిళ ఉపాధ్యాయులు. బుధవారం దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు వినూత్న పద్ధతుల్లో పాఠాలు బోధిస్తూ వారి అభివృద్ధికి దోహదపడుతున్న పలువురు ఉపాధ్యాయుల గురించి 'న్యూస్‌టుడే' కథనం..

విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పాటు..!

కుంటాల మండలంలోని పెంచికల్‌పాడ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమారాణి బోధనలో వినూత్న పద్ధతులను అవలంభిస్తున్నారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం దిశగా అడుగులు వేయాలనే ఉద్దేశంతో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. గతంలో అంతగా అవకాశాలు లేని సమయంలో గొప్ప మేథావులు ఎలా అయ్యారు. ప్రస్తుతం ఉన్న అవకాశాలను వినియోగించుకుని వారిలా తయారుకావడం ఎలా.. వంటి స్ఫూర్తిదాయక అంశాలను వివరిస్తున్నారు. పత్రికల్లో వచ్చిన వ్యాసాలను చార్టుల్లో అతికించి విద్యార్థులకు ప్రాజెక్టులు తయారు చేయిస్తుంటారు. సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారు. రేడియోలో మూఢనమ్మకాలు, పుస్తక పఠనం, వృద్ధుల పట్ల సమాజ బాధ్యత, పర్యావరణ పరిరక్షణ, ఓటు హక్కు నమోదు, వినియోగం, మానవీయ విలువలు పెంపొందిచడం లాంటి కార్యక్రమాలపై పాటలు, కవితలు రూపంలో అవగాహన కల్పిస్తున్నారు.



విద్యార్థులకు వినూత్న పద్ధతుల్లో బోధిస్తున్న ఉపాధ్యాయురాలు ఉమారాణి

స్ఫూర్తిదాయకం..!

విద్యార్థులకు ప్రేమగా.. ఆప్యాయంగా పలకరిస్తూ మంచి మాటలతో ఆకట్టుకుంటూ గుజరాతీ 'సరస్వతి' చేస్తున్న బోధనకు చిన్నారులు ఆకర్శితుల వుతున్నారు. పిల్లకు అర్థమయ్యే రీతిలో బోధన చేయడం, పాఠాలను నిత్య జీవితానికి అన్వయించడం ఆమె ప్రత్యేకత. చెప్పడం కంటే ప్రత్యక్షంగా చూపించడం వల్ల బాగా గుర్తుంటుందని పదుల సంఖ్యలో బోధననోపకరణాలను విద్యార్థుల చెంతన కూర్చుండి స్వయంగా వారితో తయారు చేయిస్తారు. మండలంలోని విఠాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్నారు. విధినిర్వహణలో సమయపాలన, వినూత్న బోధనతో గ్రామస్థుల ప్రశంసలు అందుకున్నారు. సాంస్కృతిక, కళా రంగాల్లోనూ దిట్ట. పాఠశాల తరగతి గదులను వివిధ చిత్రాలతో అందంగా విద్యార్థులను ఆకట్టుకునేలా తయారు చేశారు.



మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తున్న ఉపాధ్యాయురాలు సరస్వతి

గిరిబాలల్లో అక్షరకాంక్ష రగిలించారు..!

గమ్మాపూర్ తండా ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న సబీనా బేగం బోధనలో అంకితభావం కనబరుస్తున్నారు. అక్కడి పాఠశాలలో ఎక్కువగా గిరిజన విద్యార్థులే ఉన్నారు. వారి మాతృభాష వేరు కాబట్టి తెలుగు మాట్లాడటం కష్టంగా ఉంటుంది. వీరికి మొదట తెలుగు మాట్లాడటం నేర్పించాలని భావించిన ఈ ఉపాధ్యాయురాలు అందుకు ప్రత్యేక పంథాను అనుసరించారు. ఒకటో తరగతి విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకుంటూ వారితో కలివిడిగా ఉంటూ తెలుగు అక్షరాలు నేర్పించారు. ఇందుకు చాలా కష్టమైనప్పటికీ.. ప్రత్యేక శ్రద్ధతో పట్టువదలకుండా తెలుగు నేర్పించడంలో సఫలీకృతులయ్యారు. విధి నిర్వహణలోనూ అంతే శ్రద్ధ కనబరుస్తున్నారు. రోజూ ఉదయం ప్రార్థన సమయానికి హాజరుకావడంతోపాటు పిల్లలకు వినూత్న పద్ధతుల్లో పాఠాలు బోధిస్తూ వారి అభివృద్ధికి దోహదపడుతున్నారు.



విద్యార్థులతో ప్రార్థన చేయిస్తున్న సబీనా బేగం

తెలుగు తియ్యదనం..!

కల్లూర్ కస్తూర్బా పాఠశాలలో పని చేస్తున్న తెలుగు ఉపాధ్యాయురాలు అరుణ విద్యార్థులకు తెలుగు తియ్యదనాన్ని పంచుతున్నారు. విద్యార్థులకు మాతృభాష తెలుగును అవలీలగా చదివేలా తయారు చేస్తున్నారు. బోధనోపకరణాలతో బోధనకు అధిక ప్రాధాన్యతమిస్తున్నారు. విద్యార్థులతో మమేకం కావడానికి ఆమె ఎంతో కృషి చేస్తారు. చిత్రాన్ని చూపించి కథ చెప్పించడం, శుద్ధలేఖనం, రోజువారీ పుస్తక పఠనంతో విద్యార్థులు చక్కగా రాణించేలా కృషి చేస్తున్నారు. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, విజ్ఞాన బోధన చేస్తూ ప్రశంసలందుకుంటున్నారు. ప్రపంచ తెలుగుమహాసభలను పురస్కరించుకుని విద్యార్థులకు అనేక అంశాల్లో పోటీలు నిర్వహించి వారిలో స్ఫూర్తిని నింపారు. మాతృభాషపై మరింత పట్టుసాధించేలా తర్ఫీదు ఇచ్చారు.



విద్యార్థులకు మాతృభాషపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు అరుణ

ఎలక్ట్రీషియన్, పెయింటర్‌లకు నైపుణ్యశిక్షణ

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ఎలక్ట్రీషియన్, పెయింటర్‌లకు తెలంగాణ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్, భవన నిర్మాణ కార్మిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 15 రోజుల ఉచిత నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు న్యాక్ సహాయ సంచాలకుడు రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికశాఖ నుంచి జారీచేసిన కార్మిక గుర్తింపు కార్డు ఉండి 18 నుంచి 45 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని వివరించారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతితో పాటు ప్రభుత్వ పరంగా రోజుకు రూ.300 చొప్పున ఉపకార వేతనం అందించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు పట్టణంలోని కుమ్రంభీం కూడలిలో న్యాక్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. చరవాణి నంబర్లు 98665-65156, 91545-48063లలోనూ సంప్రదించవచ్చని వివరించారు.

బాడీబిల్డర్ విజేతకు మంత్రి సన్మానం

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: బెల్లంపల్లిలో ఇటీవల జరిగిన బాడీ బిల్డర్స్ పోటీలో వరుసగా మూడోసారి జిల్లాస్థాయి బహుమతి సాధించిన ఆదిలాబాద్ పట్టణం ఖానాపూర్ కాలనీకి చెందిన ఎజాజ్(25)ను మంత్రి జోగురామన్న సన్మానించారు. ఖానాపూర్ కాలనీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో తెరాస నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు లంకా రాఘవులు

ఎదులాపురం: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని, టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో సమస్యలకు పరిష్కార మార్గాలు సూచించాలని, దీనికి కార్యకర్తలు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు లంకా రాఘవులు పిలుపునిచ్చారు. స్థానిక రణదీవేనగర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ఫోరం సమావేశంలో ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికి సభ్యులంతా జనవరి నెలంతా పర్యటనలు చేస్తూ, కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం రణదీవేనగర్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ ఛైర్మన్‌గా ఆర్.స్వామి, కన్వీనర్‌గా రహానాబేగం, కో కన్వీనర్లుగా ఆర్‌కే ప్రభాకర్, కెస్‌కే అహ్మద్, జి.నగేష్, శకుంతల, ఆరీఫా, గంగాధర్, సభ్యులుగా దీపక్, ఎల్.మారుతి, ఎం.ప్రవీణ్, ఎం.ధర్మన్న ఎన్నికయ్యారు. కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఆర్.సురేందర్, జిల్లా కోకన్వీనర్ అన్నమోల్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

గోపాలకృష్ణ మఠం పీఠాధిపతి యోగానంద సరస్వతి

తలమడుగు, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని గోపాలకృష్ణమఠం పీఠాధిపతి యోగానంద సరస్వతీ అన్నారు. మండలంలోని కొండపై ఉన్న శ్రీసద్గురు సచ్చిదానంద నారాయణబాబా ఆలయ 22 అఖండ హరినామ మహాయజ్ఞం కార్యక్రమానికి మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆధ్యాత్మిక మార్గమే శాంతి సౌభాగ్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. సృష్టిలో భగవంతుడి కోసం అన్వేషించాల్సిన అవసరం లేదని దేవుడు మన ఆత్మలోనే దాగి ఉన్నారని చెప్పారు. ప్రతి మానవుడు నిత్య జీవితంలో దైనందిన సామాజిక కార్యక్రమాలు చేస్తూ తన గురించి తానే తెలుసుకోవాలని సూచించారు. ఆలయ నిర్వాహకులు ఐకమత్యంతో ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అంతకు ముందు వృద్ధులకు ఆలయ కమిటీ తరపున దుస్తులను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామ పెద్ద కిషన్‌జాదవ్ మాట్లాడుతూ మానవుడు ఆధ్యాత్మిక మానవత విలువలు మరిచి పాశ్చాత్య పోకడలకు అలవాటు పడి మానవజన్మకు మాయని మచ్చగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరూ సామాన్యంగా జీవిస్తూనే ఉన్నతంగా ఆలోచించాలన్నారు. అంతకు ముందు గ్రామస్థులు యోగానంద సరస్వతీని భాజాభజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో మొక్కులు తీర్చుకుని ప్రత్యేక పూజలు చేశారు.



యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

భక్తి పారవశ్యంతో పులకించిన తండా

మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతానికి అనుకొని ఉన్న పల్సి(బి)తాండ గ్రామం గురువారం భక్తిపారవశ్యంతో పులకించింది. మూడు రోజులుగా ఆలయంలో జరిగిన యజ్ఞ కార్యక్రమాలు ముగిశాయి. మొక్కులు తీర్చుకునేందుకు జిల్లాలోని నలుమూలల నుంచి భక్తులు వందల సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి ఉపవాసాలు ఉంటూ సామూహిక యజ్ఞం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణాల మధ్య ఆలయం కిటకిటలాడింది. నారాయణబాబా నామస్మరణలతో గ్రామం మార్మోగింది. భక్తుల సౌకర్యార్థం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి జనబాయి, మనీరామ్, ఆలయ నిర్వాహకులు వినోద్, కిష్టన్న, అడేల్లు, కృష్ణ, సాగర్, ఎం.సురేశ్, దేవిదాస్, అశోక్, భూమన్న, పోచన్న తదితరులు పాల్గొన్నారు.



పల్సి(బి)తాండలో మాట్లాడుతున్న యోగానంద సరస్వతీ

తుంపర్ల సేద్యం పరికరాల పంపిణీలో అక్రమాలు

బోథ్, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాయితీపై రైతులకు అందజేస్తున్న తుంపర్ల సేద్యం పరికరాల పంపిణీలో అసలైన రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇందులో అక్రమాలు చోటుచేసుకున్నాయని కౌఠ'బి', కన్గుట్ట గ్రామాల రైతులు ఆరోపించారు. తుంపర్ల సేద్యం పరికరాల కోసం డీడీలు కట్టిన రైతులు మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఉద్యానవనశాఖ అధికారులు వారికి అనుకువగా ఉన్న రైతులకు మాత్రమే పరికరాలు పంపిణీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పరికరాలు పొందిన రైతులకంటే ముందే తాము డీడీలు అందజేశామన్నారు. అధికారులు బీడు భూములు ఉన్న వారకి, వ్యవసాయం చేయని వారికి తుంపర్ల సేద్యం పరికరాలను అందజేస్తున్నారని, అర్హులైన రైతులకు పరికరాలు అందజేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు మునిగెల శ్రీహరి, తోట అనిల్, జైపాల్‌రెడ్డి, ఏ.రమేష్, ఎన్.రమేష్, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతు కౌఠ'బి', కన్గుట్ట రైతులు

సత్ప్రవర్తన.. సమాజహితం



'సేవ' కార్యాలయం

- మద్యం తాగినా, మహిళలను వేధించినా అప్పుకి అనర్హులే
- వడ్డీ విముక్తులైన 900 మంది చిరువ్యాపారులు
- ఆదర్శంగా నిలుస్తున్న మ్యాక్స్ సేవ

ఎదులాపురం, న్యూస్‌టుడే

మంచి సమాజ నిర్మాణం చేయటమే లక్ష్యంగా ఏర్పడ్డ ఆ సంస్థ సత్ప్రవర్తన కలిగిన వారితో మాత్రమే పొదుపు చేయిస్తోంది. అటువంటి వారికి వ్యాపారాభివృద్ధికి రుణాలను అందజేస్తోంది. ఏడాదిన్నర క్రితం జిల్లా కేంద్రంలో ఉన్నతాశయాలతో మ్యాక్స్ సేవ ఏర్పడ్డదే 'మ్యూచ్‌వల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ'లో పొదుపు చేసుకోవాలన్నా.. వ్యాపార రుణాలు తీసుకోవాలన్నా కూడా మద్యం తాగని వారై ఉండి, మహిళలను వేధించకుండా ఉండే వారై ఉండాలి. సమాజాన్ని సచ్ఛీలత వైపు తీసుకెళుతూ, వడ్డీ మహమ్మారి బారిన పడి చితికిపోతున్న చిరువ్యాపారులకు చిన్న మొత్తాలను రుణాలుగా అందించి వారి వ్యాపారాభివృద్ధికి తోడ్పాటు అందిస్తోంది. పలువురికీ ఆదర్శంగా నిలుస్తున్న సంస్థ పనితీరుపై 'న్యూస్‌టుడే' కథనం.

చిరువ్యాపారులను వడ్డీ మహమ్మారి నుంచి విముక్తి కల్పించి వారి వ్యాపారాభివృద్ధికి చేదోడు వాదోడుగా కృషి చేయటానికి రాష్ట్రంలో ఇలాంటి సంస్థలు ఎనిమిది ఉన్నాయి. మెదక్ జిల్లాలో మూడు, హైదరాబాద్‌లో రెండు, రంగారెడ్డి, నిజామాబాద్‌లో ఒక్కొక్కటి చొప్పున ఉండగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని ఆదిలాబాద్, కాగజ్‌నగర్‌లలో ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. త్వరలో నిర్మల్, భైంసా, ఇచ్చోడలో కూడా ఏర్పాటు చేయడానికి చర్యలు ప్రారంభించారు.

వ్యాపారులకు వడ్డీ విముక్తి

బ్యాంకులన్నీ కూడా లాభాపేక్షతో ధనవంతులకు మాత్రమే ఉపయోకరంగా ఉంటున్నాయి. చిరువ్యాపారులు బ్యాంకుకు వెళితే అధికారులు సవాలక్ష నిబంధనలు చెబుతూ, పలు రకాల ధ్రువపత్రాలు సమర్పించాలని సూచిస్తుంటారు. దీంతో వీటిని పూరించలేక చిరువ్యాపారులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. జరిగే అరకొర వ్యాపారంలో వచ్చే లాభాలన్నీ కూడా వీరు వడ్డీలకు చెల్లించటానికే సరిపోయి దుర్భర జీవితాలను గడుపుతున్నారు. ఈ దశలో ఈ సంఘం అటువంటి వారికి వడ్డీ లేని రుణాలను అందించడానికి ముందుకొచ్చి సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో రుణం తీసుకున్నా, పొదుపు చేసుకున్నా కూడా ఎలాంటి వడ్డీ ఉండదు. కానీ కార్యాలయం నిర్వహణకు ఆరు నెలలకొకసారి నామమాత్రపు రుసుమును రుణాలు పొందిన వారి నుంచి తీసుకుంటారు. ఇప్పటివరకు ఈ సంస్థ నుంచి దాదాపు 900 మంది చిరు వ్యాపారులు రుణాలు పొంది లబ్ధి పొందుతున్నారు.

రుణాల పంపిణీ ఇలా...

★ వ్యాపారులైన సభ్యులకు వారి వ్యాపారాభివృద్ధి కోసం రూ.50 వేల వరకు అప్పు అందజేస్తారు. దీనికి ఎటువంటి వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదు. విడతల వారీగా లేదా రోజు వారీగా అప్పు చెల్లించాల్సి ఉంటుంది. అప్పు మొత్తం తీర్చాక సేవా రుసుముగా రూ.400 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.

★ కాస్ట్ రుణాలు ఇస్తారు. దీన్ని ఆదాయం పొందే అప్పుగా పేర్కొంటారు. సంఘ సభ్యులకు ఇంటి అవసరాలకు ఉపయోగపడే వస్తువులను కొనుగోలు చేసుకోవడానికి దీన్ని అందిస్తారు. వస్తు విలువను బట్టి 25 శాతం ముందుగా చెల్లిస్తే మిగతా మొత్తం సులభ వాయిదాల్లో చెల్లించే విధంగా రుణాన్ని అందజేస్తారు. సంఘ సమావేశంలో నిర్ణయించిన మేరకు రుణం తీసుకున్న సభ్యుడు లాభ శాతాన్ని సంఘానికి జమ చేయాల్సి ఉంటుంది.

సభ్యత్వం, రుణానికి ఇవీ అర్హతలు

★ మత్తు పదార్థాలు సేవించని వారై ఉండాలి
★ మహిళలను వేధించకుండా గౌరవించాలి
★ తమ పిల్లలను విధిగా బడికి పంపించి చదువు చెప్పించాలి
★ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడానికి ప్రాధాన్యమివ్వాలి
★ వృద్ధ తల్లిదండ్రులు, భార్యను కూడా ప్రేమగా చూసుకునే వారై ఉండాలి

పూర్తి స్థాయిలో విచారణ చేస్తారు

సంఘంలో సభ్యత్వం తీసుకోవడానికి వచ్చిన వారి గురించి మొదట స్థానికంగా పూర్తి స్థాయిలో విచారణ చేయిస్తారు. దురలవాట్లు ఉంటే, అకారణంగా తగాదాలు పెట్టుకునే వారికి ఇందులో సభ్యత్వం ఇవ్వరు. సభ్యత్వం ఉన్న వారికే రుణం పొందే వీలుంటుంది. సంఘంలో సభ్యులుగా చేరిన వారంతా కూడా భాగస్వాములుగానే పరిగణిస్తారు. రుణం అవసరమైన వారు సభ్యత్వం తీసుకొని కొన్ని రోజుల పాటు సక్రమంగా పొదుపు చేసిన అనంతరం అతడికి అవసరమైన రుణాన్ని ఎలాంటి జామీను లేకుండా అందజేస్తారు.

ఉమ్రా ఖాతా

ముస్లింలకు అత్యంత ప్రాధాన్యమైంది హజ్ యాత్ర. నిర్ణిత సమయంలో దీన్ని చేస్తే హజ్‌గా పేర్కొంటారు. మిగతా సమయాల్లో తమ వీలును బట్టి చేస్తే మాత్రం ఉమ్రాగా వ్యవహరిస్తారు. జీవితంలో ఒక్కసారైనా ఈ యాత్ర చేయాలనేది ప్రతి ముస్లిం సోదరుడి లక్ష్యం. ఈ యాత్ర చేయడానికి ఏకకాలంలో పెద్ద మొత్తం చెల్లించే స్థోమత లేని వారికి ఈ సంఘం ఉమ్రా ఖాతా ప్రారంభించింది. ఇందులో రోజూ రూ.200 చొప్పున, లేదా నెలకి రూ.5 వేల చొప్పున పొదుపు చేసుకుంటే సంఘం వారే ఆ డబ్బులతో విమాన టికెట్లు, యాత్ర సందర్భంగా వసతి సౌకర్యం తదితరాలను కల్పించి ఇస్తారు. ప్రస్తుతం నెల రోజుల క్రితమే ఈ ఖాతాను ప్రారంభించారు. కేవలం ఇద్దరు సభ్యులు మాత్రమే చేరారు.

ఈ సంస్థలో నాలుగు రకాల ఖాతాలు కొనసాగిస్తున్నారు. ఆ వివరాలు ఇవీ...

ఖాతా పేరు	సభ్యులు	పొదుపులు రూ.లక్షల్లో
పొదుపు ఖాతా	400	150.00
దినసరి పొదుపు ఖాతా	550	3.00
టర్మ్ ఖాతా	80	4.00
ఉమ్రా ఖాతా	02	0.12



లబ్ధిదారుల వివరాలు రాసుకుంటున్న సేవ కార్యాలయ సిబ్బంది

వడ్డీ బాధ తప్పింది



ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి షేక్ యాసీన్ స్థానిక భుక్తాపూర్‌లో రెక్సిన్ వర్క్ చేస్తారు. పెట్టుబడి లేక ఇబ్బందుల పాలయ్యేవారు. సంఘం ఏర్పడినప్పటి నుంచి ఇందులో పొదుపు చేయటంతో పాటు పెట్టుబడి కోసం రుణం తీసుకుంటున్నారు. ఇప్పటి రకు రెండు మార్లు రుణం తీసుకున్నారు. సంఘం నుంచి రుణం తీసుకోవటం వల్ల పెట్టుబడికి ఇబ్బంది లేకుండా ఉందని, వడ్డీ బాధ తప్పిందని పేర్కొంటున్నారు.

సమాజహితం కోసమే సంఘం ఏర్పాటు

- ఆసిఫ్‌ఖాన్, సేవ కార్యాలయం నిర్వాహకుడు



సమాజంలో సత్ప్రవర్తన పెంచటంతో అభివృద్ధి సాధ్యం అవుతుందని భావించి సంఘాన్ని ఏర్పాటు చేశాం. అంతే కాక వడ్డీ బాధ నుంచి వ్యాపారులకు విముక్తి కలిగించడానికి ఇది ఎంతో ఉపకరిస్తోంది. ఇందులో సభ్యులుగా చేరే వారి పట్ల కచ్చితంగా పూర్తి స్థాయిలో విచారణ జరిపి సచ్ఛీలురుగా ఉంటేనే చేర్చుకుంటాం. మద్యం తాగే వారిని, మహిళలను వేధించే వారికి అసలు సభ్యత్వం కల్పించం.

ఎన్ఎంసీ బిల్లు వద్దే వద్దు

- వైద్యులు, మెడికోల నిరసన

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ)బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలన్న కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మంగళవార ఆదిలాబాద్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు, మెడికోలు నిరసనబాట పట్టారు. ఇందులో భాగంగా రిమ్స్ కళాశాల నుంచి ఆదిలాబాద్ పాలనాప్రాంగణం వరకు ర్యాలీగా తరలివచ్చారు. ప్రధాన ద్వారం ఎదుట నిల్చొని ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఐఎంఏ అధ్యక్ష,కార్యదర్శులు డా. ప్రకాష్, మనోహర్‌లు మాట్లాడుతూ కేంద్ర నిర్ణయంతో అలోపతి వైద్యానికి ప్రాధాన్యత తగ్గించినట్లవుతుందని పేర్కొన్నారు. హోమియో, ఆయుష్, వెటర్నరీ విభాగం వారిని అలోపతి విభాగంతో సమానంగా పరిగణించడం సరికాదని అభిప్రాయపడ్డారు. మూడేళ్లలో ఆయా కోర్సులు పూర్తయితే.. ఎంబీబీఎస్ కోర్సు పూర్తికి ఐదేళ్లు పడుతుందని వాపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆదిలాబాద్ పాలనాధికారిణి దివ్యను కలసి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఐఎంఏ సభ్యులు డా.రమా, అరుణ, అనిల్, మహాబలేశ్వర్, దత్తు, సత్యనారాయణ తదితరులు పాల్గన్నారు.



పాలనాప్రాంగణం ఎదుట ధర్నా చేస్తున్న వైద్యులు, మెడికోలు

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- ఎస్ఎస్ఏ సెక్టోరల్ అధికారి ప్రచారం
- ఉచితంగా సంచుల పంపిణీ

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: ప్లాస్టిక్‌ను నిషేధించాలని ప్రచారం చేయడమే కాకుండా.. అందుకు పాటు పడాలని ఉచితంగా సంచులు పంపిణీ చేస్తూ వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు ఎస్ఎస్ఏ సెక్టోరల్ అధికారి కందుల గజేందర్. గత కొన్నేళ్లుగా రైతుబజార్‌తో పాటు కిరాణా, ఇతర సామగ్రి కొనుగోలు చేసేటపుడు సరకులను ప్లాస్టిక్ కవర్‌లలో కాకుండా బట్ట సంచుల్లో తీసుకెళ్లడం అలవాటుగా మార్చుకున్నారు. ఇదే విషయాన్ని తాను వెళ్లిన చోట విద్యార్థులకు, ప్రజలకు వివరిస్తూ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్నారు. ఇందుకుభిన్నంగా మంగళవారం ఆయన 50 సంచులను కొని తొలుత తాను విధులు నిర్వర్తించే విద్యాశాఖ కార్యాలయంలో, ఆతర్వాత పాలనాధికారిణి క్యాంపు కార్యాలయంలోని ఉద్యోగులకు వాటిని పంపిణీచేశారు. అదేవిధంగా తన మిత్రులను కలసి సంచులను అందజేసి ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారు.



పాలనాప్రాంగణ క్యాంపు కార్యాలయంలో సంచులు అందజేస్తున్న ఎస్ఎస్ఏ సెక్టోరల్ అధికారి గజేందర్

BANK EXAMS
GENERAL AWARENESS

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
 1) Prompt Corrective Action
 2) Punitive Corrective Action
 3) Punish Corrective Action
 4) Punctual Corrective Action
 5) Preference Coercive Action
2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
 1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
 2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
 3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
 4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
 5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets
3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
 1) Rajanish Kumar
 2) Usha Ananthasubramanian
 3) Aditya Puri 4) M.K.Sharma
 5) Dinabandhu Mohapatra
4. The Non-Executive Chairman of Bank of India is ....
 1) Ravi Venkatesan 2) Ashwani Kumar
 3) T.C. Venkat Subramanian
 4) T C A Ranganathan 5) G. Padmanabhan
5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
 1) IDBI 2) UCO bank
 3) State Bank of India 4) Dena Bank
 5) Central Bank of India
6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
 1) Chairman , SEBI
 2) Chairman,Economic Advisory Council to the Prime Minister
 3) Finance Secretary
 4) Deputy Governor, RBI
 5) Union Minister of State for Finance
7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
 1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
 3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
 5) Rs 10.50 lakh crore
8. HDFC Bank's Artificial Intelligence (AI)-based chatbot is ....
 1) Inka 2) Laxmi100 3) Eva
 4) Trail 5) GoogBot
9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
 1) India Post Payment Bank
 2) Vodafone M-Pesa 3) FINO PayTech
 4) Airtel Payments Bank
 5) Paytm Payment Bank
10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....

★ Bank of Maduhra Limited merged with .... A: 2
 1) HDFC bank 2) ICICI
 3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which bank merged with Oriental Bank of Commerce in 2004? A: 3
 1) Bank of Calcutta 2) Bank of Rajasthan
 3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
 5) Bank of Maharashtra

ప్రతిభ

Present CEO of NCDEX is ...?

 1) Leather Sector
 2) Information Technology
 3) Textile Sector 4) Jute Industry
 5) Coal Sector
11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
 1) Finance Minister 2) Governor, RBI
 3) Prime minister of India
 4) Minister of State for Finance
 5) Minister of Corporate Affairs
12. SEBI raised the investment limit for FPIs in central government securities. The term FPI stands for ....
 1) First Portfolio Investors
 2) Front Portfolio Investors
 3) Foreign Position Investors
 4) Foreign Portfolio Investors
 5) Folio Portfolio Investors
13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
 1) Skills Suggestion for Industrial Value Enhancement
 2) Skills Strengthening for Industrial Vote Enhancement
 3) Skills Strengthening for Industrial Value Enhancement
 4) Skills Strengthening for Initiation Value Enhancement
 5) Skills Store for Industrial Value Enhancement
14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
 1) Karnataka Bank
 2) Kotak Mahindra Bank
 3) AU Small Finance Bank
 4) Bank of Baroda
 5) Equitas Small Finance Bank
15. RBI imposed a penalty of Rs 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
 1) SBI 2) Union Bank of India
 3) Syndicate Bank 4) Bank of India
 5) Kotak Mahindra Bank
16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
 1) UBER 2) Paytm 3) Quikr
 4) OLA 5) Amazon
17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
 1) Financial Resolution and Deposit Insurance Bill
 2) Financial Revolution and Deposit Insurance Bill
 3) Financial Resolution and Deposit Investigation Bill
 4) Fund Resolution and Deposit Insurance Bill
 5) Financial Reduction and Deposit Insurance Bill
18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?



Writer:
Veeraswamy. A
Subject Expert

 1) Uttar Pradesh 2) Madhya Pradesh
 3) Bihar 4) Arunachal Pradesh 5) Goa
19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
 1) Minimum Slow Price
 2) Model Support Price
 3) Minimum Standard Price
 4) Minimum Support Price
 5) Maximum Support Price
20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
 1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
 4) $1 billion 5) $1 million
21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
 1) Rajiv Dhar 2) Srinivas Jain
 3) Subramanayam Amara 4) Sujoy Bose
 5) Saurabh Jain
22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
 1) Janet Yellen 2) Jim-Yong-Kim
 3) Christine Lagarde 4) Suma Chakrabarti
 5) Werner Hoyer
23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
 1) March 1, 2018 2) January 31, 2018
 3) December 31, 2018 4) April 30, 2018
 5) March 31, 2018
24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
 1) HDFC Securities
 2) Kotak Mahindra Securities
 3) Axis Securities 4) ICICI Securities
 5) SBI Securities
25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
 1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012
26. Where is the headquarters of NCDEX?
 1) Delhi 2) Pune 3) Mumbai
 4) Kolkata 5) Hyderabad
27. Present CEO of NCDEX is ....
 1) Samir Shah 2) Sujay Bose
 3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
 5) Arun Jaitley
28. Punch line of NCDEX is ....
 1) Pragati Ka Solid Exchange
 2) Experience The New
 3) The edge is Efficiency
 4) Stock of the Nation
 5) Reap The Opportunity
29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
 1) HDFC bank 2) ICICI bank
 3) United bank of India 4) Yes bank
 5) Bank of Baroda
30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
 1) AIIB 2) ADB 3) IMF
 4) NDB 5) US Federal Bank
31. Union Government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
 1) Arun Jaitley 2) Urjith Patel
 3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
 5) Rajiv Shukla
32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
 1) Y.V.Reddy 2) Raja Challiah
 3) M. Narasimham 4) Bimal Jalan
 5) Manmohan Singh
33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
 1) Chidambaram 2) Rangarajan
 3) Usha Thorat 4) P.J.Nayak
 5) Syamala Gopinath
34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
 1) ICICI Bank 2) Axis Bank
 3) ING Vysya 4) Indus Ind Bank
 5) Karnataka Bank Limited
35. In 2010, which Associate of SBI merged with SBI?
 1) State Bank of Hyderabad
 2) State Bank of Mysore
 3) State Bank of Patiala
 4) State Bank of Indore
 5) State Bank of Bikaner and Jaipur
36. State Bank of Saurashtra merged with which Bank in 2008?
 1) Bank of Baroda 2) Bank of Saurashtra
 3) ICICI Bank 4) SBI
 5) Union Bank of India
37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
 1) Section 32A 2) Section 14A
 3) Section 44A 4) Section 34A
 5) Section 4A

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

టీఆర్‌టీ-2017

ENGLISH METHODOLOGY

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

ప్రతిభ

Oral fluency is the hall mark of...?



Writer:
Sk. Rahamatulla
Subject Expert

DIRECT METHOD

'A language could best be taught By using it actively in the class room' -Franke

METHOD
1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.

Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH
1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE
1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.

Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

★ Also known as Classical method/ Prussian method (USA).
★ Foreign phraseology can be learnt through translation.
★ Word-for word translation is the focus.
★ Vocabulary is taught through bilingual list.
★ Grammar is taught deductively (Rules first-Examples next).
★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
✪ Oral practice is neglected.

Characteristic features:

★ Establishes a direct bond between word, idea and experience.
★ Translation in every form is banished from the class room.
★ Attaing oral fluency (speech training) is the prime focus.
★ Vocabulary is taught by means of objects/ natural context.
★ Grammar is taught inductively (Examples first Rules-next)
★ Unit of teaching is a sentence.
★ Extensive use of AV aids.

Advantages:

★ Makes the pupils think in English.
★ Cramming of words is discouraged (memorisation).
★ An English atmosphere is created in the class room.

Limitations:

✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
✪ Laborious method as it needs lot of preparation by the teacher.
✪ Complete banishment of use of M.T is not possible.
✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.
✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.
★ Mother tongue is used to activate the target language by the teacher.
★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

★ Mother tongue equivalents of English words are told to the class.
★ Rules of grammar are not taught separately.
★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
★ Sentence is the unit of teaching.

Advantages:

★ Less expensive than direct method.
★ Not necessary to use costly aids.
★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

✪ Careless handling of this method would end up as GT method.
✪ May be suitable for adult learners.
✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far The shortest road to speak and write it.'

- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.
★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

★ A revolt against Direct method.
★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
★ It gives due importance to Text Books and Readers.
★ Permits the use of mother tongue wherever necessary.
★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

★ Reading helps to make the writing easy.
★ It helps to increase the vocabulary of the students.
★ This method is economical in terms of time and money.

Limitations:

✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

★ Learners learn by doing things.
★ Imperative drills (command) make the learners to acquire the language.
★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
★ Grammar is taught inductively.

Advantages:

★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
★ Learning is made permanent as it is experienced.
★ It is more enjoyable and less stressful.

Limitations:

✪ The whole of language cannot be taught through commands.
✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2

హాయ్! బుజ్జీ!!



అనగనగా ఓ ఊరుంది... అక్కడంతా బోలెడు వజ్రాలు.... ఎన్నంటే టన్నులకు టన్నులు... ఏ గోడ చూసినా వజ్రాలే... ఏ గుంజ చూసినా అవే... అయితే వాటిని ఎవ్వరూ తియ్యరు... అస్సలు పట్టించుకోరు... ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!

ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ములో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!



■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్

Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది

- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

కథ

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.


'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



జవాబులు: **స్కూల్ సవాల్:** 1. జాన్ లోగీ బైర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే **నీడేది:** 2 **సబ్జెక్ట్ ల్యాబ్- గణితం:** 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- **డీఎస్ రాజేష్,** పదో తరగతి, ఎస్‌కేఆర్ఇఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

కాలసూచీ ఆవిష్కరణ



గజిటెడ్ అధికారుల సంఘం కాలసూచీని ఆవిష్కరిస్తున్న పాలనాధికారిణి దివ్య

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: గజిటెడ్ అధికారుల సంఘం రూపొందించిన కాలసూచీని పాలనాధికారిణి దివ్య మంగళవారం తన ఛాంబరులో ఆవిష్కరించారు. తొలుత సంఘ నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యాంనాయక్, రాజేందర్ దేశ్‌పాండే, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు అశ్రఫ్, శివకుమార్, రమేష్, డీటీవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రేపు లూయి బ్రెయిల్ జయంతి వేడుకలు

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: అంధుల ఆశాజ్యోతి లూయి బ్రెయిల్ 209వ జయంతి వేడుకలు 4వతేదిన ఉదయం 11 గంటలకు జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు స్త్రీ, శిశు, వికలాంగుల జిల్లా సంక్షేమాధికారి కె.మిల్కా తెలిపారు. కార్యక్రమానికి జిల్లా పాలనాధికారి దివ్యా దేవరాజన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని వివరించారు. జిల్లాలోని అంధ విద్యార్థులు, అంధ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరు పాల్గొని వేడుకలను విజయవంతం చేయాల కోరారు.

అథ్లెటిక్స్ పోటీలకు రేపు క్రీడాకారుల ఎంపిక

శాంతినగర్, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు గురువారం విద్యార్థులను ఎంపిక చేస్తున్నట్లు అథ్లెటిక్ క్రీడల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్ల రాజేష్ తెలిపారు. 10, 12, 14 సంవత్సరాల బాలబాలికలకు పరుగు పందెం, షాట్‌పుట్, లాంగ్‌జంప్, 4×100 పరుగుపందెం పోటీలు ఉంటాయన్నారు. ఈనెల 4వ తేదీన జిల్లాకేంద్రంలోని ఇందిరాప్రియదర్శిని మైదానంలో వీరి ఎంపిక జరుగుతుందన్నారు. పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి మైదానంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో పాల్గొనే బాల, బాలికలు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 4న ఇందిరాప్రియదర్శిని మైదానంలో 9గంటల్లోపు సంప్రదించాలన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామా రిపీట్
03:30 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

* మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
* యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
* గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
* అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
* హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
* కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
* జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
* జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
* అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
* సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
* ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్లో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
* ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
* డా. ఈటీవీ: మధుమేహం (ఉ. 11:00)
* డా. ఈటీవీ: ENT (ఉ. 11:15)
* డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
* డా. ఈటీవీ: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి)

మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య)

సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా)

రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ చాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారాస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారాస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

జెమిని: **ఉదయం:** 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

HBO: **ఉదయం:** 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

సమస్యాత్మక భూముల్లో వరి సాగు



రబీ సీజన్‌లో బావులు, బోర్ల కింద సాగుచేసే వరిపైరు చౌడు ఉన్న భూముల్లో సరిగా నిలదొక్కుకోలేక ఎర్రబడి ఎదుగుదల లోపిస్తుంది. ఇలాంటి భూముల్లో వరి నాటుకు ముందు సరైన మెలకువలు పాటిస్తే సమస్యను అధిగమించి మంచి దిగుబడులు పొందవచ్చని కేవీకే శాస్త్రవేత్త టి.యాదగిరిరెడ్డి సూచించారు.

మెలకువలు: ఈ భూముల్లో నీరు ఇంకే స్వభావం తక్కువ కాబట్టి పొలం చుట్టూ మురుగునీరు వెళ్లడానికి కాల్వలు ఏర్పాటు చేసుకోవాలి. మట్టిపరీక్ష చేయించి అవసరం మేరకు జిప్సం వాడాలి. సున్నం పాలు ఎక్కువగా ఉంటే గంధకం వేసుకోవాలి. పచ్చిరొట్ట పైర్లు వేసి పూత సమయంలో నేలలో కలియదున్నాలి. రబీలో అవకాశం లేని చోట కంపోస్టు ఎరువులు వేసుకోవాలి. లేదా పశువుల ఎరువు ఉంటే ఎక్కువగా వేసుకోవచ్చు. భూమిని ఎక్కువగా దమ్ము చేయకూడదు. ఎక్కువ సార్లు దమ్ముచేస్తే పొలం బుడుగెత్తి మొక్కలు సరిగా నిలదొక్కుకోలేవు. ముదురు నారు నాటుకోవాలి. దగ్గర దగ్గరగా నాటుకోవాలి. కుదురుకు కనీసం 4 మొక్కలు నాటుకోవాలి. మొక్క తొలిదశలో, పొట్ట దశలో లవణాల వల్ల వరి మొక్కలకు హాని కలుగుతుంది కాబట్టి నీరు ఎక్కువగా పెట్టాలి. అప్పుడప్పుడు పాత నీరు తీసేస్తూ కొత్త నీరు పెట్టాలి. చెరకు కర్మాగారాల నుంచి వ్యర్థ పదార్థాలను తెచ్చి జిప్సమ్‌కు బదులుగా వాడుకోవచ్చు. ఎకరాకు 1 టన్ను ప్రెస్‌మడ్‌ను వేసుకోవచ్చు. ఈ భూమిలో జింక్ లోపం బాగా కన్పిస్తుంది. కాబట్టి ఎకరానికి 20 నుంచి 40 కిలోల జింకు సల్ఫేట్ వేసుకోవాలి. పైపాటుగా పైరుపై జింక్‌లోపం గమనిస్తే లీటరు నీటికి 2 గ్రాముల జింక్‌సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకుని జింక్ లోపాన్ని నివారించుకోవచ్చు. భూసార పరీక్షలకు అనుగుణంగా రసాయనిక ఎరువులు వాడాలి. భాస్వరం, సూపర్‌ఫాస్ఫేట్ రూపంలో వేయాలి. ఇందులో కాల్షియం, గంధకం ఉండి చౌడు విరగడానికి ఉపయోగపడుతుంది. పాలచౌడు నేలలైతే మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయకూడదు. రైతులు సమస్యాత్మక భూముల్లో సాగు చేసేటపుడు వరి రకాలను ఎంచుకోవడంలోనూ జాగ్రత్తలు పాటించాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

వ్యాధి సోకిన జీవాలకు చికిత్స



జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని సంగారెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ రామారావు రాథోడ్ తెలిపారు.

★ సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.

★ వ్యాధి సోకినప్పుడు యాంటిబయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.

★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.

★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.

★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.

★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రంచేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్లపైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.

★ జీవాలు వ్యాధులకు గురయినపుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడుఉప్పు, కొద్దిగా బెల్లంకలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.

★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. యాంటిబయాటిక్ మందులను వాడటం ప్రారంభిస్తే 3-5 రోజుల పాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో వేరే యాంటిబయాటిక్ వాడకూడదు.

★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

ఆదివాసీలంటే గౌరవం..

ఆందోళనలపై నా వ్యాఖ్యలు వక్రీకరించడం బాధకలిగించింది ✦ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: ఆదివాసీలంటే గౌరవమని.. జిల్లా వాసిగా వారి సాధకబాధలన్నీ తెలుసు. ఆదివాసీల ఆందోళన వెనుక మాజీ మావోయిస్టులు ఉన్నారని తాను అనలేదని మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని అటవీ శాఖ విశ్రాంతి భవనంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో గిరిజనుల ఆందోళన చాలా సున్నితమైందని వివరించారు. అలాంటి ఆందోళనలపై తన మాటలు వక్రీకరించడం చాలా బాధేసిందన్నారు. ఆదివాసీలు దిష్టిబొమ్మ దహనం చేయడం తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులపై తనకు అపార ప్రేమ ఉందని వివరించారు. ఆదివాసీలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని వెల్లడించారు. గిరిజనుల సమస్య పరి


తెరాస నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి జోగురామన్న

ష్కారం కోసం ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందన్నారు. అందుకనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీని జిల్లాకు పంపించిందని తెలిపారు. ఇందులో భాగంగానే కొంతమంది అధికారులను బదిలీ చేశారని గుర్తుచేశారు. చర్చల ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని వివరించారు. తాను ఆత్మగౌరవం ఉన్న వ్యక్తినని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఆరె రాజన్న, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ నిర్వాహకురాలు కస్తాల ప్రేమల, పార్టీ పట్టణ అధ్యక్షుడు సాజిదొద్దీన్, పెందూర్ దేవన్న, నైతం శుక్లాల్, పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు భోజారెడ్డి, లింగారెడ్డి, అశోక్ స్వామి, బండారి సతీష్, అందె శ్రీదేవి, మేకల అశోక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

చనకా-కోర్టా భూసేకరణకు రూ.54 కోట్లు కావాలి

ప్రభుత్వాన్ని కోరిన పాలనాధికారిణి దివ్య

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని పెన్‌గంగా నదిపై నిర్మిస్తున్న చనాకా-కోర్టా ప్రాజెక్టు కింద భూసేకరణకు ఇంకా రూ. 54కోట్లు అవసరమని పాలనాధికారిణి దివ్య పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సచివాలయం నుంచి జిల్లాల వారీగా దూరదృశ్య


వీసీలో మాట్లాడుతున్న పాలనాధికారిణి దివ్య

సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జోషి దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటివరకు ప్రాజెక్టు కింద 1023 ఎకరాలను సేకరించి పరిహారం కింద రూ. 62 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఇంకా 800 ఎకరాలు సేకరించాల్సి ఉందని, ఇందుకు రూ. 54 కోట్లు కావాల్సి ఉంటుందని వివరించారు. ఇప్పటివరకు వెచ్చించిన నిధులకు సంబంధించిన వినియోగపత్రాలను త్వరలో సమర్పిస్తామని పేర్కొన్నారు. సమీక్షలో జిల్లా సంయుక్త పాలనాధికారి కె. కృష్ణారెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణ, నీటిపారుదలశాఖ ఎస్ఈ హుస్సేన్, ఈఈ సుశీల్‌కుమార్, డీఈలు రమణ, రవిందర్, పాలనాప్రాంగణ పర్యవేక్షకులు అరవింద్‌కుమార్ పాల్గొన్నారు.

పాత్రికేయ వృత్తి కత్తి మీద సామే!

✦ వృత్తిపరంగానే కాదూ.. ఆరోగ్యంపైనా జాగ్రత్త వహించండి
✦ అరుణ్‌సాగర్ స్మారక పురస్కార ప్రదానోత్సవంలో మంత్రి హరీష్‌రావు సూచన
✦ 'ఈటీవీ' ఆదిలాబాద్ విలేకరి మణికేశ్వర్‌కు పురస్కారం

నారాయణగూడ, న్యూస్‌టుడే: విధి నిర్వహణలోనే కాకుండా ఆరోగ్య పరిరక్షణలో కూడా పాత్రికేయులు అప్రమత్తంగా ఉండటం ఎంతో అవసరమని మంత్రి హరీష్‌రావు అభిప్రాయపడ్డారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు అరుణ్‌సాగర్ స్మారక ఉత్తమ జర్నలిస్టు పురస్కారాల ప్రదానోత్సవం మంగళవారం రాత్రి హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళామందిరంలో నిర్వహించారు. ప్రాణ భయంతో అడవిలో జీవనం సాగిస్తున్న తండ్రి, కూతుళ్ల జీవితాన్ని సజీవంగా ఆవిష్కరించిన 'ఈటీవీ' ఆదిలాబాద్ రిపోర్టర్ మణికేశ్వర్ తృతీయ బహుమతి అందుకున్నారు. ఇదే


మణికేశ్వర్‌ను సన్మానిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ మీడియా అకాడమీ అధ్యక్షులు అల్లంనారాయణ తదితరులు

వేదికపై ప్రముఖ కవి గోరటి వెంకన్నను సాహితీ పురస్కారంతో సత్కరించారు. ముఖ్యఅతిథి హరీష్‌రావు మాట్లాడుతూ.. వార్తా సేకరణ, సమాచార సేకరణలో పగలు, రాత్రి అనే తేడా లేకుండా అహర్నిశలు శ్రమించే పాత్రికేయులు అంకితభావంతో విధి నిర్వహణ చేస్తుంటారన్నారు. ప్రతిభావంతుడైన పాత్రికేయుడు అరుణ్‌సాగర్ చిన్న వయసులోనే అకాల మరణం చెందడం దురదృష్టకరమని ఆయన కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలోని చింతూరు మండలంలోని గిరిజన తండాలు, ఆదివాసీల జీవితాలు ప్రత్యక్షంగా చూసిన అరుణ్‌సాగర్ తన రచనల్లో వాటిని ప్రతిబింబింపజేశారని కొనియాడారు. తెలంగాణ మీడియా అకాడమీ అధ్యక్షులు అల్లం నారాయణ పురస్కార గ్రహీతలను ప్రకటించారు. పత్రికా రంగంలో పర్కలా కిష్టయ్యకు మొదటి బహుమతి, శివరామకృష్ణకు ద్వితీయ బహుమతి, కట్టానరేంద్రచారి, కోలా నాగేశ్వరరావులకు తృతీయ బహుమతి అందజేశారు. ప్రసార మాధ్యమాల్లో యాజులుకు ప్రథమ బహుమతి, నరేంద్రచారికి ద్వితీయ, మాణికేశ్వర్‌కు తృతీయ బహుమతి అందించారు. పార్లమెంట్ సభ్యులు బాల్క సుమన్, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వరరెడ్డి, ఎమ్మెల్యే వెంకటేశ్వరరెడ్డి, ప్రముఖ కవులు గోరటి వెంకన్న, శివారెడ్డి, సీనియర్ జర్నలిస్టు పాలగుమ్మి సాయినాథ్ పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలిపారు. జ్యూరీ సభ్యులు ఆంధ్రజ్యోతి సంపాదకులు కె. శ్రీనివాస్, నమస్తే తెలంగాణ సంపాదకులు కట్టా శేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.

జాతీయస్థాయి పోటీలకు పెండ్‌వాడ విద్యార్థులు

జైనథ్, న్యూస్‌టుడే: జైనథ్ మండలం పెండల్‌వాడ గ్రామానికి చెందిన విద్యార్థులు రాకేష్, పొచ్చిరాం ఈ నెల 3 నుంచి 9 వరకు న్యూ దిల్లీలో జరిగే అండర్ -17 తాడాట జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు బయలుదేరినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ తెలిపారు. పదో తరగతి చదువుతున్న వీరు అక్టోబర్‌లో జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వెండి పతకాలు సాధించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల వ్యాయామ ఉపాధ్యాయుడు సాయికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.


ఉపాధ్యాయులతో విద్యార్థులు రాకేష్, పొచ్చిరాం

శుభ లేఖలు కావివి.. నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలుపుతు మంత్రి జోగు రామన్న ఉమ్మడి జిల్లాలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులకు లేఖలు పంపుతున్నారు. వారందరికి ఆ లేఖలు అందేలా జడ్పీ కార్యాలయానికి పంపించారు. జడ్పీ నుంచి నాలుగు జిల్లాకేంద్రాలకు పంపితే అక్కడినుంచి ఎంపీడీఓ సిబ్బంది తీసుకెళ్లి ఆయా మండలాల్లో ప్రజాప్రతినిధులకు పంచనున్నారు. ఇలా మంత్రి స్వగృహం నుంచి మంగళవారం జిల్లాపరిషత్ కార్యాలయానికి వచ్చిన నూతన సంవత్సర కార్డులు ఎక్కువ సంఖ్యలో ఉండడం మూలాన శుభ లేఖలను తలపించడంతో తొలుత సిబ్బంది ఆశ్చర్యపోయారు. ఉమ్మడి జిల్లాలోని 536 ఎంపీటీసీలు, 52 మంది జడ్పీటీసీలు 866 మంది సర్పంచిలకు ఇవి అందజేయాలి. జడ్పీకి వచ్చిన లేఖల చిత్రాలివీ.


సీఎం కేసీఆర్, మంత్రి రామన్న చిత్రపటాలతో ఉన్న లేఖలు

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీలో

జనవరి I విజేతలు

1. జి. సరిత, మందమర్రి; 2. కె. స్వరూప, సెంటెనెరీ కాలనీ, పెద్దపల్లి; 3. కె. లావణ్య, నిజామాబాద్; 4. ఎస్. ఆకాంక్ష, నారాయణఖేడ్; 5. కె. కరుణ, హైదరాబాద్; 6. ఎం. నిరోష, మందమర్రి; 7. కె. వరలక్ష్మి, హైదరాబాద్, 8. ఎస్. సరస్వతి, గోపాల్‌పూర్; 9. ఎస్. స్రవంతి, భూపాలపల్లి; 10. స్వప్న, హన్మకొండ. విజేతల వివరాలను ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

బదిలీ పాలనాధికారులకు పోస్టింగులు

బెల్లంపల్లికి సబ్‌కలెక్టర్‌గా యువ ఐఏఎస్

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో పనిచేస్తూ ఇటీవల ఒకేసారి బదిలీవేటుకు గురైన ముగ్గురు పాలనాధికారులకు ప్రభుత్వం మంగళవారం పోస్టింగులు ఇస్తూ ఉత్తర్వులు జారీచేసింది. జిల్లాల విభజన తర్వాత కొత్తగా ఆవిర్భవించిన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్‌కు యువ ఐఏఎస్‌ను సబ్‌కలెక్టర్‌గా నియమించింది. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఆదిలాబాద్ జిల్లా పాలనాధికారిగా పనిచేసిన బుద్ధప్రకాష్‌ఎం. జ్యోతికి ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా, నిర్మల్ పాలనాధికారిగా పనిచేసిన కె. ఇలంబరిదిని సమాచార శాఖ కార్యదర్శిగా, ఆసిఫాబాద్ పాలనాధికారిగా పనిచేసిన ఎం. చంపాలాల్‌ను సైనిక సంక్షేమశాఖ సంయుక్త కార్యదర్శిగా నియమించగా.. ప్రస్తుతం మంచిర్యాల జిల్లా పాలనాధికారిగా ఉన్న ఆర్. వి. కర్ణన్‌కి జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా పాలనాధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. అదేమాదిరి ఉమ్మడి జిల్లాలో ఏడాది కిందట శిక్షణ ఐఏఎస్‌గా పనిచేసిన అనురాగ్ జయంత్‌ని బోధన్ సబ్‌కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎస్. పి. సింగ్ ఉత్తర్వులు జారీచేశారు. ఇదిలా ఉంటే బదిలీ వేటుపడ్డ పాలనాధికారులకు మంచి పోస్టింగ్‌లు లభించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

బెల్లంపల్లి సబ్‌కలెక్టర్‌గా రాహుల్‌రాజ్

బెల్లంపల్లి, బెల్లంపల్లి పట్టణం: బెల్లంపల్లి సబ్‌కలెక్టర్‌గా పి. ఎస్. రాహుల్‌రాజ్‌ను నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. బెల్లంపల్లి ఆర్డీఓ జి. వీరన్నను బదిలీ చేసింది. ఆయన స్థానంలో ఐఏఎస్ 2015 బ్యాచ్‌కు చెందిన రాహుల్‌రాజ్‌ను నియమించారు. రాహుల్‌రాజ్ నిజామాబాద్ జిల్లాలో, రాష్ట్ర ఆరోగ్య శాఖలో పనిచేశారు. కొత్త జిల్లాలు ఏర్పడిన అనంతరం బెల్లంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం మొదటి సారిగా ఐఏఎస్ అధికారిని సబ్‌కలెక్టర్‌గా నియమించింది.



8 నుంచి పొచ్చరలో క్రికెట్ పోటీలు

బోథ్, న్యూస్‌టుడే: బోథ్ మండల పరిధిలోని పొచ్చర గ్రామంలో ఈ నెల 8వ తేది నుంచి బడాల రాజ్‌కిరణ్‌రెడ్డి స్మారక కార్క్‌బాల్ క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. ఈ నెల 8 నుంచి 16వ తేది వరకు పోటీలు ఉంటాయిని పేర్కొన్నారు. ప్రవేశ రుసుము రూ.500లు కాగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.10,000, ద్వితీయ బహుమతి రూ.5,555 అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు సెల్.95739-66319, 95534-30251 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు.

బోథ్

6న గుడిహత్నూర్ మండల సమావేశం

గుడిహత్నూర్, న్యూస్‌టుడే: గుడిహత్నూర్ మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 6వ తేదీన ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పుష్పలత తెలిపారు. మంగళవారం గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి సకాలంలో హాజరు కావాలని కోరారు.

ముద్ద దిగదు.. కడుపు నిండదు!

అంగన్‌వాడీ కేంద్రాల్లో దొడ్డు బియ్యం☆ భోజనం చేసేందుకు గర్భిణులు, బాలింతల విముఖత

తలమడుగు, న్యూస్‌టుడే:

బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందించేందుకు చిన్నారులతో పౌష్టికాహారం అందించడానికి అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్నారు. దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండటంతో చిన్నారులకు ముద్ద దిగడం లేదు. అర్ధాకాలితోనే ఉండాల్సి వస్తోంది. గర్భిణులు, బాలింతలు సైతం భోజనం చేయడానికి ఆసక్తి చూపడం లేదు. దీనికి తోడు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యం పంపిణీ చేస్తుండగా అంగన్‌వాడీ కేంద్రాలకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడంపై కేంద్రాల నిర్వాహకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించి కేంద్రాలకు సైతం సన్నబియ్యం పంపిణీ చేయాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. నియోజకవర్గంలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిస్థితిపై 'న్యూస్‌టుడే' కథనం.

బోథ్ నియోజకవర్గంలోని తలమడుగు, తాంసి, నేరడిగొండ, బజార్‌హత్నూర్, సిరికొండ, భీంపూర్, ఇచ్చోడ, గుడిహత్నూర్ తదితర మండలాల్లో మొత్తం 367 అంగన్‌వాడీ



వండిన తర్వాత ముద్దలు ముద్దలుగా తయారైన అన్నం



అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన దొడ్డు బియ్యం

కేంద్రాలు ఉండగా ఇందులో 3672 చిన్నారులు కేంద్రాలకు వెళ్తున్నారు. ఈ కేంద్రాలన్నింటికి దొడ్డురకం బియ్యం సరఫరా కావడంతో వాటినే నిర్వాహకులు వండి పెడుతున్నారు. అవి ముద్దలు ముద్దలుగా దొడ్డుగా కావడంతో ఇటు చిన్నారులు, అటు బాలింతలు తినేందుకు అయిష్టత చూపుతున్నారు. అయితే ప్రభుత్వం రూ. కోట్లు కేంద్రాలకు ఖర్చు చేసినప్పటికి నాణ్యమైన భోజనాన్ని అందించలేకపోతున్నారు. చిన్నారులను దృష్టిలోపెట్టుకుని సన్నబియ్యం సరఫరా అయ్యేలా ప్రభుత్వం దృష్టిసారించాల్సిన అవసరముంది.

దొడ్డు బియ్యంతో నీరుగారుతున్న పథకం

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. రోజూ పల్లీలతో పాటు బాలింతలు, గర్భిణులకు గుడ్డుతో పాటు కూరగాయలు, పప్పులతో భోజనం వండిపెడతారు. రోజూ కోడి గుడ్డు ఇస్తుండగా మిగతా రోజుల్లో ఆహార పట్టిక ప్రకారం సాంబారు, కూరగాయలు వండి పెడతారు. వీటికి అవసరమైన బియ్యంతో పటు పప్పులు, కోడిగుడ్లు, నూనె ఏజెన్సీల ద్వారా ప్రభుత్వమే సరఫరా చేస్తోంది. ఇవన్నీ బాగానే ఉన్నా దొడ్డు బియ్యం సరఫరా చేస్తుండటంతో పథకం ఉద్దేశం నీరుగాతోంది.

సగం మంది తినడం లేదు

రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సైతం సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రకటించినా ఇంతవరకు కార్యారూపం దాల్చలేదు. దీంతో కేంద్రాలకు దొడ్డు బియ్యమే సరఫరా జరుగుతోంది. చిన్నారులు దొడ్డు బియ్యంతో వండిన భోజనం తినడానికి ఇబ్బందులు పడుతున్నారు. కడుపు నిండా తినడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాలింతలు, గర్భిణులు కూడా దొడ్డు బియ్యం భోజనం చేయడానికి ఇష్టపడటం లేదు. సగం మంది కూడా భోజనం కోసం కేంద్రాలకు రాలేని పరిస్థితి నెలకొంది. వచ్చిన వారు వారు కూడా కడుపు నిండా తినడంలేదు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా ఇళ్లల్లోనూ సన్నబియ్యంతో వండిన భోజనమే తింటున్నారు. అలాంటిది ఇక్కడ దొడ్డు బియ్యంతో వండిన అన్నం తినడానికి అటు చిన్నారులు, ఇటు బాలింతలు, గర్భిణులు ఇష్టపడటం లేదు.

అటు సన్నం ఇటు దొడ్డు

ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్నభోజనానికి ప్రభుత్వం సన్నరకం బియ్యం సరఫరా చేస్తోంది. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటు వసతి గృహాలు, కస్తూర్బా విద్యాలయాల్లోనూ వీటిని అందిస్తుండగా అంగన్‌వాడీ కేంద్రాలకు మాత్రం దొడ్డు రకం బియ్యం పంపిణీ చేస్తున్నారు. చాలా చోట్ల పాఠశాలల ఆవరణలోనే అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అరగంట తేడాతో మధ్యాహ్న భోజనం సమయం అందరిదీ ఒకేలా ఉంటుంది. పక్కపక్కనే ఉన్న పాఠశాలల్లో సన్నరకం బియ్యంతో వండిన భోజనం కాగా అంగన్‌వాడీ కేంద్రాల్లో మాత్రం దొడ్డు రకం బియ్యంతో వండిన భోజనం పెడుతున్నారు.

సగం వదిలేస్తున్నారు

-గీత, చిన్నారి తల్లి,తలమడుగు



అంగన్‌వాడీ కేంద్రాల్లో దొడ్డు బియ్యంతో మధ్యాహ్న భోజనం వండి పెడుతుండటంతో చిన్నారులు సరిగ్గా తినడంలేదు. అన్నం ముద్దగా ఉండటంతో కడుపు నిండా తినలేకపోతున్నారు. దీంతో అర్ధాకలితో ఇంటికి వస్తున్నారు. కేంద్రాలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడితే బాగుంటుంది

తినలేకపోతున్నాం

-లక్ష్మి, బాలింత, తలమడుగు



మాకు అంగన్‌వాడీ కేంద్రాల్లో దొడ్డు బియ్యంతో మధ్యాహ్న భోజనం వండిపెడుతున్నారు. దినితో వండిన అన్నం తినడానికి ఇష్టం అనిపించడంలేదు. ఎందుకంటే అన్న ముద్దలు ముద్దలుగా కావడంతో నోటి నుంచి లోపలికి వేళ్లేందుకు ఇబ్బందులు తప్పడంలేదు. ఇకనైన సన్నబియ్యం ప్రభుత్వం సరఫరా చేస్తే అందరం తినగలుగుతాం.



ధ్వని పరికరాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయుడు బాబుసింగ్ చౌహాన్

పాఠశాలకు ధ్వనిపరికరం, పుస్తకాలు అందజేత

ఇచ్చోడ, న్యూస్‌టుడే: ఇచ్చోడ మండలం మేడిగూడ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు అదే పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న హిందీ భాషోపాధ్యాయుడు చౌహాన్ బాబుసింగ్ మంగళవారం అధునాతన ధ్వని పరికరం, పుస్తకాలను తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి అందజేశారు. ఆయన రూ.3500 విలువైన కార్డ్‌లెస్‌మైక్, 14 హిందీ కథల పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి విరాళం ఇచ్చారు. ఏటా విద్యార్థులను హిందీలోనూ ప్రోత్సహించేందుకు ఉత్తమ మార్కులు సాధించిన వారికి నగదు ప్రోత్సాహకాలిచ్చి వారి తల్లిదండ్రులను సన్మానిస్తుంటారు. ప్రధానోపాధ్యాయుడు కిషన్, ఉపాధ్యాయులు ఆయననూ అభినందించారు.

ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి

బోథ్, న్యూస్‌టుడే: బోథ్ మండల పరిధిలోని చింతల్‌బోరి ప్రాజెక్టు శిఖం భూమిని కొందరు కబ్జా చేశారని, ఆ భూమని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చింతల్‌బోరి గ్రామస్థులు మంగళవారం తహసీల్దార్ దుర్వ లక్ష్మణ్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకొని వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామస్థుడు డిగోడె విష్ణు, ఈశ్వర్, బాలాజీ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

గుడిహత్నూర్, న్యూస్‌టుడే: గ్రామస్థుల నుంచి ఫిర్యాదులు రాకుండా విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఐసీడీఎస్ సీడీపీఓ హషీన అన్నారు. మంగళవారం గుడిహత్నూర్ మండలంలోని మన్నూర్ పంచాయతీలోని శంభుగూడ గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలను నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న పలు రికార్డులను పరిశీలించారు. పౌష్టికాహారం చిన్నారులకు సక్రమంగా అందించాలని సూచించారు. కేంద్రంలో ఉన్న బియ్యం నిల్వలను పరిశీలించారు. సమయ పాలన పాటిస్తూ విధులను నిర్వహించాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట ఐసీడీఎస్ సూపర్ వైజర్ పద్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు ముంతాజ్, శోభ, మన్నూర్ సర్పంచి జలంధర్ తదితరులు ఉన్నారు.



శంభుగూడలో మాట్లాడుతున్న సీడీపీఓ హషీన

పాలనాధికారిని కలిసిన మానవ హక్కుల సంఘం సభ్యులు

శాంతినగర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో భాగంగా మానవ హక్కుల సంఘం సభ్యులు పాలనాధికారిణి దివ్యను కలిశారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పాలనాధికారి కార్యాలయంలో మానవ హక్కుల సమితి అధ్యక్షుడు సదాశివనాయక్ నేతృత్వంలో సభ్యులంతా ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సమగ్రాభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో తమ వంతు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఆమెను కలిసిన వారిలో నాయకులు నాకోడ్ రాజేశ్వర్‌ఖత్రి, జాదవ్‌కృష్ణ, భస్మేరాజేందర్, జాదవ్ ప్రహ్లాద్, అజయ్‌చౌహాన్, సభ్యులు ఉన్నారు.

తుంపర్ల సేద్యం పరికరాల పంపిణీలో అక్రమాలు

బోథ్, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాయితీపై రైతులకు అందజేస్తున్న తుంపర్ల సేద్యం పరికరాల పంపిణీలో అసలైన రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇందులో అక్రమాలు చోటుచేసుకున్నాయని కౌఠ'బి', కన్గుట్ట గ్రామాల రైతులు ఆరోపించారు. తుంపర్ల సేద్యం పరికరాల కోసం డీడీలు కట్టిన రైతులు మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఉద్యానవన శాఖ అధికారులు వారికి అనుకువగా ఉన్న రైతులకు మాత్రమే పరికరాలు పంపిణీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసుత్తం పరికరాలు పొందిన రైతులకంటే ముందే తాము డీడీలు అందజేశామన్నారు. అధికారులు బీడు భూములు ఉన్న వారకి, వ్యవసాయం చేయని వారికి తుంపర్ల సేద్యం పరికరాలను అందజేస్తున్నారని, అర్హులైన రైతులకు పరికరాలు అందజేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు మునిగెల శ్రీహరి, తోట అనిల్, జైపాల్‌రెడ్డి, ఏ.రమేష్, ఎన్.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్

ఇచ్చోడ, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ అన్నారు. మంగళవారం ఆయన ఇచ్చోడ మండల కేంద్రంలో ఆటో కార్మికుల అడ్డా వద్ద ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఆటో కార్మికుల సంక్షేమ చట్టాన్ని రూపొందించాలని కేంద్ర ప్రభుత్వ దృష్టికి అనేక సార్లు తీసుకెళ్లిన వారు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం కేంద్ర రవాణా చట్టం తీసుకొస్తుందన్నారు. దీంతో కార్మికులపై పెనుభారం పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే జరిమానాల పేరుతో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కేంద్ర రవాణా చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ జరుగుతుందన్నారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు రూ.6 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగవైకల్యం గల వారికి రూ.3 లక్షలు చెల్లించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్మికులకు దళితబస్తీ కింద మూడెకరాల భూమి, రెండు పడకల గదుల ఇళ్లతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని ఇవ్వాలన్నారు. అంతకు ముందు ఆయన ఎస్సైతో కలిసి ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఎస్సై ప్రభాకర్ మాట్లాడుతూ ఆటో కార్మికులందరు ఐక్యంగా ఉండాలని, రహదారి నిబంధనలను పాటించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలను వారికి తెలియజేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కల్లెపెల్లి గంగయ్య, చైతన్యరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మిక సంఘం ఎన్నిక

ఏఐటీయూసీ రాష్ట్రకార్యదర్శి ఎస్.విలాస్ సమక్షంలో ఇచ్చోడ మండల ఆటో కార్మిక సంఘాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇచ్చోడ మండల అధ్యక్షుడిగా అబ్దుల్ సాజిత్, ఉపాధ్యక్షుడిగా చౌహాన్ గులాబ్‌సింగ్, కార్యదర్శి మట్పతి సంభాజీ, సంయుక్త కార్యదర్శిగా కామెరి సురేష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా సుంచు రాజన్న, సలహా సభ్యులుగా కొట్నాక తిరుపతి, వాగ్మరే కొండిబా, నవీద్, కుమురం భారత్, మడావి సోమేశ్వర్, శేశేరావ్, ఇబ్రహీం, షబీర్, రహీం, ఎస్‌కె.జావుల్ తదితరులు పాల్గొన్నారు.

పాడిపశువులతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

నేరడిగొండ, న్యూస్‌టుడే: పాడి పశువులతో ఆర్థికాభివృద్ధి సాధించాలని పశువైద్యాధికారిణి డా.నేహ అన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువులపై దృష్టిసారిస్తే ఆర్థికంగా ఎదగవచ్చని తెలిపారు. మండలంలోని బోరిగాం గ్రామంలో మంగళవారం 500 పశువులకు ఆమె గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, పశుపోషకులు పాల్గొన్నారు.

బోథ్

సమస్యల రాజ్యం

★ గుడిహత్నూర్ మండల కేంద్రంలో కనీస సౌకర్యాలు కరవు

గుడిహత్నూర్, న్యూస్‌టుడే: గుడిహత్నూర్ మండల కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించక పోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏటా గ్రామ పంచాయతీ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తున్నప్పటికి అభివృద్ధి నామమాత్రంగానే జరుగుతుంది. ప్రజల నుంచి పంచాయతీ అధికారులు ఇంటి పన్నులు, మంచి నీటి బిల్లుల వసూళ్ళు చేస్తున్నా తమ కాలనీ కనీస సౌకర్యాలు కల్పించడం లేదని గుడిహత్నూర్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడిహత్నూర్ మండల కేంద్రంలోని పలు కాలనీలో ఉన్న సమస్యలపై 'న్యూస్‌టుడే' కథనం.



రాజీవ్‌నగర్ కాలనీలో మురుగు కాల్వలు లేని దృశ్యం

గుడిహత్నూర్ గ్రామ పంచాయతీలో 6254 మంది జనాభా, 3782 మంది ఓటర్లు ఉన్నారు. మండల కేంద్రంలోని రాజీవ్ నగర్, సాయినగర్, వడ్డెర కాలనీలు ఏర్పాడి దశాబ్దాలు గడుస్తున్న కాలనీలో సీసీ రహదారులు, మురుగు కాల్వలు లేక మురుగు నీరు ఎక్కడి కక్కడ నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు.



గుడిహత్నూర్ ప్రాథమి ఆరోగ్య కేంద్రం వద్ద నిరుపయోగంగా ఉన్న మంచి నీటి పథకం

ఉర్దూ మాధ్యమ పాఠశాల సమీపంలో ఉన్నకాలనీ పరిస్థితి కూడా ఇలానే ఉంది. కాలనీలో ఉన్న మట్టి రహదారులు ఇన్నపాటి వర్షం కురిసినా బురదమయంగా మారడంతో వర్షాకాలంలో ఇంటినుంచి బయటకు వెళ్లడం కష్టంగా ఉంటుంది. ఎస్సీకాలనీలో ప్రజలకు మంచి నీటి సౌకర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన మంచి నీటి పథకం అలంకార ప్రాయంగా మారింది. గ్రామంలోని సాయినగర్, రవీందర్‌నగర్, జైభీంనగర్‌కాలనీ, జవహర్‌నగర్‌లో గత కొన్ని నెలల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుంది. హనుమాన్‌నగర్ కాలనీలోని బోరుబావి చేతి పంపులు పని చేయడం లేదని కాలనీ వాసులు తెలిపారు. వడ్డెర కాలనీ, రాజీవ్‌నగర్, పాత గుడిహత్నూర్‌లో అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు లేక చిన్నారులు అద్దె భవనాల్లో ఇరుకుగా కూర్చొని ఇబ్బందులకు గురవుతున్నారు. మహాంకాళి కాలనీ పరిస్థితి మరి అధ్వానంగా ఉంది. కాలనీలో రహదారులు లేవు. పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. వర్షాకాలంలో కాలనీ వాసులు పడే ఇబ్బందులు వర్ణనీతంగా ఉంటాయి. మిషన్ భగీరథలో భాగంగా మండల కేంద్రంలో ఉన్న సర్వీసు రహదారిని తవ్వించి పైపు లైన్ వేశారు. సర్వీసు రహదారికి మరమ్మతులు చేయక పోవడంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. గ్రంథాలయంకు సొంత భవనం లేదు. గత కొనేళ్ల నుంచి అద్దె భవనంలో కొనసాగుతుంది. అక్కడ పాఠకులకు సౌకర్యాలు లేక పుస్తక పఠనం కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా మండల అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహించకుండా గుడిహత్నూర్ పంచాయతీలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆ పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.



మన్నూర్‌లో తుంపుర్ల సేద్యం పరికరాలను అందజేస్తున్న ఏడీ నర్సింగ్‌దాస్

కూరగాయల సాగుపై దృష్టి సారించాలి

గుడిహత్నూర్, న్యూస్‌టుడే: నీటి సౌకర్యం ఉన్న రైతులు కూరగాయల సాగుపై దృష్టి సారించాలని ఉద్యానవన ఏడీ నర్సింగ్‌దాస్ అన్నారు. మంగళవారం గుడిహత్నూర్ మండలంలోని మన్నూర్ పంచాయతీలో రాయితీపై మంజూరు చేసిన తుంపర్ల సేద్యం పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు రైతులు ఒకే రకమైన పంటలు వేయకుండా ఏటా పంటల మార్పిడి చేయాలని, పంట మార్పిడి వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. నీటి సౌకర్యం ఉన్న రైతులందరికీ బిందు, తుంపర్ల సేద్యం పరికరాలను అందిస్తామన్నారు. ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యానవన ఏఈఓ శైలజా, మన్నూర్ సర్పంచి జలంధర్, పంచాయతీ కార్యదర్శి లావణ్యా, కారోబారి రాజేశ్వర్, నాయకులు రాజేశ్వర్, అజమ్, రావ్ సాబ్, విఠల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సాధారణ సమావేశం

నేరడిగొండ, న్యూస్‌టుడే: నేరడిగొండ మండలం వాంకిడి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో నిర్వహించే అభివృద్ధి పనులపై సర్పంచి అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. సర్పంచి జాదవ్ కమల బాయి మాట్లాడుతూ ఇంటింటికి మరుగుదొడ్డి, ఇంకుడు గుంతను తప్పక నిర్మించుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా అందించే శుద్ధజల నాల కనెక్షన్లను త్వరలోనే అందించనున్నట్లు ఆమె తెలిపారు. సమావేశంలో ఉప సర్పంచి జింక మల్లేష్, కార్యదర్శి రాజు, వార్డుసభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

సిరికొండ, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రేఖా నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో రూ.12 లక్షల ఉపాధిహామీ నిధులతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా తెరాస ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అన్ని రకాల అభివృద్ధి పనులు చేపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని కుల వృత్తులకు అండగా నిలుస్తూ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి శ్రావణ్, తెరాస మండల ఉపాధ్యక్షుడు బాలాజీ, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

బజార్‌హత్నూర్, న్యూస్‌టుడే: మండల ప్రజా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీపీ రాంరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ దుర్గం శంకర్ తెలిపారు. మండల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన సూచించారు. అధికారులు తమ తమ ప్రగతి నివేదికలను వెంట తీసుకు రావాలని పేర్కొన్నారు.



తాంసిలో పద్దెనిమిది మెట్లపైన పడిని వెలిగిస్తున్న స్వాములు

వైభవంగా అయ్యప్ప పడిపూజ

తాంసి,న్యూస్‌టుడే: మండల కేంద్రం తాంసిలో మంగళవారం కన్నె స్వామి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ అత్యంత వైభవంగా జరిగింది. వేదపండితులు జూకంటి సతీష్ మంత్రోచ్ఛరణాల మధ్య గణపతి, సుబ్రమణ్యం, అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేసి, పంచామృతాలతో మణికంఠుడికి అభిషేకం చేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

బోథ్, న్యూస్‌టుడే: బోథ్ మండల కేంద్రంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు కలిసి కేక్ కోసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. డీజే ముందు విద్యార్థులు నృత్యాలు చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజనాల శ్రీనివాస్, కరస్పాండెంట్ శంకర్, అధ్యాపకులు సతీష్, బి.కార్తిక్, నవత, ఎ.నరేష్, నవీన్, రామక్రిష్ణ, బి.ప్రవీణ్, ముత్యం, సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పశువుల పాక దగ్ధం

భీంపూర్, న్యూస్‌టుడే: మండలంలోని పిప్పల్‌కోటి గ్రామ రైతు షేక్ అల్లబకాస్‌కి చెందిన పశువుల పాక దగ్ధమైంది. మంగళవారం తెల్లవారుజామున విద్యుద్ఘాతంతో పాకకు నిప్పు అంటుకుని పూర్తిగా కాలిబూడిదైంది. గమనించిన గ్రామస్తులు నీళ్లు చల్లి మంటలను ఆర్పినప్పటికీ.. పాకలోని పశువుల గడ్డితో వ్యవసాయసామాగ్రి అంతా దగ్ధమైనట్లు బాధిత రైతు పేర్కొన్నారు. రూ.80 వేల విలువైన ఆస్తి నష్టం వాటిల్లినట్టు.. ఆమేరకు పరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరారు. గ్రామ రెవెన్యూ కార్యదర్శి దేవిక, వీఆర్‌ఏ సంతోష్ ఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమాచారం తహసీల్దార్‌కు చేరవేస్తామని వారు పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

నేరడిగొండ, న్యూస్‌టుడే: మండలంలోని వడూర్ గ్రామంలో శనివారం సంభవించిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన కుటుంబాలకు అంగడా నిలుస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యుడు అనిల్ జాదవ్ అన్నారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో




వడూర్‌లో అగ్ని ప్రమాద వివరాలు తెలుసుకుంటున్న అనిల్ జాదవ్

నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవడంలో తెరాస ప్రభుత్వం విఫలమైందన్నారు. అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన కుటుంబానికి 10 కిలోల బియ్యం అందించడం విడ్డూరమన్నారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, మూడు రగ్గులు, వేయి రూపాయల 5 చెక్కులను విద్యార్థులకు అనిల్ జాదవ్ అందజేశారు. మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన పురోహితుడు ఎల్కూచి రమేష్ తల్లి యశోద ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో ఆయన కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. వడూర్‌లో ఎడ్లబండిపై నుంచి పడి గాయాలపాలైన రైతు ద్యావంతు నడిపన్నను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాబ్లె నానక్‌సింగ్, యువజనఅధ్యక్షుడు సద్దాం, నాయకులు ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, ఆడె వసంత్‌రావ్, సాబ్లె ప్రతాప్‌సింగ్, రహీం, చంద్రశేఖర్, అన్‌రెడ్డి నాగారెడ్డి, సంతోష్, ఆదుముల్ల భూషణ్, ఫయ్యాజ్, సెబ్బీర్, సుభాష్‌గౌడ్, దశరథ్, కొప్పుల ఊశన్న, రాంలింగన్న, శంకర్, రాములు, మాకునూరి నర్సయ్య, గాదె కిషన్ తదితరులు ఉన్నారు.

పోలీసుల కవాతు

నేరడిగొండ, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో మంగళవారం పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు. నేరడిగొండ ఎస్సై సాయిరెడ్డి వెంకన్న మాట్లాడుతూ ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందస్తుగా పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చోడ: ఇచ్చోడ మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ సీఐ ఆనందకిషోర్, ఎస్సై ప్రభాకర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు కవాతు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మండలంలో బందోబస్తుకు 40 మంది పోలీసుబృందం సభ్యులు



కవాతు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

ముగ్గురు ఎస్సైలు విధులు నిర్వర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు కలిగిన తొందరపడి ఆందోళన చెందకుండా వెంటనే ప్రజలు పోలీసులకు తెలపాలన్నారు. అనవసరపు వదంతులు నమ్మవద్దన్నారు.

108 వాహనంలో గర్భిణి ప్రసవం

నేరడిగొండ, న్యూస్‌టుడే: మండలం పరిధిలోని తర్నం బి గ్రామానికి చెందిన సీడాం శంకర్ భార్య 108 వాహనంలో ప్రసవించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తర్నం బి గ్రామానికి చెందిన గర్భిణి సీడాం మధుబాయి కొంతకాలంగా రక్తహీనతతో బాధపడుతోంది. మంగళవారం తెల్లవారు జామున 2.30 గంటలకు పురిటినొప్పులు వచ్చాయి. వెంటనే కుటుంబ సభ్యులు 108 వానానికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన 108 సిబ్బంది హుటాహుటీన తర్నం(బి) గ్రామానికి చేరుకున్నారు. ఆమెను 108 వాహనంలో నేరడిగొండ పీహెచ్‌సీ కి తరలిస్తుండగా మార్గం మధ్యలో కుప్టివద్ద ప్రసవించింది, మగశిశువుకు జన్మనిచ్చింది. ఈఎంటీ గంగాధర్, పైలట శ్రీనివాస్‌లు మహిళకు ప్రాథమిక చికిత్సచేసి ఆసుపత్రికి తరలించారు. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు నిర్ధరించారు.

ఖానాపూర్

పాఠశాలలకు హాజరైన లంబాడా ఉపాధ్యాయులు

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే: ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమశాఖ, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించే లంబాడా ఉపాధ్యాయులు మంగళవారం విధులకు హాజరయ్యారు. గత నవంబరు నెలలో ఏజెన్సీలోని గిరిజన గ్రామాల పాఠశాలలో విధులు నిర్వహించే లంబాడా ఉపాధ్యాయులు రావద్దని ఆదివాసీలు పీసా చట్టం ప్రకారం తీర్మానాలు చేసి లంబాడా ఉపాధ్యాయులను విధులకు రాకుండా అడ్డుకున్నారు. దాదాపు 40 రోజుల పాటు పాఠశాలలకు హాజరుకాని లంబాడా ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరయ్యారు. మండలంలోని కేస్లాపూర్, ముత్నూరు ఉన్నత పాఠశాలలో హాజరయ్యారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న ఆశా కార్యకర్తలు

17 నుంచి దేశవ్యాప్త సమ్మె

జన్నారం, న్యూస్‌టుడే: కనీస వేతనం రూ. 18 వేలకు పెంచాలని కోరుతూ ఆశా కార్యకర్తలు ఈ నెల 17 నుంచి దేశవ్యాప్త సమ్మె నిర్వహించనున్నట్లుగా సీఐటీయూ కార్యదర్శి పోతుశంకర్, కాకటికారి బుచ్చయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో అసంఘటిత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఓటువేస్తున్న విద్యార్థులు

పాఠశాలలో మాక్ పోలింగ్

జన్నారం, న్యూస్‌టుడే: మండలంలోని ఇంధన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఎన్నికల్లో విద్యార్థులంతా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. విద్యార్థులే ఎన్నికల అధికారులుగా, పోలింగ్ ఏజెంట్లుగా, ఓటర్లుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.రాజునాయక్, ఉపాధ్యాయులు నాగభూషన్, బి.రాజన్న, టి.శ్రీను, మాధవీలత, సుభాష్, చంద్రకళ, సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.


కాలసూచీలను విడుదల చేస్తున్న మంత్రి రామన్న

మున్నూరుకాపు సంఘం కాలసూచీ విడుదల

జన్నారం, న్యూస్‌టుడే: మున్నూరుకాపు సంఘం కాలసూచీని అటవీశాఖ మంత్రి జోగురామన్న ఆ సంఘం నాయకులతో కలిసి ఆదిలాబాద్‌లోని ఆయన నివాసంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులంతా ఐకమత్యంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం మండల గౌరవ అధ్యక్షుడు కొంతం శంకరయ్య, అధ్యక్షుడు కాసెట్టి లక్ష్మణ్, లెక్కల మల్లయ్య, సుతారి వినయక్, గోపు సత్యనారాయణ, తోకల సురేశ్, కస్తూరి భూమన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీని సద్వినియోగం చేసుకోవాలి

పెంబి(ఖానాపూర్ గ్రామీణం): పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ వరమని దానిని సద్వినియోగం చేసుకొనేలా అవగాహన కల్పించాలని ఆరోగ్యమిత్ర సునిత అన్నారు. పెంబి పీహెచ్‌సీ ఆవరణలో ఆశా కార్యకర్తలకు ఆరోగ్యశ్రీ పథకాలపై అవగాహన కల్పించారు. గుండె, మూత్రపిండాల వ్యాధులు, క్యాన్సర్, ప్రమాదంలో జరిగిన గాయాలు, అపెండిక్స్, చిన్నపిల్లలకు మొత్తం 948 రకాల వ్యాధులకు ప్రభుత్వం రూ.2 లక్షలవరకు ఉచిత వైద్యం అందించడం జరగుతుందన్నారు. తెల్లరేషన్ కార్డు కల్గిన కుటుంబాలు అర్హులని వివరించారు.

ఎన్నాళ్లీ తాగునీటి కష్టాలు..!

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే: ఇంద్రవెల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని బుర్సన్‌పటార్ దళితులు తాగునీటికోసం దీర్ఘకాలంగా అవస్థలు పడుతునే ఉన్నారు. ఏళ్ల తరబడి నీటి సమస్యను పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తాగునీటి సమస్యలు తలెత్తకుండా నిధులు విడుదల చేస్తున్నప్పటికి కింది స్థాయి


బావి నుంచి తాగునీరు తొడుతున్న మహిళలు

శీతాకాలంనూ ఇబ్బందులు

అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపడం లేదు. ఈ గ్రామంలో 80 దళిత కుటుంబాల కోసం గ్రామం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో మర్కగూడ గ్రామం వద్ద గల బావి నుంచి తాగు నీటి సరఫరా చేయుటకు 1982 లో పైప్‌లైన్ ఏర్పాటు చేసి తాగునీరు సరఫరా చేశారు. ఈ పైపులైన్ ద్వారా నీరు సరఫరా చేసే విద్యుత్తు మోటారు చెడిపోయి దాదాపు ఆరు నెలలు అయిన నేటికి మరమ్మతులు చేయడం లేదని, దీంతో తాగునీటి కోసం గ్రామానికి దూరంగా ఉన్నా బావి వద్దకు వెళ్లి తెస్తున్నామని అనసూయ, రాజబాయి, విజయంతబాయి తదితరులు వాపోయారు. గ్రామస్థులు తాగునీటి విద్యుత్తు మోటారు మరమ్మతులు చేయాలని పంచాయతీ అధికారులతో పాటు మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదని అన్నారు. బురదమయంగా ఉన్నా నీటిని తాగి వ్యాధుల బారిన పడుతున్నామని, ఈ నీటిలో ఇప్పటి వరకు బ్లీంచింగ్ పౌండర్ వేయలేదని గ్రామస్థులు అన్నారు. గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు అందించుటకు ఏర్పాటు చేసిన చేతి పంపు సైతం చెడి పోయి నెల అయిన నేటికి మరమ్మతులు చేయడం లేదని గ్రామస్థులు ఆవేదన తో అన్నారు. తమ గ్రామానికి ఓట్ల సమయంలోనే నాయకులు వస్తారని, అధికారులు తమ గ్రామానికి ఇప్పటి వరకు వచ్చిన రుజువులు లేవని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైన తాగునీరు అందించుటకు విద్యుత్తు మోటారు ను ఏర్పాటు చేసి తాగు నీరు అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


బిందెలో నీళ్లు నెత్తిపై తీసుకవస్తున్న మహిళలు

బురద నీరు తాగుతున్నాం..

- సోన్‌కాంబ్లె లక్ష్మీ



గ్రామానికి కిలో మీటరు దూరంలోని ఉన్న బావి నుంచి బురద నీరు తీసుక వస్తున్నాం. ఈ నీరు తాగడంతో జ్వరాలు, వాంతులు వస్తున్నాయి. నీళ్ల తాగుతున్నాం. ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్తున్నాం. మా ఊరు ను పట్టించుకునే వారు లేరు.

మా ఊరు పట్టించుకోరు.. - విలాస్



మా ఊరు పట్టించుకునేవారు లేరు. కలుషితమైన నీరు తాగుతున్నాం. కనీసం క్లోరినేషన్ చేసే వారు లేరు. పైప్‌లైన్ ద్వారా నీరు సరఫరా చేసే మోటారు చెడిపోయి ఆరు నెలలు అయిన పట్టించుకోవడం లేదు. అధికారులకు విన్నవించిన పట్టించుకోరు. బాధలు పడుతున్నాం.

మరమ్మతులు చేస్తాం

- మౌనిక, ఏఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ ఇంద్రవెల్లి

బుర్సన్‌పటార్ గ్రామ సమస్య తన దృష్టికి రాలేదని, వెంటనే గ్రామాన్ని సందర్శించి చర్యలు తీసుకుంటా. విద్యుత్తు మోటారు ను మరమ్మతులు చేసే విధంగా పంచాయతీ అధికారులకు వివరిస్తా.

క్యాంపు కార్యాలయం ప్రారంభం

ఖానాపూర్, న్యూస్‌టుడే : నియోజకవర్గ కేంద్రమైన ఖానాపూర్‌లో నూతనంగా నిర్మించిన క్యాంపు కార్యాలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎక్కడా లేని విధంగా అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకొస్తున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వాలు హామీలు ఇచ్చిన వాటినే నెరవేర్చిన దాఖలాలు లేవనీ, కానీ, ఎన్నికల మేనిపేస్టోలో కనీసం చెప్పని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌దేననీ పేర్కొన్నారు. నూతన సంవత్సర కానుకగా రైతులకు 24 గంటలు విద్యుత్తు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. దాంతో రైతులకు కరెంటు కష్టాలు తీరినట్లేనని అన్నారు. కార్యక్రమం అనంతరం బీసీ వసతి గృహం పక్కనే ఉన్న కాలనీవాసులు తమ సమస్యను పరిష్కరించాలని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభాలు తొలగించి, సీసీ రహదారి, మురుగునీటి కాల్వలు నిర్మించాలని కోరుతూ మహిళలు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి నేరెల్ల సత్యనారాయణ, ఎంపీపీ ఆకుల శోభారాణి, జడ్పీటీసీ సభ్యురాలు తాల్లపల్లి సునిత, బక్కశెట్టి కిషోర్, గుగ్గిల్ల రాజేందర్‌గౌడ్, అంకం రాజేందర్, రాజగంగన్న, సతీష్, నసీర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.


క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

పీఆర్టీయూ కాలసూచీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ఖానాపూర్: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే రేఖానాయక్ నివాసంలో మంగళవారం పీఆర్టీయూ కాలసూచీని ఎమ్మెల్యే రేఖానాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘ నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సీపీఎస్ రద్దుకు సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు దాసరి నర్సయ్య, ఉపాధ్యాయ సంఘ నాయకులు టి.వెంకటరమణ, వాల్గోట్ కిషన్, మూర్తి, మురళి, శంకర్, సత్తయ్య, శ్రీనివాస్, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



పీఆర్టీయూ కాలసూచీని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు


రాయితీ బస్సుపాసులు పంపిణీచేస్తున్న సర్పంచి చిన్నరాజు

దివ్యాంగులకు రాయితీ బస్సుపాసుల పంపిణీ

కడెం: మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్ పంచాయతీలోని దివ్యాంగులకు 50 శాతం రాయితీపై వచ్చిన బస్సు పాసులను మంగళవారం దివ్యాంగులకు సర్పంచి బి.చిన్నరాజు పంపిణీచేశారు. దివ్యాంగులు చెల్లించాల్సిన 50శాతం డబ్బులను స్పందన స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ బి.గంగన్న చెల్లించి పాసులను దివ్యాంగులకు ఉచితంగానే పాసులను పంపిణీచేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు మహేందర్, వెంకటేష్, ఎఫ్ఏ కమలాకర్, వీడీసీ అధ్యక్షులు నర్సయ్య, దివ్యాంగుల గ్రామ అధ్యక్షురాలు రాజారపు బుచ్చవ్వ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజానికి సేవకులవ్వాలి

కడెం: యువత సమాజసేవను అలవర్చుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తుకారం అన్నారు. మంగళవారం కొత్తమద్దిపడిగలో ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరం ముగింపు సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్ సేవకులు, యువత సమాజానికి సేవకులుగా మారాలన్నారు. దేశానికి యువత సహకారం చాలా అవసరం అన్నారు. ఆయా రంగాల్లో సేవకులుగా యువత ముందుకు సాగాలని సూచించారు. చదువుతోపాటు సామాజిక సేవను అలవాటు చేసుకోవాలని అన్నారు. వారం పాటు గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ సేవకులు చేసిన సామాజిక చైతన్య కార్యక్రమాలు బాగున్నాయని సర్పంచి ప్రవీణ్ ఈసందర్భంగా అన్నారు. సేవా దృక్పథం అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయుడు గణేష్ గౌడ్ విద్యార్థులకు సూచించారు. కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు నృత్యాలతో అలరింపజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి సుధాకర్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ తుకారాం

గ్రామాభివృద్ధి కమిటీ కార్యవర్గం ఎన్నిక

పెంబి(ఖానాపూర్ గ్రామీణం): పెంబి మండలకేంద్రం గ్రామాభివృద్ధి కమిటీని మంగళవారం ఎన్నుకొన్నారు. ఇక్కడి హరిహరక్షేత్రాలయం ఆవరణలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. వీడీసీ అధ్యక్షుడిగా కుర్మ రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పుప్పాల మల్లేష్, కోశాధికారిగా తులాల సదాశివ్, ఉపాధ్యక్షుడిగా కొడగంటి నర్సయ్య, సహ కార్యదర్శిగా మల్లేపల్లి స్వామి, సలహా సభ్యులుగా శ్రీహరి, నారాయణ, శేఖర్‌గౌడ్, అర్జన్న, సహిప్, నరేష్, నర్సయ్య, ధర్మేంధర్, వేణు, మహేందర్, మల్లయ్యను ఎనుకొన్నారు.

ఖానాపూర్

కడెంలో మందుల దుకాణంలో చోరీ

కడెం: కడెంలోని శ్రీగణేష్ మెడికల్ దుకాణంలో సోమవారం రాత్రి దొంగతనం జరిగింది. షట్టర్ తాళాలను చాకచక్యంగా తీసి లోపలికి చొరబడిన దొంగలు కొంత రిలో వెతికారు. కొంత నగదును దొంగిలించారు. ఇంకేమైనా దొరుకుతుందేమోనని వెతికి వెళ్లిపోయారు. దుకాణంను ఖానాపూర్ సీఐ అశోక్, దస్తురాబాద్ ఎస్సై ఎన్. శ్రీనివాస్‌లు పరిశీలించారు. దుకాణం యజమాని దుంపెటి సతీష్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై జన్నారపు నారాయణ తెలిపారు.

సొంతింటి కల.. నెరవేరేదెలా?

పడకేసిన రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం ★ బిల్లుల కోసం గుత్తేదారుల ఎదురు చూపులు

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెండు పడక గదులఇళ్ల నిర్మాణాలు జనవరి నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించినా అధికారులు, గుత్తేదారులు అలసత్వాన్ని వీడటం లేదు. ఇంద్రవెల్లి మండలానికి 80 రెండు పడకల గదుల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఇళ్లకు సరిపడా స్థలం లేక 40 ఇళ్ల నిర్మాణానికి ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారులు ముందుకు వచ్చారు. వీటిలో ముందస్తుగా 29 ఇళ్ల నిర్మాణం పనులను నాలుగు నెలల క్రితం ప్రారంభించారు. స్లాబ్ వరకు పిల్లర్లు వేసిన గుత్తేదారులు రెండు నెలల క్రితం పనులను నిలిపి వేశారు.



అర్ధంతరంగా నిలిచిన నిర్మాణాలు

40ఇళ్లకు స్థలం కరువు..

ఇంద్రవెల్లి మండల కేంద్రానికి 80 రెండు పడక గదుల ఇళ్లు మంజూరు కాగా రెవెన్యూ అధికారులు కేవలం 40 ఇళ్ల నిర్మాణానికి మిలింద్ నగర్ పక్కన ప్రభుత్వ భూమిని కేటాయించారు. ఈ స్థలంలో గుత్తేదారులు 29 ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. మిగితా 11 ఇళ్ల పనులు ప్రారంభించాల్సి ఉంది. మండల కేంద్రంలో సర్కార్ భూమి లేక పోవడంతో మరో 40 ఇళ్ల నిర్మాణానికి స్థలం కరవైంది. మండలంలోని ముత్నూర్ గ్రామంలోని సర్కార్ భూమిలో వీటి నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బిల్లుల కోసం ఎదురుచూపులు..

మండల కేంద్రంలో చేపట్టిన రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పనులు చేస్తున్న గుత్తేదారులు బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు. బేస్‌మెంట్ పనులు పూర్తి కాగానే బిల్లులు ఇస్తామని ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులు ఒప్పించి పనులు అప్పగించారని గుత్తేదారులు జాదవ్ హరి నాయక్, దిగంబర్, జునేద్ లు అన్నారు. స్లాబ్ వరకు పనులు చేసినా బిల్లులు ఇవ్వలేదని స్లాబ్ వేయాలంటే తమ వద్ద డబ్బులు లేవని, దీంతో పనులను నిలిపి వేసినట్లు తెలిపారు. బిల్లులు అందచేస్తే పనులు పూర్తి చేస్తామని అన్నారు.

అంతర్జాలంతో ఆలస్యం..

- జాదవ్ తానాజీ, డిప్యూటీ ఈఈ

రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం బిల్లులు చెల్లింపులో అంతర్జాల సౌకర్యంలేక ఇబ్బందులు పడుతున్నామని, అంతర్జాలం రాగానే గుత్తేదారులకు బిల్లులు చెల్లించేలా వివరాలు నమోదు చేస్తాం. బిల్లులు రాకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు.

గిరిజన విద్యార్థులకు దుస్తుల పంపిణీ

జన్నారం, న్యూస్‌టుడే: జన్నారం మండలం పైడిపెల్లి గిరిజన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఆ పాఠశాల ఉపాధ్యాయుడు రాజ్యవర్ధన్ దుస్తులు అందజేశారు. గత రెండేళ్లుగా గిరిజన పాఠశాలలకు ప్రభుత్వం నుంచి దుస్తులు అందలేదు. ఇటీవల మండల విద్యావనరుల కేంద్రానికి వచ్చిన దుస్తులను పాఠశాలకు తెచ్చి విద్యార్థులకు ఇచ్చారు.



విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న ఉపాధ్యాయుడు

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

జన్నారం, న్యూస్‌టుడే: జన్నారంలోని వికాస్ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం ద్వారా పాఠశాల భవనానికి సున్నం వేశారు. పైడిపెల్లి గిరిజన ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న రాజ్యవర్ధన్ అనే ఉపాధ్యాయుడు కావలసిన సున్నం కొనుగోలు చేసి ఇవ్వగా విద్యార్థులంతా కలిసి శ్రమదానం చేశారు. అంతేకాకుండా పాఠశాల చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేశారు.

నేత్ర శస్త్రచికిత్స కోసం ఏడుగురి తరలింపు

ఖానాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పెంబి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ నేత్ర వైద్యశిబిరంలో వైద్య సహాయకుడు గంగవరం గంగరెడ్డి 22 మంది నేత్ర సమస్యలతో బాధపడుతున్న వారిని పరీక్షించారు. వీరిలో మోతె బిందు సమస్యతో బాధపడుతున్న ఏడుగురిని గుర్తించి వారిని స్థానిక సింహసేనాయాత్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ శేషన్న చెన్నావార్ ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు షేక్ షకీల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



నేత్ర శస్త్రచికిత్స కోసం వృద్ధులతో వైద్యసిబ్బంది

స్వచ్ఛంద సంస్థ కన్వీనర్‌కు సత్కారం

కడెం: మండలంలోని నచ్చన్ఎల్లాపూర్‌కు చెందిన స్పందన స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ బి.గంగన్నను మంగళవారం అటవీశాఖ అధికారులు, సిబ్బంది సత్కరించారు. పలుసేవా కార్యక్రమాలు చేస్తూ ఇటీవల హైదరాబాద్‌లో అవార్డుతోపాటు సన్మానం పొందిన గంగన్నను అటవీశాఖ కార్యాలయంలో అధికారులు సన్మానించారు. సామాజిక సేవారంగంలో మరింత ముందుండాలని అటవీ అధికారులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు నజీర్‌ఖాన్, గీత, ఎఫ్‌బీఓ కీర్తిరెడ్డి, ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



గంగన్నను సత్కరిస్తున్న అటవీ అధికారులు

దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఖానాపూర్: మన పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలోని పూణేలో జిల్లా బీమకోరేగావ్‌లో సోమవారం మహవీర్ రెజిమెంట్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో దుండగులు నిర్వాహకులపై దాడికి పాల్పడడం సరికాదని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు జన్నారపు శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇక్కడి విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమావేశం నిర్వాహకులపై రాళ్ల రువ్వడంతో 40 మందికిపైగా దళితులు గాయాలపాలయ్యారని ఆరోపించారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు డి. రాజేశ్వర్, గొర్రె గంగాధర్, ముత్యం, జె. రమేష్, కె.గజేందర్, ఎం.రాజేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

కడెం: గ్రామంలో పూర్తిస్థాయి స్వచ్ఛత నెలకొనేలా ప్రతి ఇంటికో మరుగుదొడ్డి నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని ఈఓపీఆర్డీ శ్రీలత అన్నారు. మంగళవారం మండలంలోని అంబారిపేట, పెద్దూరు పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆమె మాట్లాడారు. ఓడీఎఫ్ క్రింద మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం తరపున రూ. 12వేలు మంజూరు ఇస్తుందని అందరూ నిర్మించుకునేలా ప్రజాప్రతినిధులు, నాయకులు సహకరించాలని అన్నారు. పంచాయతీల్లో వందశాతం పన్నులు వసూలు చేయాలని, గ్రామాభివృద్ధికి అంతా సహకరించాలని కోరారు. పెద్దూరు పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలోను ఆమె మాట్లాడుతూ అన్ని పన్నులు కట్టి పంచాయతీకి సహకరించాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకుంటే గ్రామంలో పరిశుభ్ర వాతావరణం నెలకొంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి చిన్నయ్య, ఎంపీటీసీ సభ్యులు తిరుపతి, గంగాధర్, ఉపసర్పంచి బుచ్చన్న, కార్యదర్శి రాములు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. మద్దిపడగలో నిర్వహించిన గ్రామసభలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. సర్పంచి ప్రవీణ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈఓపీఆర్డీ శ్రీలత

సమస్యలు సృష్టించొద్దు.. సామరస్యంగా మెలగాలి

పెంబి (ఖానాపూర్ గ్రామీణం): గ్రామాల్లో ప్రజలందరూ కలిసి మెలసి ఉండాలని ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా మెలగాలని సీఐ ఆకుల అశోక్ అన్నారు. పెంబి మండలంలోని పెంబి తండాలో మంగళవారం గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా, ఆదివాసీలు ఆందోళన నేపథ్యంలో ఎలాంటి చర్యలకు పాల్పడరాదని, కలిసిమెలసి ఉండాలని గ్రామీణులకు సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు. పీఎస్‌లో కొత్తగా వచ్చిన సీఐ అశోక్‌ను స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కాశవేని సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఆకుల అశోక్

వాసవీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు

ఖానాపూర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని వాసవీ మాత ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ప్రతీ నెల ఇక్కడ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహిస్తున్నారు. వేడుకల అనంతరం ఆలయానికి మండల కేంద్రానికి చెందిన గన్నారపు రాజేందర్ దంపతులు గతంలో గోవును దానం ఇచ్చారు. ఐతే గత 21 రోజుల క్రితం గోవు లేగదూడను ప్రసవించడంతో మంగళవారం శాస్త్రోక్తంగా గోవుకు పూజ నిర్వహించి, ఆ దంపతులు దూడకు బారసాల నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం అన్నదానం చేపట్టారు. గోసంరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లువారు పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ గో సంరక్షణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అభిషేక్, ఆలయ కమిటీ అధ్యక్షుడు బి.విశ్వనాథం, చిటికేశి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.



లేగదూడకు బారసాల నిర్వహిస్తున్న గన్నారపు రాజేందర్ దంపతులు

బంధువులకు ఇద్దరు పిల్లల అప్పగింత

కడెం, న్యూస్‌టుడే: మండలంలోని చిట్యాలకు చెందిన మాగె తిరుమల తన ఇద్దరు పిల్లలు స్రవంతి, సిద్ద కిషోర్‌లతో సహ గత నెల ఆరునుంచి కనిపించకుండా పోయిన విషయం తెలుసుకొని కేసునమోదైన విషయం తెలిసిందే. ఈమె అన్న శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాలుగు రోజులక్రితం కడెం పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. విచారణలో తిరుమల నిర్మల్‌లోని బాలసదనంలో పిల్లలతో సహ ఉన్నట్లు తెలియడంతో వారిని మంగళవారం కడెంకు తీసుకువచ్చారు. భర్త వెంకటరమణ, కుటుంబ సభ్యులను పిలిచి వారికి అప్పగించినట్లు ఏఎస్సై జన్నారపు నారాయణ తెలిపారు. భర్త కొట్టడంతో ఇంటినుంచి వెళ్లిపోయానని కొద్దిరోజులు తమ పుట్టింటికి నెల్లూరుకు వెళ్లి వచ్చి నిర్మల్‌లో ఉన్నట్లు తిరుమల తెలిపినట్లు ఏఎస్సై చెప్పారు. తనభర్త ఇకపై కొట్టకుండా బాగా చూసుకుంటానంటే ఆయనతో వెళతానని చెప్పడంతో భర్తను ఒప్పించి, కౌన్సిలింగు ఇచ్చి ఆయనవెంట పంపించినట్లు తెలిపారు.



భర్త బంధువులకు తల్లి ఇద్దరు పిల్లలను అప్పగిస్తున్న కడెం పోలీసులు

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఉట్నూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అందుకు ప్రభుత్వ కృషి చేస్తుందని జడ్పీటీసీ సభ్యుడు జగ్జీవన్ అన్నారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఉట్నూరు వారి ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్, ఎంబ్రాయిడర్ శిక్షణలతో పాటు అగర్‌వత్తీల తయారీపై ఇస్తున్న శిక్షణను గ్రామీణ ప్రాంత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మంగళవారం ఉట్నూరు మండలంలోని నాగాపూర్‌లో మహిళలకు అగర్‌బత్తీల తయారీపై ఇస్తున్న శిక్షణ కేంద్ర ప్రారంభించారు. అనంతరం ఆయనతో పాటు ఆర్‌సెట్ డైరెక్టర్ మంగిలాల్ మాట్లాడుతూ మహిళలకు ఆర్‌సెట్ ద్వారా ఇస్తున్న శిక్షణలు వాటి వల్ల వారికి కలిగే లాభాలను వివరించారు. ఇలాంటి శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రానిస్తూ కుటుంబానికి చేయూత నిచ్చేందుకు ఎంతో దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి జాదవ్ హరిచంద్, ఎంపీటీసీ సభ్యుడు కందుకూరి రమేష్, ఆర్‌సెట్ సిబ్బంది ఆశన్న, మల్లయ్య, ఐకేపీ ఏపీఏం పాకాల అనిల్, సీసీ మంజుల, జాడి రాజేశ్వర్‌తో పాటు పలువురు నాయకులు మహిళలు పాల్గొన్నారు.